తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

RNI NO.APTEL / 2013 /50370

బుధవారం 17.07.2024 | సంపుటి : 11 సంచిక : 07 | పేజీలు : 12 వెల: రూ. 4/-

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి 98483 28698




## అంగన్‌వాడీలకు తీపికబురు

- పదవీవిరమణ ప్రయోజనం
- టీచర్‌కు రూ. 2 లక్షలు, సహాయకులకు రూ. లక్ష రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం



**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం అంగన్ టీచర్లు, హెల్పర్లకు గుడ్ న్యూస్ చెప్పింది. పదవీ విరమణ పొందే అంగన్వాడీ టీచర్‌కు రెండు లక్షలు, సహాయకులకు రూ. లక్ష చొప్పున రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని ప్రకటించింది. రహమత్‌నగర్‌లో

మిగతా 2లో..

## జులై 21న అఖిలపక్ష సమావేశం



**దిల్లీ(జనంసాక్షి):** వచ్చే సోమవారం నుంచి పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈనేపథ్యంలో 21న అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లుసమాచారం. అన్ని పార్టీలకు

మిగతా 10లో..



## రూ.2లక్షల రుణమాఫీకి పాస్‌బుక్కే ప్రామాణికం

### కుటుంబాన్ని గుర్తించేందుకే రేషన్‌కార్డు నిబంధన

- ఈ నెల18న రూ.లక్ష లోపు రుణాలకు చెల్లింపులు
- నిధులు పక్కదారి పట్టకుండా బ్యాంకర్లకు ఆదేశాలు
- కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ వెల్లడి

**హైదరాబాద్(జనంసాక్షి):** పంట రుణాల మాఫీ విషయంలో రేషన్‌కార్డు నిబంధనపై సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టత ఇచ్చారు. పాస్‌బుక్ ఆధారంగానే రూ.2లక్షల రుణ మాఫీ ఉంటుందని వెల్లడించారు. కుటుంబాన్ని గుర్తించేందుకే రేషన్‌కార్డు నిబంధన పెట్టినట్లు చెప్పారు. ఈ నెల 18న రూ.లక్ష లోపు రుణాలు మాఫీ చేయనున్నట్లు తెలిపారు. ఎల్లుండి సాయంత్రంలోగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామన్నారు. రుణమాఫీ సంబురాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. రుణమాఫీ నిధులు పక్కదారి పటకుండా బ్యాంకర్లకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు కలెక్టర్ల సమావేశంలో రుణమాఫీ మార్గదర్శకాలపై సీఎం వివరించారు. రాష్ట్రంలో పంట రుణాల మాఫీకి ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది. పథకం అమలు విధి విధానాలను వివరిస్తూ సోమవారం జీవో ఆర్టీ నంబరు 567 ఉత్తర్వులు జారీ చేసింది. ఒక రైతు కుటుంబానికి గరిష్ఠంగా రూ.2 లక్షల వరకు రుణాలను మాఫీ చేయనుంది. రైతు కుటుంబం గుర్తింపునకు తెల్లరేషన్ కార్డు (ఆహారభద్రత కార్డు)ను ప్రామాణికంగా తీసుకోనున్నట్లు ప్రకటించింది. అన్ని షెడ్యూల్డు, వాణిజ్య, ప్రాంతీయ గ్రామీణ, జిల్లా సహకార బ్యాంకుల నుంచి 2018 డిసెంబరు 12 నుంచి మంజూరైన, రెన్యువలైన రుణాలకు, 2023 డిసెంబరు 9 వరకు బకాయి ఉన్న పంట రుణాలకు, స్వల్పకాలిక రుణాలకు ఇది వర్తిస్తుందని... రుణాల అసలు, దానికి వర్తించే వడ్డీని

మిగతా 2లో..

## ప్రజలతో మమేకం కండి

- మానవీయ కోణంలో చర్య తీసుకోండి
- తెలంగాణ సంస్కృతిలో మీరు భాగస్వామ్యం కండి
- ప్రజలకు కళ్లు చెవుల్లాగా మెదలండి
- క్షేత్రస్థాయి పర్యటనలతోనే సమస్యలకు పరిష్కారం
- కలెక్టర్ల సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి సూచన

**హైదరాబాద్(జనంసాక్షి):** ప్రభుత్వానికి కళ్లు, చెవులు మీరేనని కలెక్టర్లతో సిఎం రేవంత అన్నారు. కలెక్టర్లలో వివిధ రాష్ట్రాల నుంచి ఇక్కడికి వచ్చినవారు ఉన్నారు కనుక ప్రజల మనసెరిగి ప్రవర్తించాలని అన్నారు. వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చొరవ తీసుకోవాలని అన్నారు. సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలకు లబ్ధి చేకూరేలా మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకోవాలని

మిగతా 2లో..

## రేషన్‌కార్డు లేకున్నా.. ఆరోగ్యశ్రీ

### అందరికీ వర్తించేలా సవరణలు

- డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయండి
- ఆర్ఎంపీ, పీఎంపీలకు ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్ ఇవ్వాలి
- దీనిపై అధ్యయనం చేసి కొత్త జీవో విడుదలచేయాల్సిన అవసరం ఉంది
- అధికారులకు సిఎం రేవంత్ ఆదేశాలు



**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణలో అవసరం ఉన్న అందరికీ ఆరోగ్య శ్రీసేవలు అందేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేవలం రేషన్ కార్డు ఉన్న వాళ్లకే ఆరోగ్యశ్రీ సేవలు అందించొద్దని అందరికీ సేవలు అందుబాటులో ఉంచాలన్నారు. ఆరోగ్య శాఖపై సమీక్షలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తెలంగాణలో రేషన్ కార్డు లేకపోయినా సరే ఆరోగ్యశ్రీ సేవలు అందాలని ఆ దిశగా విధి విధానాలు రూపొందించాలని రేవంత్ రెడ్డి సూచించారు. రేషన్ కార్డుకు, ఆరోగ్యశ్రీ కార్డుకు లింకు పెట్టొద్దన్నారు. తెలంగాణలో అందరికీ ఆరోగ్యశ్రీ కార్డులను అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో ప్రతీ ఒక్కరికీ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయాలని... ఆర్ఎంపీ, పీఎంపీలకు ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్ ఇవ్వాలని కూడా సూచించారు. దీనిపై అధ్యయనం చేసి కొత్త జీవో విడుదల చేయాలన్నారు. ఆర్ఎంపీ, పీఎంపీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగించేలా చర్యలు చేపట్టాలన్నారు సీఎం. రూరల్ ఏరియాలో పనిచేసే వైద్యులకు

మిగతా 2లో..

## శ్రీశైలం, సాగర్‌ల నుంచి నీటి విడుదల

- ఏపీకి 4.5, తెలంగాణకు 5.4 టీఎంసీలు కేటాయింపు
- కేఆర్ఎంబీ ఉత్తర్వులు

**హైదరాబాద్(జనంసాక్షి):** ఆంధ్రా,తెలంగాణ రాష్ట్రాలకు నీటి విడుదల కోసం కష్ణానదీ యాజమాన్య బోర్డు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీశైలం, సాగర్‌లో ఉన్న 9.914 టీఎంసీలు తెలంగాణ, ఏపీకి కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. త్రిసభ్య కమిటీ నిర్ణయం మేరకు ఏపీకి 4.500 టీఎంసీలు, తెలంగాణకు 5.414 టీఎంసీల నీటిని కేటాయించింది. శ్రీశైలం నుంచి పవర్‌హౌసెస్ ద్వారానే నీరు



విడుదల చేయాలని బోర్డు పేర్కొంది. బుధవారం నుంచి నీటి విడుదలకు కృష్ణానదీ యాజమాన్య బోర్డు అనుమతిచ్చింది. తాగు నీటి అవసరాలకోసమేనని స్పష్టం చేసింది.

## విద్యుత్ కమిషన్ విచారణ జడ్జిని మార్చండి

- రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీం కోర్టు సూచన
- కేసీఆర్ పిటిషన్‌పై విచారణ



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** విద్యుత్ ఒప్పందాల్లో అవకతవకలకు సంబంధించిన ఆరోపణలపై విచారణ జరిపేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ జడ్జిని మార్చాలని సుప్రీం కోర్టు సూచించింది. కమిషన్‌ను రద్దు చేయాలంటూ మాజీ సీఎం కేసీఆర్ దాఖలు చేసిన పిటీషన్‌పై మంగళవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. జస్టిస్ నరసింహారెడ్డిని మార్చాలని తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు సూచించింది. జస్టిస్ నరసింహారెడ్డి స్థానంలో ఎవరిని నియమిస్తారో చెప్పాలని ప్రభుత్వ తరఫు న్యాయవాది అభిషేక్ మనుసింఘ్విని సుప్రీం కోర్ట్ ధర్మాసనం కోరింది. మెరిట్స్‌పైన జస్టిస్ నరసింహారెడ్డి విలేకరుల సమావేశంలో తన అభిప్రాయాన్ని వెల్లడించడంతో ఆయనను కొనసాగించకూడదని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. కాగా విద్యుత్ కమిషన్ జడ్జిని మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. మధ్యాహ్నం 2 గంటలకు కొత్త జడ్జి పేరును వెల్లడిస్తామన్న ప్రభుత్వ తరఫు న్యాయవాది సింఘ్వీ

మిగతా 2లో..

### సోమవారంలోపు నియమిస్తాం 2లో

సుప్రీం సూచనపై స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం



## జైలులో కవితకు అస్వస్థత

ఆస్పత్రికి తరలింపు

**దిల్లీ(జనంసాక్షి):** మద్యం విధానం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటూ ప్రస్తుతం తిహాడ్ జైలులో ఉన్న భారాస ఎమ్మెల్సీ కవిత అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆమెను దిల్లీలోని దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ ఆస్పత్రి కి తరలించి చికిత్స అందించారు. జ్వరం, గైనిక్ సమస్యలతో బాధపడుతుండటంతో

మిగతా 2లో..

## మీరు చేసిందేంటీ..?

### అధికారం పోతే హక్కులు గుర్తొస్తాయా?

బెదిరించి చేర్చుకుంటే ఆధారాలు చూపెట్టండి : ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**హైదరాబాద్, జూలై 16 (జనంసాక్షి) :** బీఆర్ఎస్ ఎమ్మెల్యే లను బెదిరించి కాంగ్రెస్‌లో చేర్చుకున్నామంటూ ఆ పార్టీ నేతలు చేసే వ్యాఖ్యలపై ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ఎమ్మెల్యేని బెదిరించి పార్టీలో చేర్చుకున్నామో ఆధారాలతో సహా నిరూపించాలని ఆయన

మిగతా 2లో..




## పార్టీమారిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించండి

- ఫిరాయింపులను కట్టడి చెయ్యండి
- సుప్రీం మార్గదర్శకాలను పాటించండి
- స్పీకర్‌ను కలిసిన బీఆర్ఎస్ బృందం

**హైదరాబాద్(జనంసాక్షి):** పార్టీ ఫిరాయింపుదారులపై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, పార్టీలో ఎమ్మెల్యేల బృందం స్పీకర్‌ను కలిశారు. ఈ మేరకు స్పీకర్‌కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ..తమ పార్టీకి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు పార్టీ మారారని తెలిపారు. స్పీకర్ ఆరు మాసాల్లోపు పార్టీ ఫిరాయింపుల ఫిర్యాదుపై చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. మణిపూర్‌లో ఓ ఎమ్మెల్యేను అలాగే డిస్ క్వాలిఫై చేశారని

మిగతా 2లో..

## గాజాపై మరోసారి విరుచుకుపడ్డ ఇజ్రాయెల్



### 'సేఫ్‌జోన్'లో బాంబుల వర్షం.. 60 మంది మృతి!

**గాజాస్ట్రిప్(జనంసాక్షి):** హమాస్ ఉగ్రవాదుల అంతమే లక్ష్యంగా గాజాపై మరోసారి ఇజ్రాయెల్ మరోసారి విరుచుకుపడింది. దీంతో ఒక్కరాత్రే 60 మంది పాలస్తీనీయన్లు ప్రాణాలు కోల్పోయారు.సురక్షిత జోన్‌గా ప్రకటించిన ప్రాంతాలనూ

## ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నా స్పందించలేదేం?

అధికారుల నిర్లక్ష్యవైఖరిపై మండిపడ్డ మంత్రి శ్రీధర్‌బాబు

తక్షణం భూకబ్జాలపై దృష్టి పెట్టాలని ఆదేశం



**హైదరాబాద్(జనంసాక్షి):** హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో వందల ఎకరాల ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైనా అధికారులు స్పందించకపోవడంపై ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.హైదరాబాద్ నగరం చుట్టూ ఉన్న ప్రాంతాల్లో రూ.కోట్లు విలువైన భూములను కబ్జాదారులు ఆక్రమించారని ఉన్నతాధికారులకు ఆయన లేఖ రాశారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి ఫిర్యాదుతో అధికారులను మంత్రి శ్రీధర్‌బాబు అప్రమత్తం చేశారు. ఎమ్మెల్యే ఫిర్యాదును ప్రస్తావిస్తూ ప్రభుత్వ భూముల పరిరక్షణలో ఉదాసీనత ప్రదర్శించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, పురపాలక, పట్టణాభివృద్ధి ముఖ్య కార్యదర్శి, తెలంగాణ పారిశ్రామిక మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ ఎండీ,

మిగతా 10లో..



## హైదరాబాద్‌కు భారీ వర్ష సూచన

- అప్రమత్తంగా ఉండాలన్న సిఎం
- ములుగు జిల్లాలో భారీ వర్షం
- ఉప్పొంగుతున్న జంపన్న వాగు

**హైదరాబాద్(జనంసాక్షి):** హైదరాబాద్‌లో భారీ వర్ష సూచనలపై ప్రభుత్వం హైఅలెర్ట్ ప్రకటించింది. హైదరాబాద్‌లో ఈ సాయంత్రం నుంచి భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలతో జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, వాటర్ వర్క్స్, డీఆర్ఎఫ్ , ఎస్డీఆర్ఎఫ్

మిగతా 2లో..



## సైన్యంపై ఉగ్రదాడులు ఆందోళనకరం

భద్రతా లోపాలకు కేంద్ర ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత: రాహుల్‌గాంధీ

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** జమ్మూ కశ్మీర్‌లో దోడా జిల్లాలో చోటుచేసుకొన్న ఉగ్ర దాడిపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. గత కొన్ని నెలలుగా భారత సైన్యంపై ఉగ్ర దాడులు పెరగడం ఆందోళనకరమని పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లోని పరిస్థితికి ప్రభుత్వ విధానాలే కారణమని విమర్శించారు. ఈమేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు."నేడు జమ్మూకశ్మీర్‌లో అమరులైన సైనికులకు

మిగతా 2లో..


## మిలిటెంట్ల ఏరివేతకు ఆర్మీకి పూర్తి స్వేచ్ఛ

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడి

**శ్రీనగర్(జనంసాక్షి):** జమ్మూ-కాశ్మీర్‌లోని దోడాలో ఉగ్రవాదులతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు భారత ఆర్మీ సైనికులు వీరమరణం పొందిన నేపథ్యంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రంగంలోకి దిగారు. ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేదీతో మాట్లాడారు. నలుగురు సైనికులు అమరులు అయిన నేపథ్యంలో ఎలాంటి చర్యలైనా తీసుకునేందుకు స్వేచ్ఛ

మిగతా 2లో..





## జమ్ముకశ్మీర్‌లో మళ్లీ మిలిటెంట్ల కాల్పులు

ఇద్దరు జవాన్లు మృతి

**శ్రీకాకుళం(జనంసాక్షి):** జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదుల కాల్పుల్లో శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఇద్దరు జవాన్లు మృతి చెందారు. జవాన్ల మృతితో వారి స్వగ్రామాలలో విషాద ఛాయలు అలుముకున్నాయి. జవాన్ల భౌతికకాయాల కోసం బంధువులు, మిత్రులు నిరీక్షిస్తున్నారు. జవాన్ల కుటుంబసభ్యులతో కేంద్రమంత్రి రామ్మోహన్,

మిగతా 2లో..

## మళ్లీ ఉద్యమిస్తాం

- మా నిరసనలు ఆగవు..
- దిల్లీకి ర్యాలీ చేపడతాం: బీకేయూ

**దిల్లీ(జనంసాక్షి):** దేశ రాజధాని దిల్లీ సరిహద్దులో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తే అవకాశాలు కనిపిస్తున్నాయి. పంజాబ్-హరియాణా సరిహద్దులోని శంభూ ప్రాంతంలో జాతీయ రహదారిపై ఏర్పాటుచేసిన అడ్డుకట్టల్ని తొలగించగానే..దిల్లీకి ర్యాలీ చేపట్టే యోచనలో ఉన్నట్లు భారతీయ కిసాన్ యూనియన్ నేతలు

మిగతా 2లో..



# వానొస్తే ఆస్పత్రి స్విమ్మింగ్ పూల్!

- శిథిలావస్థకు చేరిన ప్రభుత్వాసుపత్రి
- బయట రంగుల భవనం..లోపలంతా పెచ్చులూడుతున్న వైనం
- గోనె సంచులు..బకెట్లు..చెత్త డబ్బాలు పెట్టి చికిత్స అందిస్తున్న దుస్థితి
- భయం గుప్పెట్లో వైద్యమందిస్తున్న వైద్యులు
- కొత్త ఆసుపత్రి భవన మంజూరు చేయాలని గ్రామస్తుల విజ్ఞప్తి




**వికారాబాద్ జిల్లా బ్యూరో జులై 16 (జనం సాక్షి) :** మేడిపండు చూడు మేలిమై ఉండు పొట్ట విప్పి చూడు పురుగులుండు అనే నానుండి నవాబుపేట మండల కేంద్రంలోని సర్కారు దవఖానకు చక్క గా సరిపోతుంది .బయటకు మాత్రం కొత్త రంగులతో మెరుపుల దిద్దిరే తప్ప.. భవన ఆలన పాలన పట్టించుకోలేదు. గత కొన్ని ఏళ్లుగా ఆస్పత్రి లోపల వర్షం నీరు పడితే లోపల ఊరుస్తున్నటువంటి సమస్యను ప్రజాప్రతినిధులు,పై స్థాయిఅధికారులుపరిష్కరించడంలో విఫలమయ్యారనే చెప్పవచ్చు.అందుకే ఈ వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిస్థితి పైన పటారం లోన లొటారం అనే విధంగా దర్శనమిస్తోంది. వివరాల్లోకి వెళితే...గత ప్రభుత్వం సర్కారు దవఖానాల దశదిశా మార్చేందుకు సన్నాహాలు చేస్తున్నామని చెబుతున్న మాటలు నీటి మూటలుగానే మిగిలిపోతున్నాయి. అందుకు నిదర్శనం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిస్థితి.గత దశాబ్ద కాలంగా అభివృద్ధికి నోచుకోవడం లేదు.నాటి నుంచి నేటి వరకు పాలకుల నిర్లక్ష్యానికి గురవుతూ శిథిలావస్థకు చేరుకుంది. ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించేం దుకు అందుబాటులో ఉండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆదివారం కురిసిన భారీ వర్షానికి భవనం కురవడంతో ఆసుపత్రి గదులని పూర్తిగా నీరు నిలిచిన పరిస్థితి ఏర్పడింది.దింతో ఆస్పత్రి లోపల గోనెసంచులు వేసి చెత్తబుట్టాలు,బకెట్లు పెట్టి ఆస్పత్రికి వచ్చే రోగులకు డాక్టర్లు వైద్యాన్ని అందిస్తున్నారు .శిథిలమైన భవనం పైన పెచ్చులు ఊడిపోడుతుండడంతో ఎప్పుడు కూలిపో తుందో అని వైద్యులు బిక్కుబిక్కుమంటూ వైద్య సేవలు అందిస్తున్నారు.

**వ్యాధులను ఆహ్వానిస్తున్న ఆసుపత్రి వెనక భాగం....!!**

ఆసుపత్రి వెనుక భాగం చూస్తుంటే ఆస్పత్రికి వచ్చే రోగులకు వ్యాధులు నయం అవడం ఏమో కానీ అదనంగా మరో వ్యాధి సోకడం ఖాయమని అనిపిస్తోంది.వాటర్ ట్యాంక్ లోపల పాకర పట్టడం దుమ్ముతో నిండి ఉండడం, పరిసరాలన్నీ గడ్డి మాయంగా ఆస్పత్రి ముందు భాగంలో ఆహ్వానిస్తూ నీరు నిలవడం కారణంగా సీజన్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉంది.ఇక ఉన్న రెండు మరుగుదొడ్లకు ఒక్కటి పని చేయక పొగ మరొక దానికి తలుపు సరిగా లేవు. గదులు కూడా శిథిలావస్థకు చేరుకోవడం దుర్వసన రావడం జరుగుతుంది.ఆస్పత్రి వెనక భాగంలో నుండి పాములు కూడా వస్తున్నట్లు వైద్య సిబ్బంది చెప్పుకొచ్చారు.ఏది ఏమైనా నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వమైన నవాబుపేట ప్రభుత్వ ఆసుపత్రి పై దయతలిచి శిథిలావస్థకు చేరిన భవనాన్ని తొలగించి నూతన భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని నవాబ్ పేట్ మండల ప్రజలు కోరుతున్నారు.

## రుణమాఫీ పథకం నిబంధనలు సవరించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్




**హైదరాబాద్, జూలై 16 (జనంసాక్షి) :** రుణమాఫీ పథకం నిబంధనలను సవరించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. రైతులకు రుణమాఫీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జీవో నెం.567లోని నిబంధనలను అమలుచేస్తే పెద్ద సంఖ్యలో పేదరైతులకు రుణమాఫీ వర్తించదని, అత్యధికమంది రైతులకు రుణమాఫీ అమలు జరిగేలా జీవోను సవరించాలని డిమాండ్ చేశారు. రేషన్ కార్డు ఆధారంగా అమలుచేయాలని నిర్ణయించారని, ఉమ్మడి కుటుంబం నుండి విడిపడిన 10లక్షల కుటుంబాలు ఇప్పటికే రేషన్కార్డుల కోసం పదేండ్లుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని, వీరందరూ రుణమాఫీకి అర్హులు కాలేరని వివరించారు. ఆధార్, పాస్‌బుక్, రేషన్ కార్డుల డేటా సమన్వయం మేరకు రుణమాఫీ వర్తిస్తుందని ప్రకటించారని, పాస్‌బుక్ లేనివారు లక్షలలో ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారని, ధరణి లోపాల వల్ల పాస్‌బుక్ ఇవ్వలేదని, ఇలాంటి నిబంధనలు పెట్టినట్టయితే చాలామంది పేదరైతులు రుణమాఫీ నుండి మినహాయించబడతారని తెలిపారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు, జాయింట్ లయబిలిటీ గ్రూపులు, రైతుమిత్ర, కౌలు గుర్తింపు కార్డులు ఉన్నవారికి రుణమాఫీ వర్తించదని నిబంధనలలో పేర్కొన్నారని, దీనివల్ల కౌలు రైతులు, పేదరైతులు నష్టపోతారని, గ్రామీణ ప్రాంతాలలో సెల్ఫ్ హెల్ప్ గ్రూపులలో ఉన్న మహిళలు తమ రుణాలను వ్యవసాయానికే ఖర్చు చేస్తారని, ఈ గ్రూపులలో దళిత, గిరిజన, బిసి రైతులు ఎక్కువగా ఉంటారని, ప్రకృతి వైపరీత్యాల ఫలితంగా రీషెడ్యూల్ చేసిన రుణాలకు మాఫీ వర్తించదని జీవోలో పేర్కొనడం సరైందికాదని తెలిపారు. రెన్యువల్ చేసిన రుణాలు లేదా వసూలు చేసిన రుణాలకు రుణమాఫీ వర్తింపజేయాలని, రు.2లక్షలకు పైగా రుణం ఉన్నట్టయితే ఆ అప్పు చెల్లిస్తేనే రుణమాఫీ వర్తిస్తుందని విధించిన నిబంధనవల్ల మధ్యతరగతి రైతులు నష్టపోతారని తెలిపారు. జీఓను యధాతథంగా అమలుచేస్తే లక్షలమంది రైతులు రుణమాఫీ అర్హతను కోల్పోతారని, ప్రభుత్వం పునరాలోచించి జీవో 567ను సవరించి రు.2లక్షల వరకు రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని కోరారు.

## ఫరూఖ్‌నగర్ ఘటనపై సమగ్ర విచారణ

- టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం

**హైదరాబాద్, జూలై 16 (జనంసాక్షి) :** ఫరుఖ్‌నగర్ డిపోకు చెందిన ఒక కండక్టర్ ప్రయాణ సమయంలో తనతో ప్రవర్తించిన తీరు సరిగా లేదని ఒక యువతి సోషల్ మీడియా ద్వారా టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చారు. ఈ ఘటనపై తక్షణమే సమగ్ర విచారణకు ఆదేశించడం జరిగింది. విచారణ నివేదిక ఆధారంగా బాధ్యులపై శాఖపరమైన చర్యలను సంస్థ తీసుకుంటుందని తెలిపింది. టీజీఎస్ఆర్టీసీ మహిళా భద్రత విషయంలో ఏమాత్రం రాజీపడటం లేదని, ప్రతి రోజూ సగటున 35 లక్షల మందికి పైగా మహిళలకు సురక్షితమైన ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తోందని యాజమాన్యం పేర్కొంది.

## కేంద్రం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో చొరవచూపండి

- బండికి పొన్నం బహిరంగ లేఖ



**కరీంనగర్, జూలై 16 (జనంసాక్షి) :** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బహిరంగ లేఖ రాశారు. కేంద్ర క్యాబినేట్‌లో స్థానం దక్కించుకున్నందుకు ముందుగా బండి సంజయ్‌కు పొన్నం శుభాకాంక్షలు చెప్పారు. తెలంగాణ రాష్ట్రానికి, ముఖ్యంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి వచ్చే బడ్జెట్ సమావేశాల్లో కేంద్రం నిధులు కేటాయించేలా చూడాలని లేఖలో కోరారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి మరిన్ని నిధులు తెచ్చేందుకు కృషి చేయాలన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో తెలంగాణకు కేంద్రం ఇచ్చిన హామీలు, వాగ్దానాలు నెరవేర్చడంలో బండి సంజయ్ చొరవ తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.

**మంత్రి పొన్నం లేఖలో కోరిన అంశాలు..**

కేంద్ర ప్రభుత్వం ద్వారా కరీంనగర్‌లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని, మిడ్ మానేరు, గౌరవెల్లి ప్రాజెక్టుల భూనిర్వాసితు లకు సూక్ష్మ , చిన్న, మధ్య తరహా పరిశ్రమలు స్థాపించి బాధిత కుటుంబాలకు ఆదుకోవాలని బండి సంజయ్‌ను కోరారు. శాతవాహన విశ్వవి ద్యాలయానికి రూ.200కోట్ల ఆర్థిక సహాయం అందించాలని, కరీంనగర్– తిరుపతి మధ్య వీక్లి రైలు ప్రతి రోజూ నడిచేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. కరీంనగర్– షిర్డీ మధ్య రైల్వే మార్గం డబ్లింగ్‌ను వేగవంతం చేయాలని, కొత్తపల్లి నుంచి జనగాంకు జాతీయ రహదారి మంజూరు అయ్యేలా కేంద్ర పెద్దలతో మాట్లాడాలన్నారు. హుస్నాబాద్‌లో మెడికల్ కాలేజీ, సిరిసిల్ల టెక్స్ టైల్ పార్కు అభివృద్ధికి నిధులు తేవాలన్నారు. వేములవాడ, కొండగట్టు ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు అయ్యేలా చేయాలని కోరారు. ఎన్ఎల్ఎం, పీఎంఈజీ, ఎన్‌హెచ్ఎం పథకాల కింద తగినంత బడ్జెట్‌ను కేంద్ర ప్రభుత్వం కేటాయించేలా బండి సంజయ్ చూడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ లేఖలో కోరారు.

## బోనాల పండుగ తెలంగాణ సంస్కృతికి నిలువెత్తు నిదర్శనం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**శేరిలింగంపల్లి, జూలై 16 (జనంసాక్షి) :** ఆషాడ మాసంలో అమ్మవారికి సమర్పించే బోనాల మహోత్సవ కార్యక్రమం తెలంగాణ సంస్కృతిలో అంతర్భాగమని, ఇక్కడి సాంప్రదాయానికి నిలువెత్తు నిదర్శనమని ప్రభుత్వ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు మియాపూర్ డివిజన్ పరిధి మయూరి నగర్ కాలనీలో కాంగ్రెస్ శ్రేణులు ఏర్పాటుచేసిన కార్యక్రమానికి మంగళవారం మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ పరిధి ధ్యాన మారుతి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన దశాబ్ది బోనాల ఉత్సవాలకై శేరిలింగంపల్లి నియజకవర్గం పరిధిలోఉన్న అమ్మవారి ఆలయల కమిటీలకు దేవాలయ ఖర్చుల నిమిత్తం అందజేసే చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, కార్పొరేటర్లు పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కార్పొరేటర్ శ్రీకాంత్ తదితరులు మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను వైభవంగా చాటి చెప్పేలా పండుగలను నిర్వహించుకోవాలని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలు బోనాల ఉత్సవాలు జరుపుకొనేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని తెలియజేశారు. దశాబ్ది బోనాల ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలనే దృఢ సంకల్పంతో ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాదికంటే ఎక్కువ నిధులను బోనాల పండుగ మహోత్సవాలకుకేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శేఖర్, ఈవో అరుణ కుమారి, మాజీ కౌన్సిలర్లు మోహన్ గౌడ్, రవీందర్ రావు, శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మోహన్ ముదిరాజు, మహేందర్ ముదిరాజ్, చంద్రిక ప్రసాద్, సుప్రజ , కల్పన, సోమేశ్వర్ రెడ్డి, కిషోర్, ఆలయాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానికుల సమస్యలు పరిష్కరించటంలో జీహెచ్ఎంసీ తీరుపై కేటీఆర్ ఆగ్రహం

- ఎన్ని ఫిర్యాదులు చేసిన మేయర్ పట్టించుకోవటం లేదంటూ కేటీఆర్‌కు ఓ నెటిజన్ ట్వీట్
- ట్వీట్ పై స్పందిస్తూ జీహెచ్ఎంసీ స్పందించకపోతే తామే శ్రమదానం చేస్తామని హెచ్చరించిన కేటీఆర్



**హైదరాబాద్, జూలై 16 (జనంసాక్షి) :** ప్రజలు తమ కాలనీల్లో సమస్యలున్నాయంటూ ఎన్ని ఫిర్యాదులు చేసిన జీహెచ్ఎంసీ అధికారులు పట్టించుకోకపోవటంపై భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిర్యాదు చేసిన వెంటనే సమస్యను పరిష్కరించే విషయంలో జీహెచ్ఎంసీ ఎందుకు విఫలమవుతుందని ప్రశ్నించారు. తమ కాలనీలో చెట్లు భారీగా పెరిగిపోవటం, చెత్త చెదారం కారణంగా పాముల బెడద ఉందంటూ జీహెచ్ఎంసీ మేయర్ కు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేదంటూ ఓ వ్యక్తి కేటీఆర్ కు ట్విట్టర్ ద్వారా తెలిపారు. తమ కాలనీలో 50 కుటుంబాలున్నాయని మాకు సరైన రోడ్లు, నీటి సౌకర్యం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. రాత్రి అయితే చాలు దొంగతనాలు జరుగుతున్నాయని కేటీఆర్ కు వివరించాడు. ఈ ట్వీట్ పై కేటీఆర్ స్పందించారు. ఆ నెటిజన్ ఫిర్యాదు పై స్పందించి సమస్య పరిష్కరించాలని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ని కోరారు. గతంలో జీహెచ్ఎంసీ పరిధిలో ఏ సమస్య ఉన్న సరే ఒక్క ట్వీట్ చేస్తే ఆ సమస్యను పరిష్కరించేవాళ్లమని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం కార్పొరేటర్ల పార్టీ ఫిరాయింపులపై మాత్రమే ఈ ప్రభుత్వం దృష్టి పెట్టటంతో ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితి వచ్చిందన్నారు. ఇకనైనా ప్రజ సమస్యలపై మేయర్ సహా ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. లేదంటే 48 గంటల్లో సమస్య పరిష్కారం కాకపోతే స్థానికులతో కలిసి తామే శ్రమ దానం చేసుకోని సమస్య పరిష్కరించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## వరంగల్ డిక్లరేషన్‌కు భిన్నంగా మార్గదర్శకాలు

- రుణమాఫీ నిబంధనలపై ఎంపి అరుణ మండిపాటు



**హైదరాబాద్, జూలై16 (జనంసాక్షి) :** రేవంత్ సర్కార్ విడుదల చేసిన రుణమాఫీ మార్గదర్శకాలపై పార్లమెంట్ సభ్యురాలు డీ.కే అరుణ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారని విరుచుకుపడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... రుణమాఫీ అమలులో కాంగ్రెస్ మరోసారి రైతులను మోసం చేసిందని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాటలను మర్చిపోయి ఇప్పుడు షరతులు అంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వరంగల్ డిక్లరేషన్‌లో ఇలాంటి నిబంధనలు లేకుండా ఇస్తామన్నారని... ఇప్పుడేమో రేషన్ కార్డు ఉంటేనే ఇస్తామంటూ లేనిపోని కండిషన్స్ అంటున్నారన్నారు. ఎన్నికలకు ముందు మోసపూరిత హామిలతో ఓట్లేయించుకున్నారని.. ఇప్పుడు అమలు చేయమంటే మార్గదర్శకాల పేరుతో మమ అనిపించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి షరతులు ఉండవు అని ఆనాడు చెప్పునోళ్లు ఇప్పుడు అమలు చేయమంటే జిల్లాలు తిరిగి సూచనలు తీసుకుంటున్నారన్నారు. వరంగల్ డిక్లరేషన్ ఇచ్చినప్పుడు ఇలానే జిల్లాల వారీగా ఎందుకు ప్రజల సలహాలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఆగస్టు 15 వరకు టైం తీసుకున్నారని... ఆరు గ్యారంటీలు అంటూ ఇప్పటికే ప్రజలను కాంగ్రెస్ నిండా ముంచిందన్నారు. ఏ ఒక్క హామి కూడా ఇప్పటి వరకు పూర్తిగా అమలు చేయలేదని అన్నారు. ఒక్క ఆర్టీసీ బస్‌లో ఫ్రీ ప్రయాణం అంటున్నప్పటికి.. ఆ ఫ్రీ బస్‌తో కూడా మహిళలు హ్యాపీగా లేరన్నారు. ఇప్పటి వరకు రూ. 4000 పెన్షన్ ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ మాటల గారడీ చేస్తోంది తప్పితే.. రేవంత్ సర్కారు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందంటూ వ్యాఖ్యలు చేశారు. ఆరోజు బీజేపీ స్పష్టంగా ఇదే విషయాన్నీ చెప్పినా నమ్మలేదన్నారు. కాంగ్రెస్ ప్రభిత్వానికి చిత్తశుద్ధి ఉంటే.. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు షరతులు లేకుండా రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పుర్తిస్థాయిలో రుణమాఫీ అమలు చేసే వరకు కాంగ్రెస్‌ను వదిలే ప్రసక్తే లేదని అన్నారు. పూర్తిస్థాయిలో రుణమాఫీ అమలు చేసే వరకు రైతుల తరపున బీజేపీ పోరాడుతుందని.. అప్పటి వరకు రేవంత్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఎంపీ డీకే అరుణ స్పష్టం చేశారు.

## ఉప్పొంగి ప్రవహిస్తున్న జంపన్న వాగు

**ములుగు, జూలై16 (జనంసాక్షి):** రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. చెరువులు, కుంటలు జలకళలను సంతరించుకుంటున్నాయి. ములుగు జిల్లాలో కురుస్తున్న వర్షాలకు జంపన్న వాగు ఉప్పొంగి ప్రవహిస్తున్నది. జిల్లాలోని ఏటూరు నాగారం మండలంలోని దొడ్ల, మల్యాల గ్రామాల మధ్యన జంపన్న వాగు పొంగి ప్రవహిస్తున్నది. బ్రిడ్జి దాటేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కాగా, నిర్మల్ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో స్వర్ణ ప్రాజెక్టుకు భారీగా వరద వచ్చి చేరుతున్నది. భారీ వర్షాల దృష్ట్యా ప్రాజెక్ట్ గేట్లు తెరిచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ప్రాజెక్ట్ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. వర్షాలు కురిసే సమయంలో చెట్ల కింద ఉండొద్దన్నారు.

## నగరంలో డెంగ్యూ..గున్యా విజృంభణ

- అప్రమత్తంగా ఉండాలని వైద్యుల హెచ్చరిక



**హైదరాబాద్, జూలై 16 (జనంసాక్షి) :** నగర ప్రజల్లో డెంగ్యూ గుబులు రేపుతోంది. ఈ జ్వరాలే చికున్‌గున్యాకు దారి తీస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు. ట్రాపికల్ ఫీవర్ ప్యానెల్ పరీక్షల్లో ఇది నిర్ధారణ అయ్యిందని అంటున్నారు. ఇటీవల అధికంగా జ్వరం, కీళ్లనొప్పులు ఉన్న రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించగా, వారిలో పలువురికి చికున్‌గున్యా ఉన్నట్లు తేలింది. దీంతో పలువురు కీళ్ల నొప్పుడు, కండరాల నొప్పులతో ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు. ఏడిస్ ఈజిప్టి దోమ రెండు రకాల వ్యాధులకు కారణమమవుతోంది. ఈ దోమ కాటుతో డెంగ్యూ జ్వరం వస్తుందని అందరికీ తెలిసిందే. అయితే, ఈ వ్యాధి లక్షణాలు ముదిరి చికున్ ÷–గున్యాగా మారుతోంది. అకస్మాత్తుగా జ్వరం రావడం, తలనొప్పి, కళ్ల కింద వాపు, చర్మంపై రాషెస్ ఏర్పడటం డెంగ్యూ ఫీవర్ లక్షణాలు. విపరీతమైన జ్వరం, కడుపునొప్పి, తరచూ వాంతులు రావడం, ముక్కు నుంచి రక్తం కారడం, తీవ్రమైన అలసట,ప్లేట్‌లెట్స్ కౌంట్ తగ్గడం వంటివి చికున్‌గున్యా లక్షణాలు.అయితే, డెంగ్యూ సోకిన చాలా మందిలో ఆ వ్యాధిని ఎదుర్కొనేందుకు అవసరమైన రోగనిరోధక శక్తిని పెంపొందించే యాంటీబాడీలు ఉంటాయని నల్లకుంటలోని ఫీవర్ ఆస్పత్రి వైద్యులు తెలిపారు. కానీ, చికున్ గున్యా వైరస్ ను ఎదుర్కొనేంతగా శరీరంలో యాంటీబాడీలు ఉండవని అంటున్నారు. అటువంటి వారు ఏడిస్ ఈజిప్టి దోమ కాటుతో చికున్ గున్యాకు గురయ్యే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. జ్వరంతో పలువురికి డెంగ్యూ పరీక్షలో నెగెటివ్ గా వస్తున్నప్పటికీ.. ఇతర లక్షణాలు ఉన్నట్లైతే చికున్‌గున్యాగా నిర్ధారించి చికిత్సలు అందిస్తున్నట్లు వివరించారు. నగరంలో గత పక్షం రోజులుగా ప్రతిరోజూ 3 నుంచి –4 చికున్ గున్యా కేసులు నమోదవుతున్నాయని పేర్కొన్నారు. చికున్‌గున్యా సోకిన వారికి భవిష్యత్తులో దీర్ఘకాలిక ఆర్థ రైటిస్ వచ్చే ప్రమాదం ఉందని అభిప్రాయపడుతున్నారు. వర్షాకాలం ప్రారంభం కావడంతో కాలనీలు, బస్తీల్లో దోమలు వృద్ధి చెందకుండా ఫాగింగ్‌చర్యలను జీహెచ్ఎంసీ ముమ్మురం చేయాలని, ప్రజలు సైతం పరిసరాల్లో నీరు నిల్వకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచిస్తున్నారు. వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని చెబుతున్నారు. ఆలస్యం చేయకుండా దోమల నివారణకు పూనుకోవాల్సి ఉంది. అలాగే డెంగ్యూ, చికెన్ గున్యాలకు చికిత్స తీసుకోవాలి.

## రైలు కింద పడి దంపతుల బలవన్మరణం

**నిజామాబాద్, జూలై 16 (జనంసాక్షి) :** నవీపేట్ మండలంలోని విషాదం నెలకొంది. ఫక్రాబాద్ రైల్ పట్టాలపై బార్యా భర్తలు ఆత్మహత్య చేసుకున్నారు. మృతులు పొత్తంగల్ మండలంలోని హెగ్‌డోలీ గ్రామానికి చెందినవారు. అనీల్ , శైలజ అనే దంపతులు చనిపోయే ముందు సెల్ఫీ వీడియో తీసి బంధువులకు, కోటగిరి పోలీసులకు పంపించారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు లోకేషన్‌ను ట్రేస్ చేశారు. ఆ పరిసర ప్రాంతాల్లో గాలించినా ఆచూకి లభించలేదు. చివరికి ఫకీరాబాద్ మిట్టపల్లి రైల్వేలైన్‌లో ఇద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి. తాము ఆత్మహత్య చేసుకోడానికి తమ పిన్ని కారణమని శైలజ తెలిపింది. తన అత్త మామలు ఎలాంటి తప్పు చేయలేదని వారిని ఇబ్బంది పెట్టకూడదని విజ్ఞప్తి చేసింది. తమ పిన్ని తనపై తప్పుడు ప్రచారం చేస్తోందని శైలజ ఆవేదన వ్యక్తం చేసింది. వివాహానికి ముందు తప్పుడు పని చేసినట్లు ఆమె ఒప్పుకుంది. ఆ విషయం తన భర్తకు కూడా తెలుసునని, తన తప్పును అంగీకరించి తనను వివాహం చేసుకున్నాడని, అయినా తమ పిన్ని తనపై దుష్ప్రచారం చేస్తోందని.. ఎంత చెప్పినా వినకుండా ప్రచారం చేస్తోందని దీంతో మనస్తాపం చెంది ఇద్దరం ఆత్మహత్య చేసుకుంటున్నామని శైలజ తన సెల్ఫీ వీడియోలో పేర్కొంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
17 జూలై 2024

# పోరుబిడ్డల నేతలు తుర్రేబాజ్! అల్లావుద్దీన్!

బ్రిటిష్ అధికారిక రెసిడెన్సీపై దాడిచేసిన పోరుబిడ్డల నాయకుడు పఠాన్ తుర్రేబాజ్ ఖాన్!ఆధునిక ఆయుధాలు కలిగి, అపారమైన సైనిక బలగాలున్న బ్రిటీశ్ పాలకులను ఎదుర్కోవడం ఆత్మహత్యాసదృశ్యం కాగలదని, భారత స్వాతంత్ర్య సమరయోధులకు స్పష్టంగా తెలిసి కూడా ఆంగ్లేయుల ఆధిపత్యం, అధికారం నుండి విముక్తి కలిగించేందుకు పోరుబాట ఎంచుకున్న 1857 నాటి పోరాటయోధులలో అగ్రగణ్యుడు పఠాన్ తుర్రేబాజ్ ఖాన్ - అసాధాణ సాహసాన్నిగాని, పరాక్రమాన్ని గాని ఎవరైనా ప్రదర్శించినట్టయితే ఆ వ్యక్తిని 'తుర్రుం ఖాన్'లా చేశావోయ్ అంటూ ఆనాటి పఠాన్ తుర్రేబాజ్ ఖాన్ ను తలచుకునేట్టుగా ప్రజల హృదయాలలో స్థానం కల్పించుకున్న ఈ హైదరాబాదు నగరం బిడ్డడు ఆంగ్లేయులతోపాటుగా నిజాం నవాబును కూడ కలవరపర్చిన చారిత్రాక బ్రిటిష్ రెసిడెన్సీ మీద దాడి' సంఘటనకు కారణభూతుడయ్యాడు.





నిజాం రాజ్యం రాజధాని నగరం హైదరాబాద్ లో ఆంగ్లేయుల అలవికానంత బి అధికారానికి, ఆధిపత్యానికి చిహ్నంగా నిలచిన 'బ్రిటిష్ రెసిడెన్సీ' మీద సాహసోపేత దాడి జరిపిన ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామ యోధుడు పఠాన్ తుర్రేబాజ్ ఖాన్! హైదరాబాద్ నివాసి పఠాన్ రుస్తుం ఖాన్ కుమారుడు. మహబూబ్ నగర్ జిల్లా షాద్ నగర్ సమీపానగల కుందుర్గ్ ఆయన స్వగ్రామం కాగా హైదరాబాద్ సయ్యద్ నశీర్ అహమ్మద్ ఔరంగాబాదు బ్రిటిష్ కంటోన్మెంటులో జమేదార్ గా బాధ్యతలు నిర్వహించారు. నగరంలోని బేగం బజారులో ఆయన నివాసం. పఠాన్ తుర్రేబాజ్ ఖాన్ బ్రిటిష్ సైన్యంలోని బిబిబావుటాలు ఆకాశవీధుల్లో రెపరెలాడుతున్న రోజులవి. బ్రిటిషర్ల బానిసత్వం నుండి మాతృభూమి ని విముక్తి కోసం,1857 భారత దేశమంతటా ఆంగ్లేయులకు వ్యతిరేకంగా తిరుగుబాటు, విముక్తి కోరుతూ సాగుతున్న పోరాటాలు స్ఫూర్తితో నిజాం రాజ్యంలో సాగుతున్న ఆంగ్లేయుల కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ఈ మేరకు మౌల్వీలు ఇటు ప్రజలకు, ఆధిపత్యం నుండి విముక్తిని ఆకాంక్షిస్తూ ధార్మికపండితులు ప్రజలకు పిలుపునిస్తూ ప్రచారం కాకుండా నిజాం నవాబును కూడా ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరు సల్పాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.నిజాం - ఆంగ్ల సైనికపటాలాలలో గల స్వదేశీ సైనికులకు పిలుపు ఇవ్వడం మాత్రమే చేశాడు. ఆ వినతులకు నిజాం నవాబు నుండి ఎటువంటి సానుకూల స్పందన లభించకపోవడంతో వినతులు, నిరసనల స్థాయి దాటి నిందా, వచనాలు, హెచ్చరికలతో కూడిన పోస్టర్లు అంటించి బహిరంగ పిలుపులకు కూడా సిద్ధపడ్డారు. ఆ సందర్భంగా హైదరాబాద్ పాతనగరం మొగల్పురా ప్రాంతానికి చెందిన ధార్మిక పండితుడు మౌల్వీ సయ్యద్ అల్లావుద్దీన్,యోధాగ్రేసుడు పఠాన్ తుర్రేబాజ్ ఖాన్కు ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఆరంభించాల్సిన ధర్మపోరాటం గురించి ఉద్బోధించారు. అనంతరం ఈ యోధులు ఇరువురు పలుమార్లు కలుసుకుని ఆంగ్లేయులకు వ్యతిరేకంగా సాగాల్సిన పోరాట కార్యక్రమాల గురించి చర్చించుకోవడం మాత్రమే కాకుండా తమతో కలసి వచ్చే సహచర-అనుచర వర్గాన్ని కూడా సమీకరించుకున్నారు.

ఈ ప్రయత్నాలు ఇలా ఉండగా నగరంలోని ప్రముఖ ధార్మిక పెద్దల ఉద్బోధనల ప్రభావంతో ఫిరంగీలను హతమార్చమంటూ, హైదరాబాద్ నగరంలోని గోడల మీద బహిరంగ ప్రకటనలు వెలువడసాగాయి. ఆ వాతావరణానికి ప్రభావితులైన కొందరు నైజాం సంస్థానం పరిధి లోని ఔరంగాబాద్లో తిరుగుబాటుకు శ్రీకారం చుట్టారు. నిజాం-ఆంగ్ల సైనిక పటాలాలలోని స్వదేశీ సైనిక యోధులు ఆంగ్లేయాధికారులు ఆదేశాలను ధిక్కరించారు. స్వదేశీ సైనిక యోధుడు దఫేదార్ మీర్ ఫిదా అలీ ఆంగ్లేయాధికారి కెప్టన్ అబ్బాస్ మీద కాల్పులు కూడా జరుపగా ఆంగ్లేయాధికారులు కాల్చివేతలు, ఉరిశిక్షలు లాంటి తీవ్రచర్యలకు పాల్పడ్డారు. ఆంగ్లేయాధికారుల ఈ క్రూరచర్యల సందర్భంగా ఆంగ్లేయ బలగాలకు చిక్కకుండా తప్పించుకున్న 13 మంది స్వదేశీ సైనిక యోధులు జమేదార్ చీదాఖాన్ నేతృత్వంలో నిజాం నవాబు సహకారం ఆశిస్తూ హైదరాబాద్ నగరానికి వచ్చారు.అవురంగాబాద్ నుండి వచ్చిన స్వదేశీ సైనికయోధులను నిజాం రాజ్య మంత్రి సాలార్ జంగ్ నిర్బంధించి బ్రిటిష్ రెసిడెంటుకు అప్పగించారు. ఆ ఆంగ్లేయుడు బ్రిటిష్ 1 రెసిడెన్సీ లోని నేల మాగళిలో ఆ యోధులను బంధించి ఉంచాడు. ఆరోజు 1857 జూలై 17 శుక్రవారం. ప్రఖ్యాత మక్కా మసీదులో ప్రజలు ప్రార్ధనల నిమిత్తం జమ అవుతున్నారు. ఆరోజు అనూహ్యంగా అత్యధిక సంఖ్యలో ప్రజల మక్కా మసీదులో ప్రార్ధన నిమిత్తం విచ్చేసారు. ఆ సందర్భంగా, ప్రార్ధన అనంతరం మక్కా మసీదులో చేరిన జనులు బ్రిటిష్ రెసిడెంటు బందిఖానాలో ఉన్న స్వదేశీ సైనిక ఎ జమేదార్ చీదాఖాన్ తదితరులను విడిపించాలన్న నిర్ణయానికి వచ్చారు. ఈ నిర్ణయం మేరకు నిజాం నవాబును కలసి స్వదేశీ యోధులను చెర నుండి విముక్తం చేయించేందుకు నలుగురు మౌల్వీల బృందం 'చౌమహల్లా' లోని అల్లావుద్దీన్ కూడా ఉన్నారు. మౌల్వీల రాయబారం ఫలించలేదు. స్వదేశీ సైనికయోధుల విడుదలకు నిజాం నవాబు అంగీకరించలేదు. ఆ కారణంగా ఆగ్రహించిన మౌల్వీలు ఆంగ్లేయుల మీద ధర్మపోరాటానికి పిలుపు నిచ్చారు. ఆ పిలుపు అందిపుచ్చుకున్న పఠాన్ తుర్రేబాజ్ ఖాన్, ధార్మిక పండితులు మౌల్వీ అల్లావుద్దీన్ సహకారంతో బ్రిటిష్ ఆధిపత్యానికి నిలయమైన 'హైదరాబాద్ రెసిడెన్సీ / బ్రిటిష్ రెసిడెన్సీ మీద దాడికి సన్నాహాలు మరింత ముమ్మరం చేశారు. ఈ దాడికి సిద్ధమై ఉన్న మౌల్వీ అల్లావుద్దీన్, పటాన్ తుర్రేబాజ్ ఖాన్లకు సహకరించడానికి నగరంలోని పలువురు ముస్లింలు-ముస్లిమేతరులయిన సంపన్నులు, జమీందారులు ముందుకు వచ్చారు. ఆయుధ -అంగ-ఆర్థిక సహాయం చేస్తామని, భరోసా ఇచ్చారు. మాటతప్పమని వాగ్దానాలు కూడా చేసారు.

ఈ మేరకు పోరుబాటలో ప్రాణాలివ్వడానికి కూడా అనుయాయులను సమకూర్చుకుని, తరలివచ్చి ప్రజలతో కలసి బ్రిటిష్ రెసిడెన్సీ మీద దాడికి పూర్తిగా సిద్ధమయిన తుర్రేబాజ్ ఖాన్ తన బలగాలతో బేగం బజారు చౌరస్తా చేరుకున్నారు. మౌల్వీ అల్లావుద్దీన్ తన సహచర అనుచర బలగాలు, ప్రజలతో కలసి అక్కడి రాగానే తన 'మూడు వందల మంది రొహిల్లా యోధుల'తో మౌల్వీ వెంట పఠాన్ తుర్రేబాజ్ ఖాన్ కలసిపోయారు. ఒక వైపు మౌల్వీ బలగాలు మరోవైపు తుర్రేబాజ్ ఖాన్ బలగాలు కలసి సుమారు ఐదువందల మంది,సయ్యద్ నశీర్ అహమ్మద్

సాయుధ స్వదేశీ యోధులు ఔరంగాబాద్ స్వదేశీయోధులను బంధించి పెట్టి ఉన్న బ్రిటిష్ రెసిడెన్సీ మీద దాడి లక్ష్యంగా గౌలిగూడ, పుత్ లీ బౌలీల మీదుగా బ్రిటిష్ రెసిడెన్సీ గల స్థానికంగా గల షావుకార్లు జయగోపాల్ దాస్ పిట్టి అబ్బన్ సాహెబ్ రెసిడెన్సీ బజారులోని కోరి చేరుకున్నారు. బ్రిటిష్ రెసిడెన్సీ మీద దాడులు చేయడానికి వీలుగల బంగ్లాలకు చేరుకున్నారు.



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

### ఆ సంపన్న షావుకార్లు

పఠాన్ తుర్రేబాజ్ ఖాన్, మౌల్వీ అల్లావుద్దీన్ ఆంగ్లేయుల మీద సాగిస్తున్న పోరుకు మద్దతుగా తమ బంగ్లాలను స్వదేశీ సైనిక పోరాటయోధులు పూర్తి ఉపయోగార్థం అనుమతించారు. సాయం త్రానికల్లా ఆంగ్లేయా ధికారి అధికారిక నివాసం బ్రిటిష్ రెసిడెన్సీ ప్రాంతానికి క్రమంగా చేరుకున్న సుమారు ఐదు వందల మంది స్వదేశీ సైనిక యోధులు, ప్రజలు బ్రిటిష్ రెసిడెన్సీ మీద దాడికి ఉపక్రమించారు. పఠాన్ తుర్రేబాజ్ ఖాన్,అబ్బన్ సాహెబ్ బంగ్లా మీదకు అనుచరులతో సహా చేరుకున్నారు. ఆయన, ఆయన సహచరులు ఆ భవనం మీద నుండి బ్రిటిష్ రెసిడెన్సీ మీదకు తుపాకి కాల్పులను ఆరంభించారు. ఆ మరుక్షణం బ్రిటిష్ రెసిడెన్సీ నుండి స్వదేశీ యోధుల మీద ఎదురు కాల్పులు ప్రారంభం కావడం, ఈ దాడి సందర్భంగా రెసిడెన్సీ గేట్ల ముందు నిలబడి ఆంగ్లేయ సైన్యాలను సైనిక యోధులకు పోరాటయోధులు ఆహ్వానాలు పలుకసాగారు. ఆ ఆహ్వానాలకు బదులుగా తుపాకుల నుండి దూసుకవస్తున్న గుండ్లు, ఫిరంగుల నుండి వచ్చిపడుతున్న అగ్నిగోళాలు రెసిడెన్సీలోని స్వదేశీ యోధుల బలగాలకు శత్రవుకు సమాధానమయ్యింది. ఆ సందర్భంగా బ్రిటిష్ రెసిడెన్సీ రెండు గేట్లను ధ్వంసం చేయడానికి స్వదేశీ పోరాటయోధులు సిద్ధమయ్యారు. ఆ పరిస్థితులను గమనించిన బ్రిటిష్ రెసిడెన్సీ రక్షణ బాధ్యతలను నిర్వహిస్తున్న ఆంగ్లేయ సైనికాధికారులు కెప్టన్ హెూమ్స్ ఆదేశాల మేరకు తుపాకులు, మేజర్ బ్రిగ్స్ ఆదేశాల మేరకు ఫిరంగులు పోరాటయోధుల మీద భయంకరంగా నిప్పుల వర్షం కురిపించడం ఆరంభించాయి. ఆ భయానక ఫిరంగి గర్జనలకు రెసిడెన్సీ మీదకు దాడికి సిద్ధపడి వచ్చినవారు పలువురు చెల్లాచెదురు కాసాగారు. ఆ సమయంలో పఠాన్ తుర్రేబాజ్ ఖాన్ పోరాటయోధులను, ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ 'నేను, మౌల్వీ అల్లావుద్దీన్ సాహెబ్ ఈ పోరాటంలో ప్రాణం విడువటానికి కూడా సిద్ధమై వచ్చాం. ఆ విధంగా ప్రాణత్యాగాలకు సిద్ధంగా ఉన్నవారు మాత్రమే మావెంట ఉండండి, మిగిలినవారు వెళ్ళిపోవచ్చని అన్నారు. ఆ మాటలతో కొందరు పోరాటస్థలి నుండి వెళ్ళిపోగా 50 లేక 60 మంది రొహిల్లాలు, మరికొందరు మాత్రమే,మిగిలారు.సమరం ఆరంభమయ్యింది. స్వదేశీ పోరాట యోధులు మాత్రం రెసిడెన్సీ నుండి అగ్ని . గోళాలను విసురుతున్న ఫిరంగుల నుండి షావుకార్లు అబ్బన్ సాహిబ్, జయగోపాల్ దాస్ల భవంతుల మాటునుండి తమను తాము కాపాడుకుంటూ తమ వద్ద ఉన్న సాధారణ తుపాకులతో ప్రత్యర్థుల మీద కాల్పులు జరుపసాగారు. ఆ నిశిరాత్రంతా అటు జడివాన



కొనసాగింది. ఈ పోరాటంలో ఆయుధాల నాణ్యత పరంగా, సైనిక శిక్షణ పరంగా ఫిరంగులు రువ్వుతున్న నిప్పురవ్వల జల్లుల సహజంగా మెరుగైన స్థితిలో ఉన్న ఆంగ్లేయ బలగాలది పైచేయి అయ్యింది. ఈ పోరాటంలో పఠాన్ తుర్రేబాజ్ ఖాన్ పలువురు సహచరులను కోల్పోయారు. అయినప్పటికి ఆయన తెల్లవారు ఝాము వరకు బ్రిటిష్ రెసిడెన్సీ బలగాల మీద కాల్పులు జరపటం మానలేదు. ఈ దాడిలో ప్రముఖ పాత్ర నిర్వహించిన మరొక యోధులు జాన్ మొహమ్మద్ కన్నుమూసారు. అటు ఆంగ్లేయ బలగాలు, ఇటు పోరాటయోధుల మధ్య సాగిన కాల్పులు, ఫిరంగి గోళాల విధ్వంసం వలన సుమారు 250 మంది మరణించారని 1857 ఆగస్టు ఒకటవ తారీఖు నాటి 'ఇంగ్లీష్మన్' ఆంగ్ల వార్తపత్రిక వెల్లడించింది. మరొక కథనం ప్రకారం 32 మంది రొహిల్లాలు, అరబ్బులు, ఇతర పోరాటయోధులు వీరమరణం పొందినట్టు తెలుస్తుంది. ఆంగ్లేయ బలగాలలో నలుగురు దుర్మరణం చెందారు. 1857 జూలై 17 నాటి సాయంత్రం ఆరంభమయిన పోరాటం, ఆ రాత్రంతా సాగి 1857 జూలై 18 ఉదయం శనివారం తెల్లవారు జామున నాటికి పరిస్థితులు పూర్తిగా పోరాటయోధులు చేయిదాటి పోయింది. ఆ కారణంగా అబ్బన్ సాహెబ్ భవంతి నుండి బయట పడటం మంచిదని పఠాన్ తుర్రేబాజ్ ఖాను సహచరులు రఫత్ అలీ అబ్దుల్ వహాబ్ లు సందేశం పంపారు. ఆ మీదట అబ్బన్ సాహెబ్ భవంతి నుండి పఠాన్ తుర్రేబాజ్ ఖాన్ బయటకు వచ్చి మౌల్వీ అల్లావుద్దీన్ను కలుసుకున్నారు. ఆ ఇరువురు యోధులు ప్రతికూల పరిస్థితులను అర్థంచేసుకున్నారు. ఆ సందర్భంగా పఠాన్ తుర్రేబాజ్ ఖాన్ మాట్లాడుతూ పోరాటస్థలి నుండి తప్పించుకోవడం మంచిదన్నారు. ఆయన అనాడు పఠాన్ తుర్రేబాజ్ ఖాన్, మౌల్వీ అల్లావుద్దీన్ తదితర యోధుల నాయకత్వంలో బ్రిటిష్ రెసిడెన్సీ భవంతి మీద జరిగిన చారిత్రక దాడి సంఘటనలకు గుర్తుగా, ఆ నాటి పోరాటయోధుల స్మారకార్థం, ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాద్ నగరం నడి బొడ్డున గల కోఠీ లోని సిటీ బస్టాండు వద్ద (అది ఆనాటి రెసిడెన్సీ ప్రాంతం) 1957లో భారత ప్రభుత్వం స్మారక స్థూపాన్ని నిర్మించింది. గ్రానైట్ స్థంభం, దాని నాలుగు దిశలా పహరా కాస్తున్నట్టుగా ఉన్న నాలుగు ఏనుగుల శిలా విగ్రహాలతో చక్కని స్మారక చిహ్నం ఏర్పాటయ్యింది.తుర్రే బాజ్ ఖాన్ సహా మౌల్వి అల్లవుద్దీన్ కూడ జులై 17 న నే ఊపిరి కోల్పోయారు. మన తెలంగాణ యోధులు అమర్ రహే!!

(నేడు తుర్రే బాజ్ ఖాన్, మౌల్వి అల్లవుద్దిన్ల వర్ధంతి సందర్భంగా)

# ప్రపంచ ప్రజల న్యాయపోరాటమే అంతర్జాతీయ న్యాయ దినోత్సవం

*ప్రపంచ ప్రజలు ఎల్లప్పుడూ న్యాయం కోసం పోరాటం చేస్తూనే ఉంటారు. అనిచివేతలకు వ్యతిరేకంగా గళం వినిపిస్తూ ఉంటారు. మనుషుల మధ్య సమానత్వం ప్రపంచ ప్రజలందరికీ సమన్యాయం కావాలని ప్రజల ఆకాంక్ష. అహంకారం అనే చీకటిని తొలగించి, అన్యాయం అనే రాక్షసుడిని తుడిచిపెట్టి. సత్యాన్ని ప్రకాశింపచేసి, న్యాయాన్ని ఊపిరిగా పోసి, హింస అనే అగ్నిని చల్లార్చి ద్వేషం అనే విషని తొలగించి, ప్రపంచంలో సోదర భావం అనే పుష్పాలను వికసింపచేసి, ప్రపంచ శాంతి అనే ఫలాలను అందించాల్సిన బాధ్యత అంతర్జాతీయ న్యాయస్థానంపై ఉంది.*



ప్రతి సంవత్సరం జులై 17న, అంతర్జాతీయ న్యాయ దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా న్యాయం, సమానత్వం మరియు శాంతి యొక్క సార్వత్రిక సూత్రాలను పునరుద్ఘాటించడానికి జరుపుకుంటారు. ఈ దినోత్సవం 1992లో ఐక్యరాజ్యసమితి సమావేశం ద్వారా స్థాపించబడింది, ఇది అంతర్జాతీయ క్రిమినల్ ట్రిబ్యునల్ ఫర్ ది ఫార్ ఈస్ట్ స్థాపనను గుర్తుచేసుకుంటుంది. రెండో ప్రపంచ యుద్ధంలో అమెరికా మరియు జపాన్ చేసిన నేరాలకు న్యాయం చేకూర్చడానికి ఈ ట్రిబ్యునల్ ఏర్పాటు చేయబడింది. 1945లో స్థాపించబడిన అంతర్జాతీయ న్యాయ స్థానం వార్షికోత్సవాన్ని గుర్తుచేస్తుంది. అంతర్జాతీయ న్యాయస్థానం అనేది ప్రపంచవ్యాప్తంగా న్యాయ వ్యవస్థల బలోపేతం చేసి మానవ హక్కుల రక్షణ, అంతర్జాతీయ శాంతిని ప్రోత్సహించడానికి ఒక ముఖ్యమైన సందర్భం. ఈ రోజున, ప్రపంచ నాయకులు, న్యాయమూర్తులు, న్యాయవాదులు మరియు పౌరులు న్యాయం యొక్క ప్రాముఖ్యత గురించి మాట్లాడతారు, యుద్ధ నేరాలు, మానవ హక్కుల ఉల్లంఘనలు, అవినీతి వంటి అంతర్జాతీయ న్యాయస్థానం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించ డానికి చర్యలు తీసుకోవడానికి పిలుపునిస్తారు.

2024వ సంవత్సరం యొక్క అంతర్జాతీయ న్యాయ దినోత్సవం థీమ్ న్యాయం కోసం పోరాటం సమర్థవంతమైన, సమగ్ర మరియు సమ్మిళిత న్యాయ వ్యవస్థల ద్వారా సుస్థిర అభివృద్ధిని సాధించడం. ఈ థీమ్ న్యాయ వ్యవస్థలను బలోపేతం చేయడం మరియు అందరికీ న్యాయాన్ని అందుబాటులోకి తీసుకురావడం ద్వారా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో న్యాయం యొక్క కీలక పాత్రను గుర్తిస్తుంది.అంతర్జాతీయ న్యాయం యొక్క ప్రాముఖ్యత గురించి తెలుసుకోవాల్సిన బాధ్యత ప్రపంచంలో ప్రతి ఒక్క పౌరుడు పై ఉంది. ఐక్యరాజ్యసమితి ప్రపంచవ్యాప్తంగా ఉన్న న్యాయ కోవిదులు న్యాయమూర్తులు యూనివర్సిటీలో ఉన్న సామాజిక రాజకీయ ఆర్థిక నైతిక విశ్లేషణకులైన ఆచార్యులు ప్రపంచవ్యాప్తంగా ఉన్న పౌరులలో న్యాయం శాంతి సౌభ్రాతృత్వం గురించి అవగాహన కల్పించే రచనలు ఉపన్యాసాలు అందించవలసిన అవసరము ఆవశ్యకత ఎంతైనా ఉంది. ప్రపంచవ్యాప్తంగా హింస పెరుగుతున్న సమయంలో యువతలో అహింస పట్ల అవగాహన కల్పించాలి. ప్రపంచంలో అగ్రరాజ్యమైన అమెరికా మాజీ అధ్యక్షుడైన డోనాల్డ్ ట్రంప్ కే రక్షణ లేనటువంటి స్థితిలో ఉన్నామంటే, హింస ఏ మేర కు పెరుగుతుందో నేడు ప్రతి ఒక్కరికి అర్థమవుతూనే ఉంది ఇలాంటి సందర్భంలో హింసాత్మక వాతావరణాన్ని తొలగించి శాంతియుతమైన వాతావరణము పెంపొందించే బాధ్యత ప్రపంచ నాయకుల మీద ఆధారపడి ఉంది. అదేవిధంగా న్యాయస్థానాలను కూడా ఎప్పటికప్పుడు నిబద్ధత నిర్వహిస్తూ న్యాయమూర్తులు సమాజం పట్ల శాంతి పట్ల అవగాహన పెంపొందించుకొని ప్రపంచ శాంతి లో భాగస్తులు అవుతూ దేశాల మధ్య వచ్చే సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకునే వాతావరణాన్ని ప్రపంచ నాయకులు కల్పించు కోవాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఇశ్రాయేలు హమాస్ ల మధ్య జరిగిన గాజా యుద్ధం మరియు రష్యా ఉక్రెయిన్ యుద్ధంలో బలైపోయిన సైనికులే కాదు సామాన్యులకి న్యాయం చేకూర్చాల్సిన అవసరం ఉంది. ప్రపంచ దేశాల మధ్య వచ్చే యుద్ధాలను నివారించి శాంతియుత సమావేశాల ద్వారా యుద్ధ నివారణ చేసి ప్రపంచ ప్రజలకు శాంతిని సరైన న్యాయాన్ని అందించడం వలసిన అవసరం ఎంతైనా ఉంది.మానవ హక్కుల సంస్థలకు న్యాయ సంస్కరణలకు మద్దతు ఇవ్వాలి.అన్యాయం గురించి మాట్లాడి న్యాయం కోసం పోరాడాలి. శాంతిపై అవగాహనను పెంచుకోవాలి.

అందరికీ న్యాయమైన ప్రపంచాన్ని సృష్టించ డానికి మనం కలిసి పని చేస్తే, ప్రపంచ ప్రపంచ శాంతి లభిస్తుంది దేనికి అంతర్జాతీయ న్యాయస్థానాల కృషి చాలా అవసరం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అవినీతిని అంతం చేద్దాం, అసమానతులను తొలగిద్దాం, న్యాయం కోసం కలిసి పని చేద్దాం, ప్రపంచాన్ని మెరుగైన శాంతియుతమైన ప్రదేశంగా తీర్చిదిద్దుదాం. అంతర్జాతీయంగా ఉన్న న్యాయవ్యవస్థను గౌరవిద్దాం.

(జూలై 17 అంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా)



పూసపాటి వేదాద్రి
కవి, సాహితీ విశ్లేషకులు
9912197694

# రైల్వే సైనికులు ఆ కీ మెన్స్

దేశ సరిహద్దులలో సైనికులు ఏ విధంగా అయితే దేశాన్ని రక్షణ కొసం ఎల్లవేళలా గస్తీ నిర్వహిస్తారో అదేవిధంగా రైలు పట్టాలను సురక్షితముగా కాపాడుతు రైళ్ళు ఉరుకులు పరుగులు పెట్టించుట కోసం రైల్వే శాఖలోని గ్రూప్ సి ఉద్యోగులైన కీమెన్స్ నిరంతరం గస్తీ నిర్వహిస్తారు వీరి పాత్ర అమోఘము అద్భుతం మరియు వెలలేనిది ఈ ఉద్యోగులు ప్రతిరోజు ఎనిమిది గంటలు విధులు నిర్వహిస్తారు వీపు భాగంలో పట్టాలకు సంబంధించిన వివిధ పరికరాలతో పాటు భోజనము మంచినీళ్లతో కూడిన దాదాపు పది కిలోల బరువు గల సంచితో గస్తీ నిర్వహిస్తారు చేతిలో రెండు ఎరుపు రంగుల జెండాలు మరొకటి ఆకుపచ్చ జెండా కలిగి ఉంటారు.

పట్టాలకు అమర్చి ఉన్న ఎలాస్టిక్ రైల్ క్లిప్స్ లైనర్స్ ఫిష్ ప్లేట్స్ వదులుగా ఉంటే వాటిని గమనించి తిరిగి గట్టిగా అమర్చుట కీమెన్స్ ప్రధానమైన విధి నిర్వహణ ఇనుప చిలుమును సేవించుట కోసం విషసర్పాలు కీటకాలు సంచరిస్తున్నా విధులను క్రమం తప్పకుండా జంకకుండా నిర్వహిస్తేనే ఉంటారు వర్షాకాలంలో భీకరమైన ఉరుములు మెరుపులతో కుంభవృష్టి పడుతున్నా శీతాకాలంలో భరించరాని చలితో గజగజ వణుకుతున్న శరీరం బిగిసిపోయిన కూడా మరియు వేసవి కాలంలో నెత్తి చుర్రుమనుచున్న పట్టాల దగడు తో శరీరం మంట మండుతున్న రాత్రి పగటి వేళలలో పొట్ట తిప్పల కోసం మరియు రైళ్ళు సురక్షితముగా భద్రంగా ప్రయాణం కొనసాగించుటకు వీరు చేస్తున్న విధులు అజరామమైనవి వర్షాకాలంలో వరదల వలన రైలు మార్గాలకు అంతరాయం కలిగినప్పుడు పట్టాలకు పగుళ్లు ఏర్పడినప్పుడు మరియు విరిగినప్పుడు ప్రమాద సూచికగా రైల్వే గ్యాంగ్ మెన్స్ వ్యవహారిక నామమైన పట్టాకడి (డిటైనేటర్లు) బిగించి రైలు చక్రాల ఒత్తిడితో ఇవి పేలి రైలింజన్ పైలెట్ కు ప్రమాద హెచ్చరికను తెలియజేస్తాయి ఇంతేకాక ప్రమాద సూచికగా తగు దూరంలో ఎరుపు రంగు జెండాను కూడా రైలుకు ఎదురుగా పట్టాల మధ్యలో ఏర్పాటు చేస్తారు ఎగువ దిగువ రైలు మార్గాలను మూడు గంటల చొప్పున పెట్రోలింగ్ చేస్తూ పట్టాలు వదులుగా ఉండకుండా ఎప్పటికప్పుడు లింకు బోల్టులతో తదితర పరికరాలతో గట్టిగా బిగిస్తుంటారు ఫలితంగా రైలు సురక్షితంగా పట్టాలపై ఉరుకులు పెడుతుంది రైలు పైలెట్ మేనేజర్ లకు తాము గస్తీ నిర్వహిస్తామని సూచికగా తమ నెంబర్ ప్లేట్ చూపిస్తు విజిల్ వేస్తు తెలియజెస్తారు భోజనం మరియు విశ్రాంతి కోసం రెండు గంటలు విశ్రాంతి తీసుకుంటారు విధి నిర్వహణ అంతా గ్యాంగ్ మొఖద్దం పిడబ్ల్యూఐ అధికారుల పర్యవేక్షణలో చేస్తుంటారు

ఆరు గంటలు నిరంతరాయముగా నడుస్తూనే విధులు నిర్వహించడం వలన తరుచుగా అనారోగ్యం పాలవుతుంటారు విధి నిర్వహణ తర్వాత ఇంటిలో చాలా సమయాన్ని అలసట తీర్చుకోవడానికే కేటాయిస్తుంటారు ఫలితముగా కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపడం అవసరాల కోసం బయటికి వెళ్లడం చాలా కష్టం అవుతుందని వాపోతున్నారు ఎక్కువ దూరం నడిచి పని చేయడం వలన శక్తిని కాపాడుకోవడం చాలా కష్టతరం కావున కీమ్యాన్ యొక్క బీట్ నిడివిని తగ్గించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది ఎక్కువ దూరం శరీరంపై తప్పనిసరి పరికరాలతో అసమాన మరియు కఠినమైన ట్రాక్లో రోజువారీ నడక ప్రతి నిమిషం సవాలుతో కూడుకొని ఉంటున్నది రైల్వే కీమెన్లు తమ 'బీట్ లెంత్'ను 8 కిలోమీటర్ల నుండి 5 లేదా 6 కిలోమీటర్లకు తగ్గించాలని రైల్వే బోర్డుకు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు ఇది మరింత భద్రతను పెంచుటకు అంకిత భావంతో పనిచేయుటకు వీలుపడుతుందని తెలియజేస్తున్నారు

కీమెన్స్ 6 గంటల నిరంతరాయ నడకతో విశ్రాంత సమయం కూడా పట్టాల ప్రక్కనే అనగా మొత్తము 8 గంటల పని బహిరంగ ప్రదేశంలోనే కఠోర విధి నిర్వహణ వలన రిటైర్ అయిన తర్వాత వయస్సు సహకరించక తీవ్రమైన అనారోగ్యం బారిన పడుతున్నారు కనుక పని గంటలను ఆరోగ్య ప్రమాణాలకు అనుగుణముగా నిర్ణయించాలని మరియు వేతనాలను పెరుగుతున్న సామాజిక అవసరాలకు ఇతర మారుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పెంచాలని కోరుతున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే వీరు చేస్తున్న కఠోరమైన శ్రమ శక్తిని ధారపోయాడాన్ని దృష్టిలో ఉంచుకొని రైల్వే సైనికులుగా ఉద్యోగ / పదవి పేరును మార్చడం సముచితంగా ఉంటుందేమో!

దండంరాజు రాంచందర్ రావు
రిటైర్డ్ డిప్యూటీ సూపరింటెండెంట్
సింగరేణిభవన్ హైదరాబాద్, 9849592958

# రుణాల వేటలో రేవంత్ సర్కార్

కర్నాటకలో ప్రజలకు ఆచరణ సాధ్యం కాని వాగ్దానాలు చేసి కాంగ్రేస్ అధికారంలోకి వచ్చింది.అతి ఉత్సాహంతో అదే మోడల్ అనుసరించి తెలంగాణలో కూడా అధికారం కోసం ఆతృత పడింది. అందుకోసం రాహుల్ గాంధీ మొదలుకొని రేవంత్ రెడ్డి వరకు ప్రజలకు అనేక వాగ్ధానాలు చేశారు.ఆ తొందరలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను సరిగ్గా అంచనా వేయలేదు.గతంలో రాష్ట్ర బడ్జెట్ రిపోర్టులు చూడలేదు. కాగ్ నివేదికలు పరిశీలించ లేదు. అవి రాష్ట్ర ఆర్థిక పరిస్థిని, ఆదాయ,వ్యయాలను వెల్లడిస్తాయి. కానీ వాటిని పరిశీలించకుండా అధికారంలోకి రావటమే పరమావధిగా ప్రజలకు ఏడా,పెడా నోటికొచ్చిన, అలవికాని వాగ్ధానాలు చేసారు.పాపం రేవంత్ రెడ్డికి గతంలో పాలించిన అనుభవం లేదు. అధికారంలో రాకముందు రాష్ట్ర ఖజానలో "లంకె బిందెలు" దొరుకుతా యనుకొని పగటి కలలు కన్నారు.ఉచితంగా బీఆర్ఎస్ ను మించి సంక్షేమ పథకాలు ఇస్తామంటే ఎవరికైనా ఆశేగా...అందుకే తెలంగాణ ప్రజలు అమాయకంగా వారి మాటలు నమ్మారు.ఇప్పుడు లభోధిభో అంటూ వగచి ఏం లాభం?

ఒకసారి అధికారంలోకి రాగానే రేవంత్ రెడ్డి రాష్ట్ర ఖజానాలో వాస్తవ పరిస్థితులు తెలిసి విస్తుపోయారు.కొద్దో గొప్పో చేసిన వాగ్ధానాలు నెరవేర్చక తప్పదు. పైగా ఎన్నికలలో గెలిచే తొందరలో ప్రజలు అడగకముందే వాగ్ధానాల నెరవేర్చేందుకు నిర్ణీత కాల వ్యవధిని కూడా స్వయంగా వారే మీడియాలో ప్రకటించారు.ఇప్పుడు ఇచ్చిన మాట నిలబెట్టుకోక ఆపసోపాలు పడుతున్నారు. అయినా పరిపాలన పూర్తిగా గాడిలో పడలేదు.

ఇప్పుడు వాగ్ధానాల నెరవేర్చటానికి అప్పులు ఎక్కడ దొరుకుతాయా అనే అన్వేషణ మొదలైయింది.ఇప్పటికే అధికారంలోకి వచ్చి 223 రోజులు గడిచింది.ఇప్పటికే 30వేల కోట్ల అప్పులు చేసింది.ప్రస్తుతం ఈ నెల 16న మరో రెండు వేల కోట్లు అప్పు సమీకరణకు కసరత్తు మొదలుపెట్టింది. రూ1000 కోట్ల విలువైన బాండ్లను 12 ఏళ్ల కాలానికి, మరో వెయ్యి కోట్ల విలువైన బండ్లను 16 ఏళ్ల కాలానికి రాష్ట్ర ఆర్థిక శాఖ ఆర్బీఐ కి జారీ చేసింది.ఈ బాండ్లనే ఈ నెల16న ఆర్బీఐ వేలం వేయనున్నది.తదుపరి ఆ మొత్తం రాష్ట్ర ఖజానాకు జమకానుంది. మొత్తం రూ.32 వేల కోట్లకు రుణ భారం చేరనుంది.20 రోజుల క్రితమే బ్యాంకు నుంచి రూ.2వేల కోట్లు రుణం తీసుకుంది. అంటే సగటున రోజుకు రూ.144 కోట్ల చొప్పున రుణాలు సేకరించింది. ఇన్ని అప్పులు చేసినా ఆస్తుల కల్పన ఏమైనా జరిగిందా? అంటే శూన్యం.అధికారంలోకి రాక ముందు కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచిందని తీవ్రంగా కాంగ్రెస్ నేతలు అడ్డదిడ్డంగా ప్రచారాలు చేశారు. ఇప్పుడు అదేపనికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వడిగట్టింది.అంటే పరిపాలనా "మడుగులోకి దిగితేగాని లోతు తెలియదు". గట్టున కూర్చొని భాధ్యత లేని "రేలకాయి మాటలు" ఎన్నైనా మాట్లాడవచ్చు.

ప్రభుత్వ పాలనపై ఇంకా నిశితంగా దృష్టి పెట్టలేదు. పైగా కేసీఆర్ ప్రభుత్వంలో అవినీతి పరులంటూ ఏ ప్రజాప్రతినిధులనైతే ఆడిపోసుకున్నారో ఇపపుడు వారినే జంకూ,బొంకూ లేకుండా, సంశయాలు, శషభిషలు లేకుండా కాంగ్రేస్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నారు.బీఆరెఎస్ సీనియర్ నేతల ఇళ్ళకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా వెళ్ళి కాంగ్రెస్ లోకి రెడ్ కార్పెట్ పరిచి మరీ స్వాగతం పలుకుతున్నారు. బీజేపీ వాషింగ్ మిషన్ సంస్కృతిని కాంగ్రెస్ కూడా గుడ్డిగా అనుసరిస్తుంది. గతంలో కేసీఆర్ తప్పు చేస్తే ఇప్పుడు కాంగ్రెస్ ఆదే బాటపట్టడం దేనికి? ఈ ఫిరాయింపులకు మూలం కాంగ్రెస్ నేత రాజశేఖర్ రెడ్డి కారణం కాదా!! ఆనాడు టీఆరెఎస్ నేతలను పదవులూ, లంచాలు, ఆశ చూపి కాంగ్రెస్ లోకి ఫిరాయించటానికి ఆయన శ్రీకారం చుట్టాడు.ఇప్పుడు అదే గొంగడి కప్పుకొని వెంట్రుకలు ఏరుకోవటం దేనికి? కాంగ్రెస్ నీతి వ్యాఖ్యానాలు పలకటం దేనికి?

**రుణమాఫీ కోసం అప్పుల తిప్పలు:** రాష్ట్రంలో రుణమాఫీ,రైతు భరోసా, రైతు బీమా పథకాల అమలకు ఆపసోపాలు పడుతూ భారీగా రుణాలను పోగుచేసుకుంటుంది. ఆగస్టు 15 లోగా పంట రుణాలు మాఫీ చేస్తామని ప్రకటించిన రేవంత్ సర్కార్ ఇందుకోసం సుమారు రూ.31 వేల కోట్ల అవసరమని ప్రాథమికంగా అంచనా వేసింది. వానాకాలం పంటల సాగు సీజన్ ప్రారంభమై ఇప్పటికే నెల గడిచింది. సెప్టెంబర్ వరకు ముగిసే ఈ సీజన్ లో రైతు భరోసా (గతంలో రైతుబంధు) పథకం కింద ఎకరానికి రూ.7,500 చొప్పున రైతుల బ్యాంకు అకౌంట్లో జమ చేయాల్సి ఉంది. ఈ పథకానికి కనీసం రూ.5వేల కోట్లు అయినా తక్షణ అవసరమని అంచనా. 18 నుంచి 59 ఏళ్లలోపు రైతులకు జీవిత బీమా పథకం కింద రూ.1500 కోట్ల ప్రీమియాన్ని ఎల్ఐసి సంస్థకు అగస్టు15లోగా సర్కారు చెల్లించాల్సి ఉంది.అందుకోసం అర్హతలు,అనర్హతల పేరుతో లబ్ధిదారుల సంఖ్య తగ్గించటానికి అనేక కోతలు,ఆంక్షలు పెడుతుంది.ఎన్నికల ముందు రైతులకు హామీలు,వాగ్ధానం చేసే ముందే ఈ నీతి,నియమాలు,లబ్ధిదారుల అర్హతలు విధిస్తామని చెబితేబాగుండేది కదా!



డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్
9849328496

**బాండ్ల ద్వారా 15 వేల కోట్లకు పైగా రుణ సేకరణ:** ప్రతినెల రూ.5 వేల కోట నుంచి రూ 6వేల కోట్ల విలువైన బాండ్లను విక్రయించడం ద్వారా,రాష్ట్ర ప్రభుత్వం రిజర్వ్ బ్యాంక్ నుంచి అప్పులు తీసుకుంటుంది.జులై,ఆగస్టు నెలల్లో బాండ్ల విక్రయం ద్వారా రూ.15 వేల కోట్ల నుంచి రూ.18 వేల కోట్ల వరకు తీసుకునేందుకు అవకాశం ఉన్నట్టు మీడియాలో వార్తలు వస్తున్నాయి. మరొకవైపు ప్రభుత్వ భూములతో పాటు, తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ( టీజీఐఐసీ) ద్వారా బ్యాంకుల్లో తాకట్టు పెట్టి రూ.10వేలకోట్ల రూపాయలకు పైగా రుణాలను సేకరించేందుకు ఉన్న అవకాశాలను కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలుస్తుంది. బాండ్ల విక్రయం,భూముల తనఖా,రైతు సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ద్వారా కూడా రుణాలు తీసుకోవటంపై ఆలోచిస్తున్నట్లు సమాచారం.అయితే బిఆర్ఎస్ ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేసి రుణాలు సేకరిస్తుందంటూ... ప్రతిపక్షంలో ఉండగా గతంలో గగోలు పెట్టిన కాంగ్రెస్...ఇప్పుడు అదే పద్ధతిని ఎందుకు అనుసరిస్తున్నారు?ఇప్పుడు మీ క్రెడిబులిటీ ఏముంది?...ఇప్పుడు అందిన కాడికల్లా రుణాలను సేకరిస్తుంది. కనీసం ఈ రుణాలతోనైనా రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనకు,ఆస్తుల సృష్టికి కొంతైనా వినియోగిస్తారా? లేదా ? ఇతర పథకాలకు దారి మళ్ళీ ఇస్తారా? అనేది రాష్ట్ర ప్రజల్లో అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. భవిష్యత్తులో ఈ రెండు కాంగ్రేస్ ప్రభుత్వాల పనితీరుపైనే కేంద్రంలో కాంగ్రెస్ ప్రతిష్ట ఆధారపడి ఉంది.

# సమాజ సేవలో యువత ముందుండాలి

**ప్రమాదంలో ఉన్నవారిని రక్షించిన యువకులను అభినందించిన మేయర్**



**హైదరాబాద్ సిటీ, జూలై 16(జనంసాక్షి):**
సమాజ సేవలో యువత ముందుండాలని జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. ముషీరాబాద్ సర్కిల్ జాంభవి నగర్ లో ఆదివారం కురిసిన వర్షాలకు వరద నీటిలో కొట్టుకుపోతున్న కారులో ఉన్న వారిని రక్షించిన యువకులను జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం లో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అభినందించి, శాలువాలు కప్పి సన్మానించారు. ఇంటర్మీడియట్ విద్యార్థులైన ప్రణీత్ యాదవ్, మోహన్ యాదవ్, నాగరాజు చారి, ఎం మార్టిన్‌లు ప్రమాద సంఘటన చూడగానే అప్రమత్తమై చూపిన చొరవ ధైర్యసాహసాలను ఆమె మెచ్చుకున్నారు. తనకేంటిలే అని అనుకోకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా సాటి మనిషికి సాయం అందించాలన్న తపన కలిగి ఉండాలన్నారు. ఎదుటివారిని రక్షించడంతో పాటు తమ విషయంలోనూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మునుముందు అవసరమున్న చోట ఇలాంటి సేవలు మరిన్ని అందించాలని కోరారు. బాగా చదువుకొని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ అడిషనల్ కమిషనర్ రవి కిరణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తాం

**స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**



**మర్పల్లి జూలై 16 (జనంసాక్షి)**
ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తామని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మార్కెట్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన 50 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, 21 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన చేతి మీద అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలను తప్పనిసరిగా అమలు చేస్తామని అన్నారు. మహిళలందరికీ ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, గృహ జ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని గుర్తు చేశారు. రనున్న రోజుల్లో మరిన్ని పథకాలు అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గణేష్, రాములు యాదవ్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొండల్ రెడ్డి, సుభాష్ యాదవ్, సహకార సంఘం చైర్మన్ ప్రవీణ్ రెడ్డి, పసియుద్దీన్, రవీందర్, కలిముద్దీన్, శేఖర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను కాపాడాలి

- అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి
- సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారులతో సమీక్ష



**మేడ్చల్ జిల్లా ప్రతినిది, జులై 16 (జనంసాక్షి)**
ప్రభుత్వ భూముల రక్షణకు ఆ శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లోని ప్రతి మండలంలో ఉన్న ప్రభుత్వ భూములను అన్యకాంతం కాకుండా చూడాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం జెసి ఛాంబర్‌లో సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి మండలంలో సర్వే ల్యాండ్ కింద, పెండింగ్ ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ భూములను పర్యవేక్షించే బాధ్యత మీపై ఉందన్నారు. ప్రతి మండలంలో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించాలన్నారు. సెంటు భూమిని కూడా అన్యకాంతం కాకుండా చూడాలని సర్వేలకు ఆదేశించారు. ప్రభుత్వ భూములను కాపాడటం అత్యంత ప్రధానమైందన్నారు. మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీల పరిధిలో గల ప్రభుత్వ భూములలో ఏలాంటి ఫిర్యాదులు వచ్చినా సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడా ప్రభుత్వ భూములు కబ్జాకు గురి కాకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు కంకణ బదులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్వే లాంటి రికార్డ్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్, డిప్యూటీ ఇన్స్పెక్టర్, సర్వేయర్ లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ డీఎడ్ అభ్యర్థులకు న్యాయం చేయాలి

- మంత్రులను కలిసిన డీఎస్సీ డిఎడ్ అభ్యర్థులు
- న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన మంత్రులు



**వికారాబాద్ జిల్లా బ్యూరో జులై 16 (జనం సాక్షి):**
2008 డీఎస్సీలో క్వాలిఫై అయిన ప్రైవేట్ డీఎడ్ అభ్యర్థులకు న్యాయం చేయాలని ప్రవేట్ డీఎడ్ అభ్యర్థులు మంగళవారం నాడు హైదరాబాద్‌లోని రవాణా శాఖ క్యాబినెట్ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలంగాణ రాష్ట్ర సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కలిసిను కలిసి మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ గతంలో డీఎడ్ డిఎడ్ 2007 .2009. ప్రైవేట్ డీఎడ్ అభ్యర్థులు 2008డిఎస్సి లో వేలువడిన నోటిఫికేషన్ లో ప్రభుత్వ డిఎడ్ అభ్యర్థులకు అవకాశం ఇచ్చారు కానీ ప్రైవేట్ డిఎడ్ అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంను కోరడం జరిగింది. కానీ ప్రభుత్వం తప్పిదం వల్ల ప్రభుత్వ డీఎడ్ అభ్యర్థులకు అవకాశం ఇచ్చారు కానీ ప్రైవేట్ డీఎడ్ అభ్యర్థులకు 2008. డీఎస్సీలో అవకాశం ఇవ్వలేదని దీంతో అభ్యర్థులంతా కోర్టును ఆశ్రయించడం జరిగిందన్నారు. దీంతో అభ్యర్థులంతా కోర్టు ఆర్డర్ ద్వారా 2008 డీఎస్సీలో అభ్యర్థులు అందరూ పరీక్ష రాయడం జరిగిందన్నారు. 2008 డీఎస్సీలో సెలక్షన్ లిస్ట్ మెరిట్ లిస్ట్‌లో పేర్లు నమోదు ఉన్నాయని ఒరిజినల్ సర్టిఫికెట్స్ కూడా వెరిఫికేషన్ చేయడం జరిగిందని ప్రవేట్ డీఎడ్ అభ్యర్థులకు కోర్టు ద్వారా సెలక్షన్ అయినా అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వకుండా విత్ ఓల్డ్‌లో పెట్టి అప్పటి ప్రభుత్వం అభ్యర్థులకు అభ్యర్థులకు అన్యాయం చేసిందని క్యాబినెట్ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలంగాణ రాష్ట్ర సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌కు వివరించారు. దీంతో కోర్టు ఆర్డర్ పరీక్షలు రాసిన అభ్యర్థులకు 2008 డిఎస్సిలో కోర్టు ద్వారా పరీక్షలు రాసిన అభ్యర్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 2008 డీఎస్సీలో అభ్యర్థులకు న్యాయం చేస్తామని ప్రకటించడంతో ప్రైవేట్ డిఎడ్ అభ్యర్థులకు ఆంధ్రప్రదేశ్‌లో 78 మందికి కూడా ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని క్యాబినెట్ మంత్రికి అలాగే అసెంబ్లీ స్పీకర్‌కు వివరించారు. దీంతో రవాణా శాఖ క్యాబినెట్ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలంగాణ రాష్ట్ర సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ డీఎడ్ అభ్యర్థులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రఘు, కిషోర్, ప్రవీణ్, రవి, రాంప్రసాద్ వెంకటేష్, సురేందర్, శ్రీనివాస్, అనూష, మంజుల, లత, కవిత, విజయశ్రీ, శ్రీలత, సునీత, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మలకు నామినేటెడ్ పోస్టులు కేటాయించాలి

**ఈటలను కలసిన అఖిలభారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ శాఖ అధ్యక్షుడు జగన్నాథం**



**ఎల్బీనగర్, జులై15, (జనం సాక్షి)**
విశ్వకర్మలకు నామినేటెడ్ పోస్టులు కేటాయించాలని అఖిలభారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు కౌలె జగన్నాథం మల్కాజ్గిరి గౌరవ పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్‌కు విశ్వ కర్మలు అయినా కమ్మరి, వడ్రంగి, కంచరి, ఔసలి, శిల్పి పేర్లతో పిలువబడుతున్న వారి ఆర్థిక పరిస్థితుల గురించి చేతివృత్తులు మెరుగుపరుచుకునేలా సహాయ సహకారాలు అందించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. వినతి పత్రం పూర్వకంగా ఆయన ప్రభుత్వానికి ప్రభుత్వ ప్రతినిధులకు పలు డిమాండ్లను ఏకరు పెట్టడం జరిగింది. అందులో మొదటి డిమాండ్ విశ్వకర్మ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి పాలకమండలి నియమించి ప్రతి సంవత్సరము 1000 కోట్లు రూపాయల బడ్జెట్ కేటాయింపు చేసి ఖర్చు చేయాలి రెండవ డిమాండ్ 55 సంవత్సరాలు నిండిన ప్రతి కళాకారులకు 5000 పెన్షన్ రూపాయలు ఇవ్వాలి మూడు ప్రమాదవశాత్తు చనిపోయిన ఆత్మహత్యలు చేసుకున్న వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా కింద 10 లక్షల రూపాయలు ఇవ్వాలి నాలుగు విశ్వకర్మ చేతివృత్తిదారులకు ఆధునిక యంత్రాల వినియోగంలో శిక్షణ ఉపాధి కల్పన మార్కెట్ సౌకర్యం ప్రైవేట్ కార్పొరేట్ రంగంలో ఉద్యోగ వ్యాపార అవకాశాలు కల్పించాలి ఐదు బ్యాంకు షూరిటీ లేకుండా కనీసం 25 లక్షల వరకు వ్యక్తిగత రుణం ఇప్పించాలి విశ్వకర్మ సహకార సంఘాలను ఏర్పాటు చేయాలి విశ్వకర్మలకు రాజకీయంగా నామినేటెడ్ పదవులు ఇవ్వాలి విశ్వకర్మలకు సామాజిక న్యాయం సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధతో అసెంబ్లీలో చర్చ జరపాలి సెప్టెంబర్ 17 విశ్వకర్మ జయంతి కార్యక్రమంలో గౌరవ ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ప్రకటించాలి. సెప్టెంబర్ 17 విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రతిభా కనబరిచిన విశ్వకర్మ వృత్తిదారులకు గౌరవ పురస్కారాలు ఇవ్వాలి. అన్ని జిల్లా కేంద్రంలో విశ్వకర్మ భవన నిర్మాణానికి రెండు ఎకరాల స్థలం 30 కోట్ల రూపాయలు ఇవ్వాలి. రాష్ట్ర రాజధానిలో కేటాయించిన ఐదు ఎకరాల స్థలంలో 200 కోట్ల రూపాయలు కేటాయించి అన్ని వసతులతో కూడిన విశ్వకర్మ భవనంలో రాష్ట్ర ప్రభుత్వమే నిర్మించాలి. విశ్వకర్మ కార్పొరేషన్ చైర్మన్ పదవి డైరెక్టర్ మా కులస్తులను నియమించగలరని నామినేటెడ్ పోస్టులు ఇప్పించగలరని మనవి చేస్తూ విజ్ఞాపన పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకోజు లింగాచారి, కోశాధికారి ఆవంచ మురళి, కనపర్తి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# వరదనీటి కాలువ పనులను సత్వరమే పూర్తి చేయండి

**ఎమ్మెల్యే అరికెపూడి**




**శేరిలింగంపల్లి, జూలై 16 (జనంసాక్షి) :**
శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ పరిధి ముంబై జాతీయ ప్రధాన రహదారివెంట అను ఫర్నిచర్ షోరూమ్ వద్ద నిర్మిస్తున్న వరదనీటి కాల్వ పనులను సత్వరమే పూర్తి చేయాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అధికారులను కోరారు. ఈ మేరకు మంగళవారం పలువురు నాయకులు, స్థానిక ప్రజలతో కలిసి కాలువ నిర్మాణం పనులను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా త్వరితగతిన వరదనీటి కాల్వ నిర్మాణం పనులు పూర్తి చేయాలని, వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని పనులను వేగంగా చేపట్టి పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. వరద నీటికాల్వ నిర్మాణం పనులలో నాణ్యత ప్రమాణాలను తప్పకుండా పాటించాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజి పడకూడదని తెలిపారు. వరద కాలువ నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేయడానికి అవసరమగు చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలని, వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్, మాజీ కౌన్సిలర్ లక్ష్మీ నారాయణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్, లక్ష్మీనారాయణ, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజన కార్మికుల వినూత్న నిరసన

**కళ్లకు గంతలు కట్టి నిరసన తెలిపిన మధ్యాహ్న భోజన కార్మికులు**

**శంషాబాద్, జూలై 16 (జనంసాక్షి)**
శంషాబాద్ ఎంఈఓ ఆఫీస్ ముందు సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్న భోజనం కార్మికులు తమ సమస్యలపై రెండవ రోజు రిలే నిరాహార దీక్ష లో భాగంగా కండ్లకు గంతలు కట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగ మధ్యాహ్న భోజన కార్మికుల మండల అధ్యక్షులు గణేష్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు ఐదు నెలల పెండింగ్ బిల్లులను చెల్లించాలన్నారు. మధ్యాహ్న భోజనాన్ని ప్రైవేట్ సంస్థ అక్షయపాత్రకు అప్పగించడాని వ్యతిరేకించారు. ప్రభుత్వం అక్షయపాత్ర మాటను వెనుక తీసుకునే వరకు ఈ పోరాటం ఆగదని అన్నారు. ప్రభుత్వం దిగివచ్చి వెంటనే మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించి అక్షయపాత్ర సంస్థను వెనక్కి తీసుకొని మధ్యాహ్నం భోజన కార్మికులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండలంలో వివిధ స్కూళ్లలో వంట చేస్తున్న కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




# చిన్నారులకు ప్రాథమిక విద్య నేర్పేది అంగన్వాడి కేంద్రాలే

**కుత్బుల్లాపూర్ జూలై 16 (జనం సాక్షి)**
చిన్నారులకు ప్రాథమిక విద్య నేర్పించేది అంగన్వాడి కేంద్రాలు అని అంగన్వాడి సూపర్వైజర్ తిరుమల అన్నారు. మంగళవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డినగర్ డివిజన్ పరిధి గిరినగర్ ప్రాంతంలో గల1,2,3, అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో గిరినగర్, చెన్నారెడ్డినగర్, బాబు జగ్జీవన్ రామ్ నగర్ ప్రాంతాలలో చిన్నారులు, వారి తల్లులు, ఆయాలుతో కలిసి పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. చిన్నారులకు ఓనమాలు నేర్పే దేవాలయం అంగన్వాడి కేంద్రమైనని అన్నారు. మీ చిన్నారులను తప్పక అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఎస్.నీరజ, నసీమా, కే.వాణి, సి.సునీత, ఆశా వర్కర్లు ఆయాలు ఏఎల్. ఎంసి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి భాద్యత

**చైర్మన్ రాజేశ్వర్ రావు**



**శామీర్ పేట జూలై 16 (జనంసాక్షి):**
ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయ్యాలని మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర రావు తెలిపారు. మంగళవారం శామీర్ పేట మండలం తూముకుంట మున్సిపల్ పోతాయిపల్లిలోని ప్రభుత్వ పార్కులో వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చైర్మన్ రాజేశ్వరరావు మాట్లాడుతూ..ఇట్టి కార్యక్రమం ప్రతి ఒక్కరు పర్యావరణం పట్ల బాధ్యతగా వ్యవహరించాలన్నారు. అత్యధికంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నేటి మొక్కలే భవిష్యత్ తరాలకు వృక్షాలుగా మారి ప్రాణ వాయువుని అందిస్తుందని తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ మాట్లాడుతూ.. వన మోహత్సవం కార్యక్రమములో భాగముగా తూంకుంట మున్సిపాలిటీకి రాష్ట్ర ప్రభుత్వము నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయ్యా లన్నారు. ఇందులో భాగంగా మున్సిపల్ కార్యాలయం నుంచి కాలనీలా రోడ్లు, పార్కులు, ప్రభుత్వ స్థలాల్లో మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలన్నారు. ఇంటింటికి 6 మొక్కల పంపిణి చేయాలని చెప్పారు. ఈ వన మహోత్సవంలో భాగంగా ప్రతి రోజు 16 వార్డులలో చైర్ పర్సన్, కౌన్సిల్ సభ్యుల సమక్షములో వన మహోత్సవం కార్యక్రమము చేపడతామని తెలియజేశారు. ఈ కార్య క్రములో మున్సిపల్ ప్రజలు తమ వంతు భాద్యతగా మొక్కలు నాటే కార్య క్రమములో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమములో కౌన్సిలర్లు హరి బాబు, నర్సింగ్ రావు గౌడ్, కో- ఆప్షన్ సభ్యులు మిర్జా షఫీ ఉల్ల బైగ్, మున్సిపల్ మేనేజర్ శ్రవణ్ కుమార్, ఆర్ ఐ భాస్కర్. వార్డు ఆఫీసర్లు. బిల్ కలెక్టర్లు, జవాన్లు, హరిత హారం సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్ వాడి సేవలను వినియోగించుకోవాలి



**సిడిపివో శోభారాణి**

చేవెళ్ల, జులై 16 (జనంసాక్షి)
అంగన్ వాడి సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సిడిపివో శోబారాణీ అన్నారు. అమ్మమాట అంగన్ వాడి బాటలో కార్యక్రమంలో భాగంగా మంగళవారం సిడిపివో శోభారాణీ ఆధ్వర్యంలో చేవెళ్ల అంగన్ వాడి సెంటర్ ల పరిధిలో ర్యాలీ నిర్వహించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్ వాడి సేవలు అందరూ వినియోగించుకోవాలన్నారు. అంగన్ వాడి సెంటర్ కి అందరిని పంపించాలని , వారి భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ శ్రీలక్ష్మీ,అంగన్ వాడి టీచర్లు ఉమారాణి, ప్రవీణ, పిల్లల తల్లిదండ్రులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



# కబ్జాకు గురవుతున్న అప్పా చెరువు అధికారుల పట్టింపేది?

**రాజేంద్రనగర్, జూలై16(జనం సాక్షి)**
గగన్ పహాడ్ లోని అప్పా చెరువు కబ్జా చెర నుంచి కాపాడాలని స్థానిక గ్రామస్తులతో కలిసి సూరెడ్డి వినయ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పా చెరువు పరిధిలోని సర్వే నంబర్‌లు 89, 90, 91, 176, 178 లలో మొత్తం 46 ఎకరాలు ఉండగా 36 ఎకరాల వరకు కబ్జాదారుల కబంధ హస్తాలలోకి చేజిక్కిందని అప్పాచెరువు మధ్యలో రైల్వే ట్రాక్ క్రింది నుంచి నీటి ప్రవాహం వెళ్లేదని ఆ ప్రవాహాన్ని అడ్డుకునేందుకు డిస్మెంటల్‌తో నింపి చెరువు మధ్యలో ఏకంగా ప్రహరీ నిర్మించారు. ఈ కబ్జాపై గతంలో పలువురు గ్రామస్తులు అధికారుల దృష్టికి ఫిర్యాదు చేయగా చెరువును అడిషనల్ కలెక్టర్ స్వయంగా వచ్చి పరిశీలించి అధికారులకు ఆక్రమణలను తొలగించి కబ్జాదారులు ను కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కానీ ఇప్పటి వరకు ఇరిగేషన్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి భావితరాలకు వారసత్వంగా ఈ చెరువును కబ్జా చెర నుంచి కాపాడాలని లేనిచో ఉన్నతాదికారుల దృష్టికి తీసుకెళ్తామని గ్రామస్తులు తెలిపారు.



# నాగారం మున్సిపల్ అభివృద్ధికి కృషి

**చైర్మన్ చంద్రారెడ్డి**

**కీసర, జులై 16 (జనంసాక్షి)**
నాగారం మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. నాగారం మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులోని బౌద్ధ నగర్ కాలనీలో మున్సిపల్ సాధారణ నిధులు రూ.5 లక్షలతో నిర్మించిన, పార్క్ ప్రహరీ గోడను మంగళవారం చిన్న పిల్లల ఆట వస్తువులను ఛైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జి.రాజేందర్ కుమార్, కౌన్సిలర్ లావణ్య శ్రీనివాస్, నాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
17 జూలై 2024



# పల్లె పల్లెకు పల్లె వెలుగులు

- నియోజకవర్గంలోనిప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు
- 35 కొత్త బస్సుల మంజూరుకి రవాణా శాఖ మంత్రికి ప్రతిపాదనలు అందించిన ఎమ్మెల్యే

**వనపర్తి బ్యూరో జులై 16 (జనంసాక్షి)**

ఎట్టకేలకు వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక చొరవతో నియోజకవర్గ పల్లె ప్రజల రవాణా కష్టాలు తీరనున్నాయి. పల్లె ప్రజల రవాణా కష్టాలను, విద్యార్థుల ఇబ్బందులను, మహిళల అభ్యర్థనలను దృష్టిలో ఉంచుకున్న ఎమ్మెల్యే వనపర్తి నియోజకవర్గం లోని ప్రతి గ్రామానికి ఆర్టిసి బస్సును నడపాలన్న సంకల్పంతో ఆర్టీసీ బస్సులు ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి బస్సులు నడవాలన్నా సంకల్పంతో ప్రత్యేకమైన రోడ్లను రూపొందించి ఆ రూట్లల్లో బస్సులు నడిపేందుకు కొత్త బస్సులను మంజూరు చేయాలని కోరుతూ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సోమవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్‌ని కలిసి ప్రతిపాదనలు అందజేయడం నియోజకవర్గ ప్రజల ఇబ్బందుల పరిష్కారంపై ఆయనకున్న నిబద్ధతను చాటుకున్నారు.



# వనపర్తి చరిత్రలో కీర్తి కిరీటం

- ముఖ్యమంత్రి చదివిన పాఠశాలకు మహర్దశ
- మరో రాజప్రసాదంగా మారనున్న వనపర్తి బాలుర ఉన్నత పాఠశాల
- 160 కోట్లతో నూతన నిర్మాణాలకు ప్రతిపాదనలు రూపొందించి ముఖ్యమంత్రికి అందజేసిన ఎమ్మెల్యే

**వనపర్తి బ్యూరో జులై 16 (జనంసాక్షి)**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విద్యాభ్యాసం చేసిన వనపర్తి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల వనపర్తి చరిత్రలో మరో కలిగితురాయిగా నిలవనుంది. పాఠశాలను అధునాతన హంగులతో పూర్తి సౌకర్యాలతో నిర్మాణాలకు, అనుసంధాన వ్యాపార సముదాయాల ఏర్పాటుకు రూ 160 కోట్లు అవసరం ఉన్నట్లు గుర్తించిన వనపర్తి ఎమ్మెల్యే అందుకు కావాల్సిన ప్రతిపాదనలను రూపొందించి సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేశారు. వనపర్తి అభివృద్ధిపై నిరంతరాయంగా కృషి చేస్తున్న ఎమ్మెల్యేను అభినందిస్తూ అధునాతన అంగులతో పాఠశాలను ఏర్పాటు చేసేందుకు రూపొందించిన 160 కోట్ల రూపాయల ప్రతిపాదనను ఆయన సానుకూలంగా స్పందించి వెంటనే మంజూరు చేయాలని అధికారులను ఆదేశించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.



# కేఎల్ఐ కాల్వల మరమ్మత్తులను వెంటనే పూర్తి చేయాలి

### ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్ ఆర్సీ జూలై 16(జనంసాక్షి):**

వ్యవసాయ సాగులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మహాత్మా గాంధీ ఎత్తిపోతల పథకం డి7 డి8 డి9 కాలువల మరమ్మతులను వెంటనే పూర్తిచేసి రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి సంబంధిత అధికారులను మరియు కాంట్రాక్టర్లను ఆదేశించారు. మంగళవారం తూడుకుర్తి గ్రామం మీదుగా వనపర్తి కి వెళ్లే ఆర్టీసీ బస్సులు ఆయన ప్రారంభించిన అనంతరం బస్సు నడుపుకుంటూ తూడుకుర్తి గ్రామానికి చేరుకున్నారు. అనంతరం కాలువల పనులను పరిశీలించి వనపర్తి డిజి మధుసూదన్ రావు తో సమాచారం తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేయడం జరుగుతున్నందున ఎలాంటి సాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించి నూతన భవన నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అన్ని సౌకర్యాలతో నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

**బాలానగర్ జులై 16 (జనం సాక్షి)**

గత ఎన్నికల ముందు పాదయాత్ర చేపట్టిన జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం 56 కోట్ల రూపాయలతో బాలనగర్ నుండి గంగాపూర్ గ్రామం వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులను మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా ప్రారంభించడం ఎంతో హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జి. రాజేశ్వర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. జడ్చర్ల నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే పెద్దపీట వేస్తున్నారని , ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని అన్నారు . ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారాల కోసం ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ముందుకెళున్నారని ఆయన పేర్కొన్నారు. బాలనగర్ మండల కేంద్రంతో పాటు రాజాపూర్, నవాబుపేట, జడ్చర్లలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు శంకుస్థాపన కార్యక్రమాలను చేపట్టారని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యేకు రాజేశ్వర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కుల, మతాలకు అతీతంగా
# సంక్షేమ పథకాలు అందిస్తాం

### మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

కుల, మతాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని శిల్పారామంలో 395 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అధికారులు లబ్ధిదారులను ఎంపిక చేసిన అర్హులైన ప్రతి ఒక్కరికి కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులు అందిస్తున్నామన్నారు. ఈ ప్రభుత్వం ప్రజల పట్ల ఏనాడూ వివక్ష చూపదని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం సాగుతుందని, ముఖ్యమంత్రి మహిళా పక్షపాతి అని, మహిళల చేతిలో విద్యా వ్యవస్థ ఉంటే బలపడుతుందని ఆయన బలంగా విశ్వసిస్తున్నారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అందుకే పాఠశాలను అభివృద్ధి పథంలో నడిపేందుకు పాఠశాల విద్యా కమిటీలను, మరియు పాఠశాల మరమ్మతులు చేయడం కోసం మహిళా సంఘాలకు అప్పజెప్పారని ఆయన చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా 270 కోట్ల తో డ్రైనేజ్ మరియు సిసి రోడ్ల నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. 37 కోట్ల తో పట్టణంలో అత్యవసరమైన డ్రైనేజీ వ్యవస్థ పనులు చేయుటకు నిధులు మంజూరు అయ్యాయని, మరో 40 కోట్ల పనులకు టెండర్లు పిలుస్తామన్నారు . 600 కోట్ల రూపాయల ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి పంపించామని ఈ సంవత్సరమే సుమారు 1000 కోట్ల రూపాయల అభివృద్ధి మన పట్టణం లో చేసుకొనే అవకాశం ఉందని ఆయన చెప్పారు. మున్సిపల్ పరిధిలోని సమస్యల పరిష్కారానికి కౌన్సిలర్లకు, ఛైర్మన్ కు పూర్తి స్వేచ్ఛ ఇవ్వండం జరిగిందని, వారి వార్డుల్లో వారే సమస్యలు పరిష్కారం చేయాలని సూచించినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందని, అందుకే బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంతో పాటుగా గృహ వినియోగదారుల 200 యూనిట్లు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు కూడా మహిళల పేరుతోనే వస్తాయని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా రెండు మూడు చెట్లైనా నాటాలని ఆయన సూచించారు. మహబూబ్ నగర్ పట్టణంలో ఈ సంవత్సరం 50 వేల మొక్కలు నాటాలనే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ ఛైర్మన్ షబ్బీర్ అహ్మద్, తాహసిల్దార్ గాస్సీరాం నాయక్, టిపిసిసి ప్రదాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, బి. సుధాకర్ రెడ్డి, ఫయాస్, టంకర కృష్ణయ్య యాదవ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, ఆజ్మత్ ఆలి మరియు పట్టణ కౌన్సిలర్లు, అధికారులు లబ్దిదారులు పాల్గొన్నారు.



# మాధకద్రవ్యాలకు అలవాటుపడొద్దు

**పుల్కల్ జులై 16 (జనంసాక్షి)**

మాధకద్రవ్యాలకు అలవాటు పడి కుటుంబాలు రోడ్డునా పడేలా చేసుకోవద్దని తెలంగాణ యాంటి నేరోటిక్స్ డీఎస్పీ పుష్పన్ కుమాన్ సూచించారు. మంగళవారం నాడు మండల పరిధిలోని జేఎన్టీయూ కళాశాలలో తెలంగాణ యాంటీ నేరోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలను వినియోగించరాదని సూచించారు. మంచి సత్ప్రవర్తనతో చదువులపై దృష్టి సారించాలన్నారు. ఎవరైనా మాదక ద్రవ్యాల జోలికి పోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్యజీ నరసింహ మాట్లాడుతూ యువత పెడదోవ పట్టడంతో దేశాభివృద్ధి కుంట పడుతుందని, బలహీనంగా ఉన్న యువత ఆధారంగా బలమైన దేశ నిర్మాణం సాధ్యం కాదని, మాదకద్రవ్యాల వల్ల యువత మాత్రమే కాకుండా దేశ రక్షణ కూడా దెబ్బతింటుందన్నారు. అందుకు చదువుపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యాంటి నేరోటిక్స్ ఇన్స్పెక్టర్ రాము నాయక్, సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్య గౌడ్, జోగిపేట సీఐ అనిల్ కుమార్, పుల్కల్ ఎస్సై పాటిల్ క్రాంతి కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్యజీ నరసింహ, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య వై.రాఘవేంద్రరావు, మెకానికల్ విభాగాధిపతి ఆచార్య ప్రసన్నలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు

# రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభకు ఎన్నికలు నిర్వహించాలి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**



రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కు గత తొమ్మిది ఏళ్లుగా ఎన్నికలు నిర్వహించడం లేదని తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ విద్యా కమిటీ చైర్మన్, శ్రీశైలం మల్లికార్జున సత్రం అధ్యక్షుడు మిడిదొడ్డి శ్యామ్ సుందర్ డిమాండ్ చేశారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య హాస్టల్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభ బై లా ప్రకారం ప్రతి రెండు ఏళ్లకు ఒకసారి ఎన్నికలు నిర్వహించాలని ఉందని, కానీ గత తొమ్మిదేళ్లుగా ఏకపక్ష నిర్ణయంతోనే ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా ఒకే వ్యక్తి కొనసాగుతున్నారని తెలిపారు. ప్రజాస్వామ్యబద్ధంగా మహాసభ నియమ నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని, ఉప్పల్ బాగాయత్‌లో ఆర్యవైశ్య మహాసభకు కేటాయించిన 5 ఎకరాల స్థలానికి సంబంధించి అభివృద్ధి బాధ్యతలు పూర్తిగా మహాసభ ద్వారా జరగాలని ఆయన డిమాండ్ చేశారు. అలా కాకుండా ట్రస్ట్ కు అప్పగిస్తే పేద ఆర్యవైశ్య బిడ్డలకు అన్యాయం జరుగుతుందని, రాష్ట్రంలోని ప్రతి పేద ఆర్యవైశ్య బిడ్డలకు న్యాయం జరగాలంటే మహాసభ ద్వారా అభివృద్ధి జరిగే విధంగా చూడాలని సీఎం రేవంత్ రెడ్డిని ఆయన కోరారు. కార్యక్రమంలో మహబూబ్ నగర్ ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు పాలాది రామ్మోహన్, నాగర్ కర్నూల్ ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, నారాయణపేట శంకు ఉమేష్ , వనపర్తి కల్వరాజు, గద్వాల మేడిశెట్టి బాలస్వామి, రాష్ట్ర నాయకులు కొత్త శ్రీనివాస్ గుప్తా, రాష్ట్ర ఉపాధ్యక్షులు మలిపెద్ది శంకర్,చంద్రకుమార్, బీమా ప్రభాకర్, సాయి కిషోర్, ఉమ్మడి జిల్లా అధ్యక్ష, చక్రధర్ గుప్తా, వెంకటేశ్వర్లు, ఏదిరే ప్రమోద్, సుజేంద్ర శెట్టి, బల్సా శ్రీరాములు, కల్మిచ్చల రమేష్, రామ్మోహన్, బాణాల సునీల్ కుమార్, శ్రీధర్, సురేష్, జీలకంఠ రవికుమార్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఉద్యోగుల బదిలీ ప్రక్రియను చేపట్టాలి

### జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**



జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు, ఉద్యోగుల బదిలీల ప్రక్రియను ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారదర్శకంగా చేపట్టాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో రెవెన్యూ జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్‌తో కలిసి ఆయన జిల్లాస్థాయి ప్రభుత్వ కార్యాలయాలకు మంజూరైన పోస్టులు, ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగులు, ఖాళీల వివరాలు, బదిలీ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, ఉద్యోగులు నాలుగేళ్ల పాటు ఒకే చోట పనిచేస్తున్నట్లయితే వారిని తప్పనిసరిగా బదిలీ చేయాలని ఆదేశించారు. రెండేళ్లకు పైబడి విధులు నిర్వహిస్తున్న వారికి బదిలీ ఆప్షన్ ఉంటుందన్నారు.జిల్లా కేంద్రంలోని డిఆర్‌డిఏ, జిల్లా పరిషత్, సాంఘిక సంక్షేమ శాఖ, వ్యవసాయ శాఖ, బీసీ సంక్షేమ శాఖ, విద్యాశాఖ, జిల్లా పౌరసరఫరాల శాఖ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఆసుపత్రి, రెవిన్యూ శాఖ, సర్వే ల్యాండ్ శాఖలకు మంజూరైన పోస్టులు, ప్రస్తుతం పనిచేస్తున్న వారు, భర్తీ చేయాల్సిన ఖాళీ పోస్టులు, బదిలీపై వెళ్లే ఉద్యోగుల వివరాలను ఆయా శాఖల జిల్లా అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు.డిఎం సివిల్ సప్లై, నీటి పారుదల శాఖ, ఎస్సీ కార్పొరేషన్, ఆర్ డబ్ల్యూ ఎస్, సబ్ రిజిస్టర్, జిల్లా ట్రెజరీ,పంచాయతీ రాజ్ శాఖలకు చెందిన జిల్లాస్థాయి అధికారులు సమీక్షకు హాజరు కాకపోవడంపై అదనపు కలెక్టర్ ఒకింత అసహనం వ్యక్తం చేశారు.సమీక్షకు హాజరుకాని ఆయా శాఖల జిల్లా అధికారుల నుంచి క్యాడర్ స్ట్రెంత్ వివరాల నివేదికను తెప్పించాలని కలెక్టరేట్ ఏవో నర్సింగరావుకు ఆయన సూచించారు. జోనల్, మల్టీ జోనల్‌ల పరిధిలోకి వచ్చే వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. జీవో నెంబర్ 80 ప్రకారం బదిలీలు, ఆప్షన్ల కు సంబంధించి కౌన్సిలింగ్ ఉంటుందని ఆయన తెలిపారు.ఈ సమీక్షలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి కృష్ణమాచారి, జిల్లా గ్రామీణాఅభివృద్ధి శాఖ అధికారిని రాజేశ్వరి, జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి సుదర్శన్, జిల్లా ఆస్పత్రి ఆర్ఎంవో పావని, అగ్నిమాపక శాఖ జిల్లా అధికారి, మార్కెట్ కమిటీ కార్యదర్శి భారతి, ఎస్ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఆశలను వమ్ము చేయొద్దు

- నీళ్ళు వదిలి అండగా నిలవాలి
- మాజీ జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్

**వనపర్తి, జూలై16 (జనంసాక్షి):**



సమృద్ధిగా నీళ్ళు వదిలితే పంట పొలాలను పండించుకోవచ్చని ఎదురు చూస్తున్న రైతుల ఆశలను కాంగ్రెస్ ప్రభుత్వం వమ్ము చేయొద్దని మాజీ జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్ అన్నారు. మదనాపురం మండలంలోని సరళసాగర్ ప్రాజెక్టులో మంగళవా రం నాడు నీటిని పరిశీలించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. నెల ముందు పంపు హౌజ్ నుండి మోటార్ల ద్వారా సరళ సాగర్ ప్రాజెక్టుకు జలాశయాన్ని నింపుతుండటంతో రైతులు తమ పొలాల సాగు కోసం సన్నద్ధం అవుతున్నారని వెల్లడించారు. నారుమల్లు వేసుకొన్నారు, కానీ నీరు విడుదల అవుతుందా లేదా అని అయోమయంలో ఆలోచనలు చేస్తున్నారని పేర్కొన్నారు. సకాలంలో నీళ్ళు పొలాలకు రాకపోతే చాలా ఇబ్బందులు తలెత్తుతాయని ఆందోళన చెందుతున్నారన్నారు. అలా జరిగితే పెరిగిన నారును ఏం చేయాలో తెలియక సతమతం అవుతున్నట్లు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి రైతుల పంట పొలాలకు నీళ్ళు వదిలి అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాసులు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బిట్లి యాదగిరి, నాయకులు ప్రవీణ్ రెడ్డి, కొత్తపల్లి మాసన్న, రవి, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన పదిమంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలి

### స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కలసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 16(జనంసాక్షి)**



బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను కలిసివినతి పత్రం అందజేశారు. అలాగే నియోజకవర్గంలో ప్రోటోకాల్ పాటించేలా ఆదేశాలు ఇవ్వాలని స్పీకర్ ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నారు.

# అటానమస్‌తో ఉన్నత విద్యకు మహర్దశ

- పాలెం డిగ్రీ కళాశాలలకు అటానమస్ గుర్తింపుతో డిగ్రీ కోర్సులు మౌలిక వసతులు పెరిగే అవకాశం
- విస్తృతమైన నాణ్యమైన విద్యను అందిస్తాం
- ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ విద్యారాణి

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో,జూలై16(జనంసాక్షి):**

నాగర్ కర్నూల్ జిల్లాలోని పాలెం లో నెలకొన్న శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అటానమస్ గుర్తింపు లభించడంతో ఉన్నత విద్య అందించడంతోపాటు డిగ్రీలో కోర్సులు అనేకం అందుబాటులోకి వస్తాయి. ముఖ్యంగా అటానమస్ గుర్తింపు లభించడం వల్ల కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ అధికంగా కేటాయించే అవకాశాలు ఉన్నాయి. పాలెంలో ఉన్నత విద్యాసంస్థలను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందడానికి కృషిచేసిన పాలెం సుబ్బయ్య కల నెరవేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. అటానమస్ గుర్తింపు రావడంతో యు జి సి నుండి అధిక నిధులు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. నాగర్ కర్నూల్ జిల్లాలో మొత్తం 7 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఉండగా పాలెం డిగ్రీ కళాశాలకు అటానమస్ లభించగా 6 కళాశాలలు పాలమూరు యూనివర్సిటీ పరిధిలో పనిచేస్తాయి. అటానమస్ గుర్తింపు రావడంతో కళాశాలలకు పూర్వ వైభవం వచ్చే అవకాశాలు ఉన్నాయని పలువురు ప్రొఫెసర్లు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ రూపంలో నిధులు ఇస్తోంది. ఈ నిధులతో కళాశాల భవన నిర్మాణం తో పాటు ఆధునాతన డిగ్రీ కోర్సులను సైతం ఏర్పాటు చేసే అవకశాలు ఉన్నాయి. బోధన బోధనేతర సిబ్బందిని నియమించుకోవచ్చు. ముఖ్యంగా హాస్టల్ ఏర్పాటు చేస్తే విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయి. కార్పొరేట్ కళాశాలలు విద్యను వ్యాపారీకరణ చేస్తున్న తరుణంలో ఈ కళాశాలకు అటానమస్ గుర్తింపు రావడం సంతోషించదగ్గ పరిణామం. ముఖ్యంగా పాలెం లో ఉన్న శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ను 60 సంవత్సరాల క్రితం అప్పటి నిస్వార్థ నాయకులు పాలెం సుబ్బయ్య ఈ డిగ్రీ కళాశాలలో.ఏర్పాటు చేశారు. అప్పటినుండి అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటూ నేడు అటానమస్ స్థాయికి ఎదిగింది. పాలెం డిగ్రీ కళాశాలలో ప్రస్తుతం 260 మంది విద్యార్థులు ఉన్నారు. బిఎస్సి బి జెడ్ సి కంప్యూటర్ సైన్స్ బిఏ బిఏఎల్ పిజి తెలుగు వంటి గ్రూపులు ఉన్నాయి. ఇక్కడ 17 మంది బోధన సిబ్బంది ఐదుగురు బోధనేతర సిబ్బంది పనిచేస్తున్నారు. అటానమస్ వస్తే డైరీ పౌల్ట్రీ వెటర్నరీ ఫిషరీస్ మైక్రోబయాలజీ పీజీ లో ఇతర కోర్సులు వంటి విద్యా అవకాశాలు వస్తాయి. అధ్యాపకుల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. యూజీసీ గుర్తించిన కళాశాలలకు యూనివర్సిటీ పరిధిలోని విద్యాసంస్థలకు అధిక నిధులు కేటాయించి నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని పలు విద్యాసంఘాలు కోరుతున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అటానమస్ కళాశాలలకు అధిక నిధులు కేటాయించి మెరుగైన వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## అటానమస్ రావడం ఆహ్వానించదగ్గ పరిణామం

### డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్:అసిస్టెంట్ ప్రొఫేసర్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేసి పాలెం డిగ్రీ కళాశాలకు అటానమాస్ కల్పించడం ఆహ్వానించదగ్గ పరిణామం. ముఖ్యంగా ఈ అవకాశంతో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు ఆధునిక డిగ్రీ కోర్సులు అందుబాటులోకి వస్తాయి. అధిక బడ్జెట్ కేటాయించడం వల్ల విద్యాసంస్థల్లో మౌలిక వసతులు సైతం ఏర్పాటు చేయబడతాయి. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సహకారంతో విద్యాసంస్థలలో మెరుగైన సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేయాలని కోరుతున్నాం.

## పాలెం సుబ్బయ కల నెరవేరబోతుంది


### డాక్టర్ ఎస్ విద్యా రాణి : డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పాలెం



శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల కు అటానమస్ రావడం సంతోషకరం. 60 సంవత్సరాల క్రితం పాలెం సుబ్బయ్య ఈ కళాశాలను ఏర్పాటు చేశారు. ఆటానమస్ తో ఆనాటి కల నెరవేరబోతుంది. ఈ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్య నాణ్యమైన విద్య ప్రభుత్వ విద్య అందుతుంది. ఈ ప్రాంత ప్రజలు ఈ కళాశాలలో చేరి నాణ్యమైన విద్య అందుకోవాలని కోరుతున్నాం. ప్రణాళిక ప్రకారం చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు. నిరంతర కృషి వల్లనే అటానమస్ వచ్చింది.

# ‘విత్ యువర్ పర్మిషన్’

(మారిటల్ రేప్‌పై ఆర్టికల్)



ఇదొక మారిటల్ రేప్. అంటే వైవాహిక అత్యాచారం. పడకటింట్లో నాలుగు గోడల మధ్య రహస్యంగా జరిగే అత్యాచారాలను ‘విత్ యువర్ పర్మిషన్’ నవలలో గీతాంజలి బట్టబయలు చేశారు. మహిమ పై కంటే ఎంతో దారుణంగా జరిగిన సంఘటనలతో ఈ నవల సాగుతుంది. ‘మారిటల్ రేప్’ ను వంద దేశాలు నేరంగా పరిగణించాయి. పురుషాధిక్యతను బతికించడానికి కప్పుకున్న గోప్యత, మర్యాద, గౌరవం, అభద్రత ముసుగులను గీతాంజలి ఈ నవలతో చించి అవతలపారేశారు. గీతాంజలి మారిటల్, సైకోతెరపిస్టు. ‘మారిటల్ రేప్’ పై వచ్చిన తొలి నవలగా ‘విత్ యువర్ పర్మిషన్’ నిలిచిపోయింది. “నో.. వాణ్ణి ఒదల్ను. కంప్లైంట్ చేస్తాను. నన్ను పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్ళండి” ఆస్పత్రిలో మెలకువ వచ్చినప్పుడల్లా మహిమ అరుస్తోంది. ఆస్పత్రిలో వారం రోజులు అలా శవంలా పడి ఉంది. ఉభయుల ఇళ్లలో నెలల తరబడి చర్చలు, రాద్ధాంతాలు, ఆరోపణలు, కన్నీళ్ళు.. కొన్ని నిమిషాల్లో ట్యాంక్ బండ్ లో దూకేయాలన్న ఆలోచనలో ఉన్న మహిమకు ‘స్ట్రాంగ్ ఉమన్ ఫైట్స్’ నిర్వాహకురాలు అడ్వొకేట్ వరద పరిచయమవుతుంది. భర్త చేసే లైంగిక అత్యాచారాలు, హింసను ఎదుర్కొంటూ ఎలా బయటపడాలో స్త్రీలు చర్చించుకునే సంస్థ ‘స్ట్రాంగ్ ఉమన్ ఫైట్స్’ ఇక్కడి కొచ్చే అనేక మంది తమ వేదనను వినిపిస్తారు. ఈ నవలలో అనేక ఉప కథలున్నప్పటికీ, నవలంతా మహిమ కేంద్రంగానే తిరుగుతుంది. “ఆరాత్రి ‘నొప్పి ఎక్కువయ్యింది. వద్దు ప్లీజ్.. ప్లీజ్’ అని చెప్పాను. చెంపలు వాయగొట్టేస్తూ, కిందపడేసి కాళ్లతో తన్ని, ఎత్తి మంచంమీద కూలేసి ‘దొంగ లంజా.. భర్తను సుఖపెట్టలేని నీకు ఎలా బుద్ధి చెప్పాలో నాకు తెలుసు’ అంటూ అక్కడే ఉన్న పొడవాటి టార్చిలైట్ ను ఉల్టాచేసి నా వెజైనాలోకి బలవంతంగా దూర్చి, అలాగే గుచ్చుతూ పోయాడు. టార్చిలైట్ తీసేయమని ఏడుస్తూనే అరుస్తున్నా. నా నోటిలోకి బనీను ఉండ చేసి గుచ్చాడు. భయంతో..నొప్పితో స్పృహ తప్పిపోయింది. ఆ మంచం నన్నుసజీవంగా కాల్చేసే సతీసహగమనకాష్టం”” అని ఎగ్నెస్ చెపుతోంది. “పోలీస్ స్టేషన్ కెళ్ళి కంప్లైంట్ ఇచ్చాను. ‘అయినా ఇదేం పనమ్మా ఎగ్మెస్. నీ భర్త మగవాడు. పో.. పోయి నీ భర్తకు కావల్సినట్టు ఆనందపరచు’ అని పాస్టరైన తన భర్తకు భక్తుడైన ఎస్సై నన్ను వెళ్ళగొట్టాడు” అంది ఆవేదనగా.

**వధ్యశాలగా పడకగది**

“తొలి రాత్రి వాడు నన్ను ఎనిమిది సార్లు మృగంలా రేప్ చేశాడు. విపరీతమైన నొప్పితో స్పృహ తప్పిపడిపోయాను. ‘లంజా..మొగుడి కోరిక తీర్చవానే నువ్వు..’ అంటూ చచ్చేట్టు కొట్టాడు. మూత్రం పోసుకుంటానన్నా పోనివ్వడు. ‘నువ్వు అరుస్తుంటేనే నాకు కిక్కొస్తుంది’ అంటాడు. మ్యూచువల్ గ్రౌండ్ మీద విడాకులకు ఒప్పుకున్నాడు” అంది భువన. మృగంలా రేప్ చేశాడని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది కానీ, సృష్టిలో ఏ జంతువూ రేప్ చేయదు ఒక్క మగవాడు తప్ప. రోజూ కలిసే మేతమేస్తున్నా, నడుస్తున్నా, పడుకున్నా, ఆడ జంతువు పైకి మగ జంతువు ఎక్కదు. అది ఎదకొస్తే (సంసిద్ధమైతే) ఆ వాసనబట్టి మగ జంతువు దానిపైకి ఎక్కుతుంది. “మెన్సస్ లో ఉన్నా, గర్భం ధరించినా, ప్రసవం అయినా, పచ్చి బాలింతైనా అతనికి అవసరం లేదు. తొడపాశంపెడతాడు. రొమ్ముల మీద కొరుకుతాడు. పసిబిడ్డలు తాగాల్సిన పాలను తాగేస్తాడు.” అంది అనుపమ. రక్తసిక్తమైన బట్టలతో పోలీస్ స్టేషన్ కెళితే ‘భర్తతో రాజీ పడమ్మా ఇద్దరు పిల్లలున్నారు’ అని ఆడ పోలీసు కూడా ఇలా ఎందుకు మాట్లాడుతుంది?” అన్నది అనుపమ సందేహం.

**‘గే’ లు, లెస్బియన్లు**

‘స్ట్రాంగ్ ఉమన్ ఫైట్స్’ నిర్వహకురాలు వరద తండ్రి రిటైర్డ్ జిల్లా జడ్జి. హక్కుల పైన చాలా పుస్తకాలు రాశాడు. నాన్న వల్ల వరదకు అభ్యుదయ సాహిత్యం అలవాటయ్యింది. లా చదివాక తన స్నేహితురాలి అన్న సుధాకర్ ను ప్రేమించింది. ఇద్దరూ పెళ్లి చేసుకున్నారు. ఒక సారి వరద ఊరి నుంచి ముందుగానే తిరిగొచ్చి తలుపు తీసే సరికి మంచం మీద సుధాకర్ తన సహ అడ్వొకేట్ వరుణ్ తో కలిసి నగ్నంగా ఉన్నారు. వరుణ్ సుధాకర్ వెనుక నుంచి సెక్స్ చేస్తున్నాడు. ‘స్టాప్ ఇట్’ పెను కేక వేసింది వరద. ‘నేను వరుణ్ లేకుండా బతకలేను. యుకెన్ బికమ్ మదర్ విత్ మి’ అన్నాడు సుధాకర్. అతని చెంప చెళ్ళు మనిపించింది. వరదకు ‘గే’ల మీద గౌరవం ఉంది. కానీ సుధాకర్ తన స్వార్ధం కోసం వరదను ఇలా మోసం చేశాడు. ప్యాంట్ షర్ట్ వేసుకున్న అమ్మాయి విభాత్ , వరద కలిసి జీవిస్తున్నారు. విభాత్ తండ్రి తన భార్యను హింసించడమే కాదు, కూతుర్లపైన కూడా అత్యాచారానికి పాల్పడేవాడు. వరదకు పురుషులపైన విశ్వాసం పోయింది. పురుషుడు అన్నా, అతని దేహం అన్నా విభాత్ కు అసహ్యం, భయం. ‘నేను స్త్రీనే ప్రేమించగలను, పురుషుణ్ణి ప్రేమించలేను.’ అనుకుంది. ఎలాగూ ‘లెస్బియన్ ‘ అన్న ముద్రపడిపోయింది.

**కళ్లలో నిప్పును దాచుకున్న కొలిమి**

“నిన్ను పువ్వుల్లో పెట్టి చూస్తాడు. ఒళ్లంతా నగలే ఉంటాయి. కార్లలో తిరుగుతావు. బావ శానా మంచోడు” అంది అత్త పద్నాలుగేళ్ళ పావనితో. అమ్మను కాళ్లు చేతులు కట్టేసి చీకటి గదిలో బంధించి, పావనికంటే పన్నెండేళ్ల పెద్దవాడినిచ్చి బలవంతంగా పెళ్ళి చేశారు. అమ్మకి ఒళ్లంతా నెత్తుటి గాయాలే. పావని ఎన్ని సార్లు, ఎలా తప్పించుకున్నా ఒక సారి తప్పలేదు. “మా ఆడపడుచు నా తలవైపు నిలబడి రెండు చేతులూ విరిచి పట్టుకుంది. మా అత్త నా కాళ్లు పట్టుకుని ‘పనికానియ్ రా అరుణ్ ‘ అంది. నోట్లో బట్టలు కుక్కి జంతువులా పడ్డాడు. బాధతో లుంగలు చుట్టుకుపోయా. బెడ్ షీట్, లంగా అంతా రక్తంతో తడిసిపోయింది. చచ్చిపోతానేమోనని ఆస్పత్రికి తీసుకెళ్ళారు. ముఖమంతా గోళ్ల రక్కులు, కమిలిన గుర్తులు, మచ్చలు, కనురెప్పలపైనా, పెదాలు, చెవులు, చంకలు, గడ్డం పైనా పళ్ల, గోళ్ల రక్కులు. కిందపెదవి చిట్లి గెడ్డం దగ్గర రక్తం గడ్డకట్టింది. “చేతులు, మెడ, పొట్ట, తొడలపైనా ఆ కొరుకుళ్ల గాయాలేంటమ్మా..నీ మీద ఎలుగ్గొడ్డా దాడి చేసింది..” అంటూ అమ్మ ఏడ్చేసింది. ఎర్రబడ్డ కళ్ళతో అమ్మ నిప్పుని దాచుకున్న కొలిమిలా కనిపించింది. నాకు వైద్యం చేసిన డాక్టర ముక్తా మా అత్తని, మామని, మొగుడిని, ఆడపడుచుని అరెస్టు చేయించింది. అమ్మ నాకు రోల్ మోడల్. నన్ను లా చదివించింది.” అంటూ పావని తన విషాధ గాథను వినిపించింది. ప్రతి గైనకాలజిస్టు సోషల్ యాక్టివిస్ట్ అయితే స్త్రీలకు ఎంత మేలుజరుగుతుంది. ‘స్ట్రాంగ్ ఉమన్ ఫైట్స్’ లో వినిపించే వన్నీ ఇలాంటి విషాధ గాధలే! మహిమ అమ్మమ్మ కూడా తన దాంపత్య జీవితం గురించి కౌన్సెలింగ్ సెంటర్లో వివరించడం అందరినీ ఆశ్చర్యపరిచింది. అమ్మమ్మ చెప్పిందంతా రాస్తే అదొక గొప్ప కథైపోతుంది. ఒకటా, రెండా, ఎన్ని వింతలు, విషాదాలు! “మహీ నీతో ఉంటే చాలు నేను కళ్లు మూసుకుని నీ చేయి పట్టుకుని నడిచేస్తాను.” అన్న బిపిన్ కా నేను ద్రోహం చేసింది! బి పిన్..నువ్వే జ్ఞాపకం వస్తున్నావెందుకు? నా గాయం మాన్పే మందువా నువ్వు! ఎందుకు మరి?’ ఓడిపోయాను. నిన్ను ఓడించాను. నిన్ను కలవను. నవ్వుకూడా నన్ను కలవవద్దు’ అనుకుని విడిపోయాం.” కులం వల్ల చెల్లి పెళ్లి కోసం, నాన్న కోసం బిపిన్ ను ఒదిలేసింది మహిమ. మహిమ చెల్లెలు యామినికి పెళ్ళి కావాలి. అలాగే చరణ్ చెల్లెలు శరణ్యక్కూడా పెళ్లి కావాలి. మహిమ మొగుణ్ణి ఒదిలేసి పుట్టింట్లో ఉంటే ఇవి ఎలా జరుగుతాయి? చరణ్ కుటుంబం నుంచి బెదిరింపులు, బ్లాక్ మెయిల్ ఫోన్ లు, రాయబారాలు. “నీకు ఇష్టం లేకపోతే వెళ్ల కే మహి” అంది అమ్మమ్మ. “తను వస్తుంది కానీ, చరణ్ తనను ముట్టుకోకూడదు. తన కిష్టం లేకపోతే, అతను హద్దు మీరితే మరుక్షణం వెళ్లిపోతుంది. అని రాసిన కాగితాల మీద సంతకాలు తీసుకుని మహిమను అత్తవారింటికి పంపారు. “నేనిలాగే కాగితాల మీద షరతులతో వెళ్లి కాపురం చేశాను. మీ తాతను భయపెట్టాను తరువాత కాపురం చేయగలిగాను” అంది మహిమ అమ్మమ్మ. మహిమకు భరోసా ఇస్తోంది అమ్మ కాదు, బామ్మ కాదు, అమ్మమ్మే. ఆమె మహిమకు రోల్ మోడల్. మహిమ పుట్టింటి వాళ్లతో మంచి వాడిగా చరణ్ నటిస్తున్నాడు. “నా ప్రమేయం లేకుండా, నాకు చెప్పకుండా శోభనం ఏర్పాట్లా? నా కొడుకుతో నువ్వు మరో సారి రేప్ చేయించుకోవాలి అనేగా దీనర్థం ?” అత్తను చూసి అనుకుంటున్న మహిమకు ఒళ్లుమండి పోతోంది. వాలైంటైన్స్ డే వచ్చింది. చరణ్ మహిమను డిన్నర్ టేబుల్ దగ్గరకు తీసుకెళ్ళాడు. “ప్లీజ్ హావ్ ఇట్” అంటూ జేబులోని ఉంగరం తీసుకుని మహిమ చేతిని లాక్కుని తొడిగేసి, మోకాళ్ల మీద కూర్చుని గులాబీ ఇస్తూ, “ఐలవ్ యూ” అంటూ నోట్లో స్వీట్ కుక్కబోయాడు. “యూ బిచ్” అని తిట్టిన నోటితోనేనా “ఐలవ్ యూ” అని చెపుతున్నాడు! ఎనిమిది నెల్ల క్రితం ఇదే ముఖంతో ఎంత క్రూరత్వం! ఉంగరాన్ని తీసి విసిరి కొట్టింది. అయినా నాలుగు రోజులు బాగానే ఉన్నాడు. నడుంమీద చెయ్యి వేశాడు. “నీ లిమిట్ లో నువ్వు ఉండు. నవ్వు నన్ను ముట్టుకోవడం నాకు ఇష్టం ఉందా లేదా కనుక్కోవా..? నేను నో అంటే నో అంతే” అంది మహిమ. స్టూలును కాలితో తంతూ “ఛీ నా బతుకు” అంటూ వెళ్ళిపోయాడు చరణ్. తాగి వస్తాడు. ఇక మనిషిగా ఉండడు. చాలా చిరాగ్గా ఉంది. ఇతను మారడు. చరణ్ మహిమలకు విడాకులు మంజూరయ్యాయి. వరద ‘స్ట్రాంగ్ ఉమెన్ ఫైట్’ సెంటర్లో మహిమ పుట్టిన రోజును రహస్యంగా ఏర్పాటు చేసింది. అక్కడ అమ్మమ్మ, నాన్న, యామిని, కిరణ్, వర్ష ఉండడం చూసి మహిమ ఆశ్చర్చపోయింది. కేక్ కట్ చేశారు. పోస్ట్ ట్రామాటిక్ స్ట్రెస్ డిసార్డర్(బాధాకరమైన అసహజత) నుంచి మహిమ బైటపడింది. చాలా రోజుల తరువాత మహిమ సంతోషంగా ఉంది. ‘ఎక్కడ మనసు నిర్భయంగా ఉంటుందో’ అన్న రవీంద్రుడి కవితను మహిమ చదువుతుంది. “మర్చిపో.. పెళ్లి చేసుకో అంటూ ఏమేమో చెప్తావుకానీ, వెన్నెలను చందమామ మర్చిపోతుందా” అంటూ కలకత్తాలో ఉన్న బిపిన్ చంద్ర మహిమకు ఉత్తరం రాస్తాడు. కలకత్తా లిటరరీ ఫెస్టివల్ కు తప్పకుండా రావాలంటాడు. “కాలపు ఏ చివరి అంచు నుంచి నువ్వు నా కోసం వస్తున్నావో నాకు తెలియదు” అంటూ కవిత తో ముగిస్తాడు. బిపిన్ చంద్ర దగ్గరకు ప్రయాణం చేస్తుంటే సంతోషమో, ఉద్వేగమో తెలీని ఒక అనుభూతికి లోనవుతుంది మహిమ. మహిమ ముందు నిలుచుని తన ‘విత్ యువర్ పర్మిషన్’ అంటాడు నవ్వుతూ. ,” దేనికి “ అంటుంది మహిమ.” ఐ వాంట్ కిస్ యు” అ న్నాడు. “ఎస్ యు కేన్ కిస్ మీ” అన్నది మహిమ. “నా భర్త నుంచి విడిపోయాక నేను చాలా స్వేచ్ఛను అనుభవించాను. నేను దేనికీ బాధ పడాల్సిన అవసరం అనిపించలేదు. ప్రశాంతంగా రాసుకోగలుగుతున్నాను.” అని కలకత్తాలో ఉన్న మహాశ్వేతాదేవి మ్యూజియంలోని డాక్యుమెంటరీలో మహాశ్వేతాదేవి చాలా గంభీరంగా చెపుతోంది. ఇద్దరూ కలకత్తా అంతా తిరుగుతారు. “పెళ్లి తరువాత భర్త చేసే ‘మారిటల్ రేప్ ‘ ని భారత దేశంలో ఏ చట్టాలు నేరంగా పరిగణించవు. ఇదొక క్రూరమైన నేరం. పెళ్లి అయ్యాక భర్త భార్యను రేప్ చేయడం నేరం కాదని ఛత్తీస్ ఘడ్ కోర్టు చెపుతోంది. కేరళ హైకోర్టు మాత్రం ఇది నేరమే అంటోంది. శృంగారం దంపతుల ఇద్దరి మధ్య ఒక సాన్నిహిత్యం, ప్రేమకు సంబంధించిన విషయం అని తీర్పు ఇచ్చింది.” అంటుంది మహిమ. “రేప్ ఎవరు చేసినా రేప్ కిందకే వస్తుంది. భార్యపై భర్త బలవంతంగా అత్యాచారం చేసినా అదిరేప్ కిందకే వస్తుంది” అంటూ కర్ణాటక హైకోర్టు ఇచ్చిన తీర్పును కూడా మహిమ గుర్తు చేస్తుంది. మహిమ, బిపిన్ చంద్ర మధ్యా పూర్వపు సాన్నిహిత్యం ఏర్పడుతుంది. ‘విత్ యువర్ పర్మిషన్’ లో స్త్రీల వైవాహిక లైంగిక హింసనే కాదు, గుండెలను పిండేసే మహిళలకు జరిగే ఖత్నాల గురించి, ట్రాన్స్ జెండర్ల గురించి, లెస్బియన్ల గురించి, ‘గే’ ల గురించి సజీవ పాత్రలతో, సందర్భోచితమైన సంభాషణలతో చర్చించిన గొప్ప నవల. ఈ నవల రాయడం గీతాంజలి సాహసమే.



హుజురాబాద్ పట్టణ నడిబొడ్డున భారీ అగ్ని ప్రమాదం

అర్ధరాత్రి చోటుచేసుకున్న ఘటన

# అర్ధరాత్రి అగ్నికీలలు

25 దుకాణాలు దగ్ధం, భారీగా ఆస్తి నష్టం

ఓ వైపు వర్షం... మరో వైపు చెలరేగిన మంటలు ● ఆందోళనలో చిరు వ్యాపారులు

అగ్ని ప్రమాద బాధితులకు అండగా ఉంటాం : పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్యే

బాధితులందరికి న్యాయం చేస్తాం : నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ వొడితల ప్రణవ్

**హుజురాబాద్, జులై 16 (జనంసాక్షి):** హుజురాబాద్ నడిబొడ్డున పాపారావు బొందలోని చిరు (పండ్ల) వ్యాపారుల దుకాణాల సముదాయంలో సోమ వారం అర్ధరాత్రి 11.30 గంటల సమయంలో ఒక్కసా రిగా మంటలు చెలరేగి భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఓ వైపు వర్షం పడుతుండగానే మరో వైపు మంటలు చెలరేగాయి. అయితే ఈ ప్రమాదం విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో జరిగిందా... ఎవరైనా కావాలని చేశా రా... ప్రమాదవశాత్తు జరిగిందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒక్కసారిగా మంటలు చెలరె గగా వరుసగా ఉన్న సుమారు 25 నుంచి 30 పండ్లు, మో టర్ బైండింగ్, ఇతర దుకాణాలు దగ్ధమై ఆస్తినష్టం వాటి ల్లింది. అగ్ని ప్రమాద విషయం తెలుసుకున్న ఫైర్ సిబ్బం ది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మం టలు అర్పారు. కొంత మంది యువకులు మంటలు అర్పేందుకు సహాయపడ్డారు. అగ్ని ప్రమాద సమయం లో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం జరగలేదు. వ్యా పారులు తమ దుకాణాల వద్దకు వచ్చి కన్నీరు పెడుతూ తీవ్ర ఆందోలనకు గురయ్యారు. మంగళవారం ఆర్డివో రమేష్ బాబు, తహాశీల్దార్ విజయ్ కు మార్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, అధికారులు ప్రమాద స్థలాన్ని పరిశీలించారు వివరాలను సేకరిం చారు. పోలీసులు ప్రమాదంపై విచారణ జరుపుతున్నట్లు తెలిపారు.

**అగ్ని ప్రమాద బాధితులకు అండగా ఉంటాం**

**- పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్యే**

అగ్ని ప్రమాదం జరగడం చాలా దురదృష్టకరమని, బాధితులకు అండగా ఉంటానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన ఆయన ప్రమాద వివరాలను అడిగి తెలుసుకొని బాధితులకు దైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లా డుతూ...బాధితులు అధైర్య పడొద్దని సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పూర్తిస్థాయిలో ఆదుకుంటామన్నారు. అగ్ని ప్రమాదంలో కాలిపోయిన ఆస్తి విలువను అంచనా వేయాల్సిందిగా అధికారులను సూచించారు. సాధ్యమైనంత త్వరగా చిరు వ్యాపారుల సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. చిరు వ్యాపారుల దుకాణాలను పునర్ నిర్మాణానికి తన వంతుగా వ్యక్తిగతంగా ఒక్కో బాధితునికి రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందజేస్తానని తెలిపారు. మూడు రోజు ల్లోపు ప్రభుత్వం చొరవ తీసుకొని ఒక్కో బాధితునికి రూ. లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేయాలని కోరా రు. కాగా ఓ షాపు నిర్వాహకురాలు ఆందోళనతో స్పృ హ తప్పి పడిపోయి ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పరామర్శించారు. అధైర్యపడవద్దని తప్పక అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట మాజీ ఎస్పీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, కౌన్సిలర్లు ప్రతాప తిరుమల్ రెడ్డి, మొలుగు సృజన పూర్ణ చందర్, శ్రీనివాస్, లావణ్య, పలువురు నాయకులు ఉన్నారు.

**బాధితులందరికి న్యాయం చేస్తాం**

**- వొడితల ప్రణవ్, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ**

ఘటన చాలా బాధాకరమని, ప్రమాదంలో నష్టపోయిన బాధితులందరికీ న్యాయం చేస్తామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ హామీ ఇచ్చా రు. ప్రమాద విషయాన్ని తెలుసుకున్న వొడితల ప్రణవ్ ఉదయన్నే సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. బాధితులను పరామర్శించారు. తమ జీవనాధారమైన షాపులను అగ్ని ప్రమాదంలో కోల్పోయామంటూ బాధితులు కన్నీరుతో తమ ఆవేదనను వ్యక్తం చేశారు. వొడితల ప్రణవ్ నేనున్నా అని ధైర్యం చెప్పి ఓదార్చారు. అగ్ని ప్రమాదానికి సంబంధించిన కారణాలను చిరు వ్యాపారస్తులతో, అధికారులతో మాట్లాడి బాధితులకు న్యాయం జరిగేలా మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వం దృష్టికి హామీ ఇచ్చారు. అధికారులు నష్టాన్ని అంచనా వేసి నివేదిక ఇవ్వాలని, ప్రభుత్వం నుంచి నష్ట పరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. బాధితులు ఎలాంటి ఆందోళన చెందవద్దని ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ఆయన వెంట పార్టీ నాయకులు వడ్లూరి విజయ్ కుమార్, కాజీపేట శ్రీనివాస్, సొల్లు బాబు, యేముల పుష్పలత, తాళ్ళపెల్లి రమేష్, ఉప్పు శ్రీనివాస్, ఖాలీదాస్సేన్, బాబు తదితరులున్నారు.







## నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్..



**గోదావరిఖని, జనంసాక్షి** :ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాన్ని దుష్టిలో ఉంచుకొని పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గంలోని పలు లోత ట్టు ప్రాంతాల ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని.. అధికారు లందరూ ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తుండాలని, వర్షపు నీరు నిలవకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికా రులను ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ ఆదేశించారు.

## ఉపాధ్యాయుల కొరత తీర్చండి

**ఏబీవీపీ హాస్టల్స్ రాష్ట్ర కన్వీనర్ రంజిత్ కుమార్.**

సిరిసిల్ల టౌన్ జూలై 16 (జనం సాక్షి) జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత సమస్య తీర్చాలని ఏబీవీపీ హాస్టల్స్ రాష్ట్ర కన్వీనర్ మారవేని రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. సిరిసిల్లలోని ఏబీవీపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల సంఖ్యకు అనుకూ లంగా ఉపాధ్యాయులను నియమించాలని లేనిపక్షంలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేని వైనం ఎన్నిసార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయుల కొరత తీర్చాలని కోరారు. కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ లో పెల్లి రాజు, ఎలగందుల శ్రీనివాస్, కాసారపు నితిన్, తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధిని అడ్డుకుంటే సహించేది లేదు

● ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్‌కు సహకరించాలి..

● ఆటో యూనియన్ నాయకులు..



గోదావరిఖని, జనంసాక్షి :రామగుండం కార్పొరేషన్ ఆటో యూనియన్ కార్యాలయంలో అన్ని అడ్డాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, డ్రైవర్స్ ఓనర్స్ మంగళవారం హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధిని అడ్డుకుంటే సహిం చేది లేదని, లక్ష్మీనగర్ ప్రాంతానికి అభివృద్ధికి ముందడుగువేసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్‌కు సహకరించాలని అన్ని ఆటో యూనియన్ నాయకులు తెలిపారు. గోదావరిఖని లక్ష్మీనగర్ ప్రాంతం అభివృద్ధి చెందితే వ్యాపారం పెరుగుతుందన్నారు.ఇతర ప్రాంతాల నుంచి షాపింగ్ చేయడానికి వచ్చే అవకాశం ఉంటదని పేర్కొన్నారు.అభివృద్ధి బాటలో భాగంగా రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగ్, షాపింగ్‌మాల్, అభివృద్ధి కార్యక్రమానికి సహకరిం చాలన్నారు.ఈ అభివృద్ధిలో భాగంగా సంపూర్ణ మద్దతు తెలపడం జరుగుతుందన్నారు. ‘ఖని’ ప్రధాన చౌరస్తాలో అభివృద్ధి కార్యక్ర మాలు జరుగుతుంటే..రాజకీయ భవిష్యత్తు ఉండదనే ఒక కుంచి త స్వభావం గల అవకాశవాద, రాజకీయ స్వభావం గల నాయ కులు తెలుసుకోవాల్సిన అవసరముందని పేర్కొన్నారు. పునర్వి భజనలో భాగంగా రామగుండం నియోజకవర్గం ఏర్పడిన నాటినుండి ప్రజా ప్రతినిధిగా ఎన్నికైన ఏ ఒక్క నాయకుడు గోదావరిఖని కోసం పట్టించుకున్న పాపాన పోలేదని, కేవలం వ్యక్తిగత ఆస్తులు సంపాదించుకోవడమే తప్పా..స్థానిక పరిశ్రమల్లో కాంట్రాక్టులు పొందడమే, రాజకీయంగా ఎదగడానికి ఎన్నో జిమ్మిక్కులు చేసారే తప్ప..ఊరి బాగు కోసం ఏమైనా చేశారా అనేది మాత్రం శూన్యమని పేర్కొన్నారు.జిల్లా కావడానికి అన్ని రకాల సౌకర్యాలు ఉన్న ఊరిని బొందల గడ్డగా చేసిన ఘనత గత ప్రభుత్వ నాయకులది,మాజీ ప్రజా ప్రతినిధులదన్నారు.గడిచిన 30 ఏళ్ల నుండి తన శక్తికి మించి ఎన్నో కార్యక్రమాలు చేసుకుంటూ ప్రజల సంక్షేమం కోసం పరితపిస్తున్న ప్రస్తుత రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పోరాటాన్ని ప్రజలు గుర్తుంచుకొని గత అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించారు.ఇంతటి ఘనవిజయం అందించిన ప్రజల కోసం ఊరి భవిష్యత్తు కోసం అన్ని వర్గాల ప్రజలు పార్టీలకతీతంగా అభివృద్ధి కోరుకునే నాయకులు, మేధావుల అభిప్రాయం మేరకు రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ లక్ష్మీనగర్లో ఉన్న ఏకైక ప్రధాన వ్యాపార కేంద్రాన్ని విస్తరించడానికి తీసుకున్న నిర్ణయం వల్ల వ్యాపారస్తులు, ప్రజలందరూ హర్షిస్తున్నారని తెలిపారు.ఈ విధమైన అభివృద్ధి జరిగితే రాజకీయ భవిష్యత్తు ఉండదనే ఆలోచనతో కొంత మంది బీఆర్ఎస్ నాయకులు అబద్ధపు ప్రచారాలతో సింగరేణి కార్మికుల కుటుంబాలను తప్పుదోవ పట్టిస్తూ వారి పబ్బం గడుపుకుంటున్నారని పేర్కొన్నారు. కానీ వారి కుట్రలను నమ్మేస్థితిలో కార్మిక కుటుంబాలు లేవని అందరికీ తెలిసిన బహిరంగ రహస్యమని పేర్కొన్నారు.కాంప్లెక్స్ డిమార్ట్‌లు, పెద్ద షాపింగ్ మాల్స్ ఏవి వద్దా అభివృద్ధిలో భాగంగా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగుతుందన్నారు.అలాగే ఆటో డ్రైవర్స్ కూడా ఉపాధి దొరుకుతుందన్నారు.

## 21న అఖిలపక్ష సమావేశం..

చెందిన ఫ్లోర్ లీడర్లు ఈ భేటీకి హాజరైనట్లయితే.. ప్రతిపక్ష నేతగా కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ హాజరుకావడం ఇదే తొలిసారి కానుంది. అయితే, ఈ సమావేశానికి తృణమూల్ కాంగ్రెస్ గైర్హాజర య్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. 21న ఆ పార్టీ అమరవీరుల దినోత్సవంగా పాటిస్తున్నందున తమ ప్రతినిధులు ఈ భేటీకి హాజరుకావడం లేదని టీఎంసీ వర్గాలు చెబుతున్నాయి. ఇటీవల కొత్తగా ఏర్పాటైన 18వ లోక్‌సభ తొలి సమావేశాలు జూన్ 24 నుంచి దాదాపు వారం రోజుల పాటు కొనసాగిన విషయం తెలిసిందే. ఈ సమావేశాల్లో ఉభయసభల్లోనూ అధికార, విపక్షాల మధ్య వాడీవేడీగా వాదనలు కొనసాగాయి.

## లారీ లోడింగ్..అన్‌లోడింగ్ సర్వసభ్య సమావేశం..



**గోదావరిఖని, జనంసాక్షి** :సింగరేణి కోల్ లారీ లోడింగ్..అన్‌లోడింగ్ హమాలీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాకూషావాలి, గోదావరిఖని డివిజన్ అధ్యక్షుడు గురజాల మధు, ప్రధాన కార్యదర్శి గండు తిరుపతి యాదవ్, భూపాలపల్లి అధ్యక్షుడు బౌద్ధ విజయకుమార్,మణుగూరు అధ్యక్షుడు రాజబాబు, రామకృష్ణాపూర్ ఉపాధ్యక్షుడు,ఇల్లందు యూనియన్ నాయకులు, భూపాల్‌పల్లి ప్రధాన కార్యదర్శి, కోశా ధికారి, కార్యవర్గ సభ్యుల రాష్ట్ర సర్వసభ సమావేశాన్ని గోదావరిఖనిలో మంగళవారం నిర్వహించారు.ఈ సమావేశంలో ఇతర డివిజన్ కోల్ నుంచి ప్రతిని ధులుగా హాజరయ్యారు.సమావేశంలో గోదావరిఖని డివిజన్ నాయకులు ఒప్పు కుమార్, దప్పు మల్లేష్, పుట్ట శరత్, రమేష్, దొడ్ల రవిచంద్ర, సంపత్, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు..

- ఏసీపీ (ట్రాఫిక్) జాన్‌నర్సింహులు..

**గోదావరిఖని, జనంసాక్షి :** స్థానిక బస్టాండ్ చౌరస్తాలో ఏసీపీ (ట్రాఫిక్) జాన్‌నర్సిం హులు, ట్రాఫిక్ సిఐ రాజేంద్రప్రసాద్, సిబ్బంది ట్రాఫిక్ నియంత్రణ..ట్రాఫిక్ జామ్ కాకుండా చేపట్టేచర్యలు మంగళవారం పరిశీలించారు. రెగ్యులర్ కానిస్టేబుల్, మరో కానిస్టేబుల్‌ను అదనంగా నియమించాలని ఏసీపీ తెలిపారు.ఈ సందర్భంగా బస్టాండ్ అడ్డా ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు.ఆటోలను సక్రమ పద్ధతిలో పెట్టుకోవాలని ఏసీపీ సూచించారు.అందరు యూనిఫామ్ ధరించాలని తెలిపారు.పట్టణ ప్రజలకు పోలీస్ విజ్ఞప్తి టిఫిన్ సెంటర్..చాయ్‌కు..ఇతరత్రా సామాగ్రి కోసం వచ్చిన వారి వాహనాలను సక్రమ పద్ధతిలో పార్కు చేసుకోవాలని ఏసీపీ కోరారు.సక్రమ పద్ధతిలో పార్కు చేసుకున్నట్టయితే ఫోటోలు తీసి ఫైన్లు వేయడం జరుగదన్నారు.లేనట్టయితే ఫైన్లు పడుతాయని..తద్వారా ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఏసీపీ జాన్‌నర్సింహులు తెలిపారు.



## ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నా స్పందించలేదేం?

**అధికారుల నిర్లక్ష్యవైఖరిపై మండిపడ్డ మంత్రి శ్రీధర్‌బాబు**

**తక్షణం భూకబ్జాలపై దృష్టి పెట్టాలని ఆదేశం**

హెచ్ఎండీఏ కమిషనర్లకు రాసిన లేఖలో పేర్కొన్నారు.ఖానామెట్ రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 41/14లోని 252.24 ఎకరాల భూమి ఉండగా 2008లో అప్పటి ప్రభుత్వం 180.13 ఎకరాలను హెచ్ఎండీఏకు కేటాయించింది. అందులో నుంచి 75 ఎకరాలను పారిశ్రామిక మౌలిక వసతుల అభివృద్ధి సంస్థకు హెచ్ఎండీఏ బదిలీ చేసింది. హుడా ఆధీనంలోని 105.13 ఎకరాలు, టీజీఐఐసీ యాజమాన్యం ఆధీనంలోని 75 ఎకరాల్లో అత్యధిక భాగం కబ్జాదారుల ఆధీనంలోకి వెళ్లిందని శ్రీధర్‌బాబు తెలిపారు. శేరిలింగంపల్లి మండలం మియాపూర్ గ్రామంలోని 100, 101 సర్వే నంబర్లలోని 100 ఎకరాల భూమిపై కబ్జా యత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజావసరాలకు ఉపయోగపడాల్సిన విలువైన ప్రభుత్వ భూములను కాపాడేందుకు ఉన్నతాధికారులు ప్రణాళిక రూపొందించి తక్షణం రంగంలోకి దిగాలని సూచించారు. నిర్దిష్ట కాలవ్యవధిలో సమీక్షలు నిర్వహించి క్షేత్ర స్థాయి సిబ్బందికి బాధ్యతను నిర్దేశించాలని చెప్పారు. ఆక్రమణల సమాచారం ఉన్నా నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
17 జులై 2024
తెలంగాణ

# బిజెపి లక్ష్యం భారత రాజ్యాంగాన్ని మార్చటం

- బిజెపిని ఓడించడమే సిపిఎం ప్రధాన లక్ష్యం
- రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ఆశించిన స్థాయిలో లేదు
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం




**మధిర ఆర్సి, జులై 16 (జనంసాక్షి):**
ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికలలో బిజెపి అత్యధిక ఎంపీ స్థానాలు గెలిస్తే భారత రాజ్యాంగాన్ని మార్చటమే లక్ష్యంగా పెట్టుకుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు. మధిర మండల పరిధిలోని దెందుకూరు గ్రామంలోనే శ్రీరస్తు ఫంక్షన్ హాలు నందు సిపిఎం జిల్లాస్థాయి ప్లీనం సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుగ్గవీటి సరళ, బుక్య వీరభద్రం, పొన్నం వెంకటేశ్వం రావు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ముఖ్యఅతిథిగా తమ్మినేని వీరభద్రం పాల్గొని మాట్లాడారు. దేశంలో, తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని ఓడించడమే సిపిఎం ప్రధాన లక్ష్యం అన్నారు. బిజెపికి వ్యతిరేకంగా సాంస్కృతిక, సామాజిక రంగంలో కూడా క్షేత్రస్థాయిలో పోరాటాలు నిర్వహించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలన ఆశించిన స్థాయిలో లేదన్నారు. పార్లమెంటు ఎన్నికలలో గతం కంటే కాంగ్రెస్ బలం పెరిగిందన్నారు. బిజెపి 370 ఎంపీ స్థానాలు లక్ష్యంతో బరిలోకి దిగిందని కానీ ఓడిపోయిందన్నారు. ఒక రకంగా బిజెపి పై ఇండియా కూటమి విజయం సాధించింద న్నారు. కేంద్రంలో బిజెపి బలం తగ్గినా పరిపాలనలో ఏమాత్రం తేడా ఉండదు అన్నారు. బిజెపి లౌకిక తత్వాన్ని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని విమర్శించారు. తెలంగాణలో ఓ మార్పు వచ్చిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్, బిజెపిల మధ్య ఘర్షణ గా మారిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంటు ఎన్నికలలో బీఆర్ఎస్ బలం భారీగా తగ్గిపోయిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో భవిష్యత్తులో బిజెపి మతోన్మాద ప్రమాదం పొంచి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని పెరగకుండా చేయటమే సిపిఎం రాష్ట్ర కమిటీ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మతతత్వాన్ని రెచ్చగొట్టడం బిజెపికి తేలికగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కమ్యూనిస్టుల బలం పెరగవలసి ఉందన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిలో గల ప్రాంతీయ పార్టీలు ఓడిపోగా ఇండియా కూటమిలో గల ప్రాంతీయ పార్టీల బలం పెరిగిందన్నారు. గతంలో బిజెపి ఉత్తర భారతదేశంలో బలంగా ఉండేదని కానీ ఇటీవల జరిగిన ఎన్నికలలో బాగా బలహీన పడిందని కానీ దక్షిణాది రాష్ట్రాలలో బలం పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల రెండు లక్షల రుణమాఫీలో కాంగ్రెస్ ప్రభుత్వం కొర్రీలు పెడుతుందని విమర్శించారు. ఎటువంటి షరతులు లేకుండా రుణమాఫీ వర్తింపచేయాలని ఆయన డిమాండ్ చేశారు. రెండు లక్షల కంటే ఎక్కువ రుణం ఉన్న రైతులు ముందుగా ఎక్కువగా ఉన్న రుణాన్ని చెల్లించిన తర్వాత ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ చేస్తుందని చెప్పటం రైతులను మోసం చేయడమే అన్నారు. రుణమాఫీలో కౌలు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నష్టం కలిగిస్తుందని విమర్శించారు.అన్ని అన్ని వర్గాల ప్రజల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తే మాత్రం సిపిఎం వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. భవిష్యత్తులో పోరాటాలు ఉధృతం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. అందుకు అనుగుణంగా సిపిఎం శ్రేణులు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో ప్రజలను అంటిపెట్టుకొని పోరాటాల నిర్వహించాలన్నారు. బిజెపి అనుసరిస్తున్న మతోన్మాద రాజకీయాలు ప్రజలకు నష్టదాయకమన్నారు. రాష్ట్రంలో ప్రజాతంత్ర సంఘటనను నిర్మించవలసిన అవసరం ఉందన్నారు. ముందుగా వామపక్షాల ప్రజా సంఘాల ఐక్యవేదిక నిర్మించాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ బలం తగ్గటంతో బిజెపి బలం పెరిగిందన్నారు. ఇది తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎంతో ప్రమాదకరమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్, అక్టోబర్ నెలలో జరిగే అవకాశం ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిపిఎం నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా రాజకీయ విశ్వాసం కలిగిన సిపిఎం అభ్యర్థులను పోటీలోకి దింపాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, చింతలచెరువు కోటేశ్వరరావు, మాచర్ల భారతి, బొంతు రాంబాబు, యనమదల విక్రమ్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, జిల్లా ఫ్రాక్షన్ కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు, పూర్తి కాలం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### వన మహోత్సవాన్ని దిగ్విజయం చేయండి

# మొక్కలు నాటి సంరక్షించాలి

**కుందూరు రఘువీర్ రెడ్డి నల్లగొండ పార్లమెంట్ సభ్యులు**

**దేవరకొండ జులై 16 జనంసాక్షి:**
దేవరకొండ పట్టణంలోని జూనియర్ బాలుర కళాశాల ఆవరణంలో మున్సిపల్ సిబ్బంది ఏర్పాటు చేసిన హరిత వన మహోత్సవ కార్యక్రమంలో ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి మరియు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మున్సిపల్ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హరితవనాలు ఎంతో అవసరమని, వనాలను పెంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రజలను భాగస్వామ్యం చెయటం కోసమే మొక్కలు నాటే కార్యక్రమం చెపట్టామన్నారు.దేవరకొండ నియోజక వర్గంలో అధిక మొత్తంలో మొక్కలు నాటడమే లక్ష్యంగా నిర్దేశించుకున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ప్రజా ప్రతినిధులు,ముఖ్య నాయకులు,యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ అండ్ బి రహదారిపై అలుముకున్న మొక్కలు

- పొంచి ఉన్న ప్రమాదం
- మొక్కను తొలగించాలని వాహనదారుల విన్నపం

ఆళ్లపల్లి జులై 16 (జనంసాక్షి)
మండల పరిధిలోని పాతూరు గ్రామపంచాయతీ, బండారిగూడెం గ్రామాల మధ్య చఫ్టా సమీపంలోని ఆర్ అండ్ బి ప్రధాన రహదారిపై పిచ్చి మొక్క అడ్డంగా సగానికి పైగా అలుముకోవడంతో, ఎదురుగా వచ్చే వాహనాలు కనపడటం లేదని వాహనదారులు వాపోతున్నారు. మండల కేంద్రానికి మేజర్ గ్రామపంచాయతీ మర్కోడుకి ప్రధాన రహదారి కావడంతో నిత్యం వందలాది వాహనాలు ఆ రహదారి వెంట ప్రయాణిస్తూ ఉంటారు. రాత్రి సమయంలో ఎదురుగా వచ్చే వాహనాలు తప్పించడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అంటున్నారు . రహదారి పక్కన గోతి ఉండడంతో అందులో పడిపోయే అవకాశం ఉందని, భయంతో వాహనాలు నడిపాల్సి వస్తుందని వాహనదారులు అంటున్నారు. ప్రమాదాలు జరగకముందే ఇలాంటి ఏపుగా ఎదిగిన పిచ్చి మొక్కలను తొలగించాలని ప్రమాదంలో అరికట్టాలని పలువురు వాహనదారులు అంటున్నారు.



# రెవెన్యూ అధికారులకు చట్టాలు చుట్టాల?

**అక్రమ రిజిస్ట్రేషన్ చేసిన అధికారిపై చర్యలేవి ?**
**శివన్న గూడెం రిజర్వాయర్లో నష్టపరిహారం వచ్చిన కొండూర్ సర్వే నెంబర్ 94 భూమికి అక్రమ రిజిస్ట్రేషన్**
**కొండూరు సర్వేనెంబర్ 50లో అక్రమ రిజిస్ట్రేషన్ 20 లక్షలు తీసుకున్నట్లు ఆరోపణలు..**
**ధరణితో కోట్లు కొల్లగొట్టిన రెవెన్యూ అధికారులు**
**బిఆర్ఎస్ హయాంలోఖుదాబక్ష్ పల్లి లో 1500 ఎకరాలు డబల్ రిజిస్ట్రేషన్ భారీ భూ కుంభకోణం**
**రెవెన్యూ అధికారుల కమిషన్ ఐదు నుండి ఏడు కోట్లు**
**2021 నుండి 2023 వరకు చక్రం తిప్పిన తాసిల్దార్, డిప్యూటీ తాసిల్దార్**
**కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా ఈ భారీ భూ కుంభకోణం పై విచారణ జరిగేన**

మర్రిగూడ, జులై 16, జనంసాక్షి:
అక్రమరిజిస్ట్రేషన్ చేసిన డిప్యూటీ తాసిల్దార్ పై చర్యలేవి, నిబంధనలు తుంగలో తొక్కి కాసుల వేటలో ఎన్నెన్నో అక్రమాలు తవ్వే కొద్ది? మూడున్నర ఏండ్లు కావస్తున్న ఒకే చోట తిస్తవేసిన రెవిన్యూ అధికారి, పదుల సంఖ్యలో తాసిల్దార్లు మారిన ఈ అధికారికి ట్రాన్స్ఫర్ ఎందుకు లేదు, అక్రమ రిజిస్ట్రేషన్ ల పరంపర కొనసాగుతుంది, మర్రిగూడ మండలంలోని శివన్న గూడ గ్రామంలో నిర్మితమవుతున్న రిజర్వాయర్ కు ప్రధాన నీటి కాలువ సంబంధించిన 2017 లో భూసేకరణ పూర్తయి రైతుకు నష్టపరిహారం కూడా వచ్చింది, అయితే కొండూరు గ్రామ రెవిన్యూ పరిధిలో 94 సర్వే నెంబర్ లో ఒక రైతుకు సంబంధించిన ఒక ఎకరా భూమికి గతంలో 2018 లో 20 గంటలకు 2,57,500 నష్టపరిహారం వచ్చింది, మళ్లీ 2019 భూ సేకరణ ప్రకారం మళ్లీ అదే రైతుకు సంబంధించిన 18 గంటలకు 1,80,248 చెక్కు వచ్చింది, ఆ రైతు పేరు మీద 94 సర్వే నెంబర్లు ఒక ఎకరం భూమి మాత్రమే ఉంది, అది కూడా రిజర్వాయర్ కాలువలో భూసేకరణలో నష్టపరిహారం వచ్చింది, ఆ భూమి రిజర్వాయర్ లో నష్టపరిహారం వచ్చిందని తెలిసినా కూడా డిప్యూటీ తాసిల్దార్ రిజిస్ట్రేషన్ చేశారు, రిజర్వాయర్ కు సంబంధించిన భూసేకరణ నోటిఫికేషన్ లో ఉన్న భూములను రిజిస్ట్రేషన్ చేయవద్దని నిబంధన ఉంది. రిజిస్ట్రేషన్ చేయవద్దని కలెక్టర్ ఆదేశాలున్నా బేకాతర్? కొనుగోలు దారున్ని నిండా ముంచిన రెవెన్యూ అధికారులు, రియల్ ఎస్టేట్ బ్రోకర్లు? ప్రభుత్వం నష్టపరిహారం వచ్చింది 1,80,000, భూమి కొనుగోలుదారునికి 30 లక్షలకు అమ్మిన వైనం!! డిప్యూటీ తాసిల్దార్ భారీగా డబ్బులు దండుకుందని మండల వాసుల గుసగుసలు? వివరాలు ఇలా ఉన్నాయి మర్రిగూడ మండలంలోని శివన్న గూడెం గ్రామంలో నిర్మితమవుతున్న రిజర్వాయర్ సంబంధించిన కెనాల్ కోసం 2017లో సేకరణ జరిగినది, దీనికి 2013 భూ సేకరణ ప్రకారం ప్రభుత్వం నష్టపరిహారాన్ని చెల్లించింది అయితే ఈ నష్టపరిహారం రెండుసార్లు మంజూరయ్యాయి, కొండూరు గ్రామ రెవెన్యూ పరిధిలోని 94 సర్వే నెంబర్ జరుపుల రఘు తండ్రి భాష ఒక ఎకరం భూమి కలదు, కెనాల్ అవసర నిమిత్తం ప్రభుత్వం ఆ ఎకరం భూమి లో నుంచి 38 గుంటలు తీసుకొని ఆ రైతుకు మొదట 20 గుంటలకు నష్టపరిహారం 2,57,500 మంజూరు చేసింది, 2019లో 18 గంటలకు ప్రభుత్వం 1,80,248 రూపాయల చెక్కును ఆ రైతుకు మంజూరు చేసింది, అయితే ఆ రైతు తన భూమి కెనాల్ లో పోవట్లేదని రియల్ ఎస్టేట్ బ్రోకర్లకు సమాచారం ఇవ్వగా హైదరాబాద్ వాసికి గోగికర్ సంయుక్త అనే మహిళకు 20 గుంటల భూమికి 30 లక్షల రూపాయలకు ఈ భూమిని అమ్మి అక్రమంగా రిజిస్ట్రేషన్ తంతు కానిచ్చారు, డిప్యూటీ తాసిల్దార్ తెలుసు ఆ భూమిని రిజిస్ట్రేషన్ చేయవద్దని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం చట్ట విరుద్ధమని, కానీ ధరణిలో స్లాట్ బుక్ కావడమే ఈ భారీ కుంభకోణానికి నాంది పలికింది, 94 సర్వే నెంబర్లు జరుపుల రఘు తండ్రి భాష ఎకరం భూమి రిజర్వాయర్ భూసేకరణలో పోయింది, నష్ట పరిహారంవచ్చిన సంగతి తెలుసు కాసుల కోసం కక్కుర్తి పడి రిజిస్ట్రేషన్ చేసినట్టు మండల వాసులు ఆరోపిస్తున్నారు?అన్ని తెలిసి కొనుగోలుదారుని నిండా ముంచిన వైనం? ప్రజలకు జవాబుదారీగా ఉండవలసిన అధికారులు ఇలా డబ్బుల కోసం అక్రమాలకు తెర లేపుతున్న వైనం?
ఖుదాబక్ష్ పల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో గల సర్వేనెంబర్ 38, 39, 40, 41, 42, 43, 44, 45, 46, 47,48,49 లో గల 1500 ఎకరాల భూమి కలదు, ఈ భూములు గతంలో రైతుల నుండి అప్పటి మాజీ ముఖ్యమంత్రి చెందిన కుటుంబ సభ్యులు ఈ భూములను కొనుగోలు చేసినట్టు తెలుస్తుంది, ఈ భూములు రిజిస్ట్రేషన్ అయ్యాయి కానీ మోటేషన్ చేయించుకోలేదు, అయితే 2018లో ధరణి వచ్చిన తర్వాత మళ్లీ ఆ పాత రైతులకి పాసుబుక్కు లు రావడం జరిగింది, ఇదే అదునుగా



రెవెన్యూ అధికారులే మధ్యవర్తులుగా మారి ఈ భూములను అమ్మకం కొనుగోలు చేశారు, రికార్డుల ప్రకారం ఈ భూములను రిజిస్ట్రేషన్ చేయవద్దు, 2021 లో గల తాసిల్దార్ మరియు డిప్యూటీ తాసిల్దార్ ఎకరానికి 30 నుండి 50 వేల రూపాయలు తీసుకుని రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలుస్తుంది, ఆర్థిక లావాదేవీలు మొత్తం ఆఫీసులో ఆ పనిచేసే ఒక ప్రైవేట్ ఎంప్లాయ్ బ్యాంక్ ట్రాన్సాక్షన్ పరంగా జరిగినట్టు తెలుస్తుంది, అప్పటి అధికారంలో ఉన్న పెద్దల సహకారంతోనే 1500 ఎకరాలు భూ కుంభకోణం జరిగినట్టు తెలుస్తుంది, అప్పటి ప్రభుత్వంలో ఉన్న పెద్దలు కూడా 600 ఎకరాలు వరకు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తెలుస్తుంది, గత ప్రభుత్వంలో ఉన్న ఒక ఎమ్మెల్యే కూడా ఇందులో భారీగానే వందల ఎకరాలు ఉన్నట్లు తెలుస్తోంది, రెవెన్యూ అధికారులు భారీగా అక్రమ ఆస్తులు కూడా పెట్టినట్టు తెలుస్తుంది.
మర్రిగూడ మండలంలోని కొండూరు గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 50 భారీ అక్రమాలు జరిగినట్లు తెలుస్తుంది, 20 లక్షలు తీసుకొని నిబంధనలకు విరుద్ధంగా భూమిని బదిలాయించినట్లు తెలుస్తుంది, బహిరంగ మార్కెట్లో 60 లక్షలకు ధర కలిగిన భూమి
ఆ కుటుంబ పెద్ద మరణించిన విషయం తెలుసుకొని అతనిపై ఉన్న పది ఎకరాల భూమిని అక్రమంగా వేరే వాళ్లకు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలుస్తుంది, ఈ కుంభకోణాల వెనుక మర్రిగూడ డిప్యూటీ తాసిల్దార్ హస్తమున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి, కోట్ల ఆస్తులు కూడగట్టుకున్నట్లు భారీగా భూములు కూడా కొన్నట్లు ఆరోపణలు ఉన్నాయి తక్షణమే అధికారి పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తా..

**180 ఎకరాల ప్రభుత్వ భూములను పరిశీలించిన ఎమ్మెల్యే మందుల సామేలు**

**తుంగతుర్తి జులై 16 (జనం సాక్షి)**
వెనుకబడ్డ తుంగతుర్తి నియోజకవర్గంలో పరిశ్రమలు స్థాపించి ఇక్కడ యువతకు ఉపాధి కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వెలుగు పల్లి గ్రామ శివారులో రుద్రమ చెరువుకు ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూములను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ మేరకు 565 సర్వే నెంబర్లో ఉన్న 121 ఎకరాలు. 594 సర్వే నెంబర్లు ఉన్న 80 ఎకరాలు ప్రభుత్వ భూములను పరిశీలించి మాట్లాడారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడానికి తాను ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. తాను రుద్రమ చెరువును రిజర్వాయర్ గా మార్చేందుకు 2000 కోట్లు ఖర్చు అవుతుందని అధికారులు తెలిపారని ఈ విషయాన్ని ఇరిగేషన్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లానని అన్నారు. రిజర్వాయర్ అయితే రుద్రమ చెరువు కింద 16 వేల ఎకరాల కు సాగునీరు అందుతుంది అని అన్నారు. రుద్రమ చెరువులోకి ఎస్సారెస్పీ జలాలను వదిలేందుకు రెండు కిలోమీటర్లు కాలువలు తవ్వితే ఎస్సారెస్పీ జలాలు చెరువులోకి వచ్చే అవకాశం ఉందని అన్నారు. దీనిపై కూడా ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. సంఘం. కేశవాపురం గ్రామాల మధ్య బ్రిడ్జి ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. నియోజకవర్గంలో 13 కోట్లతో గ్రామాలలో సిసి రోడ్లు వేయించినట్లు తెలిపారు. తిరుమలగిరిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల. మోత్కూరులో బస్సు డిపో. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు తాను తీవ్రంగా కృషి చేస్తున్నట్లు ఇప్పటికే అధికారులకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. త్వరలో తుంగతుర్తి లో ఉన్న క్యాంపు కార్యాలయం నిర్మాణ పనులు పూర్తి చేసి తుంగతుర్తి ప్రాంత ప్రజలకు వారంలో మూడు రోజులు అందుబాటులో ఉండనున్నట్లు తెలిపారు. తుంగతుర్తి నుండి రావులపల్లి ఎక్స్ రోడ్ వరకు 12 కిలోమీటర్ల రోడ్డుకు 16 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణ పనులు చేయనున్నట్లు తెలిపారు . వెలుగు పెల్లి. కాశి తండా రోడ్డుకు మూడు కోట్ల నిధులతో టెండర్ పూర్తయ్యాయని పనులు త్వరలో చేపట్టినట్టు తెలిపారు. నియోజకవర్గంలో ఉన్న పెద్ద చెరువులైన వెంపటి. గుమ్మడవెల్లి .ధర్మారం.



చెరువులను మోడల్ చెరువులుగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. నూతనకల్ మండలంలో కొన్ని గ్రామాలలో ఎస్సారెస్పీ కాలువలు అసంపూర్తిగా ఉన్నాయని వాటిని పూర్తి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి తాసిల్దార్ కంట్లమయ్య కాంగ్రెస్ బండలు పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ జిల్లా నాయకులు ఓరుగంటి సత్యనారాయణ. ఝాన్సీ రెడ్డి ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు అజయ్ కుమార్. కొండరాజు. ఎస్సీ సెల్ నాయకులు శంకర్.సగ్గం మల్లయ్య. బత్తుల జలంధర్. ఎలగందుల మల్లేష్. సత్యనారాయణ రెడ్డి బొల్లం సైదులు యాదవ్. అక్కనపల్లి రాములు. నల్లు రామచంద్రారెడ్డి. సిహెచ్ వెంకన్న తోపాటు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్య తీరేది ఎప్పుడో..?

- ఇబ్బందులు పడుతున్న ప్రజలు..
- చెత్త చెదారంతో పేరుకపోయిన మోరి..
- సక్రమంగా వెలగని ఎల్ఈడీ బల్బులు..
- పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి..



**చింతపల్లి జూలై 16 (జనంసాక్షి) :**
చింతపల్లి మండల కేంద్రంలోని బీసీ కాలని లో డ్రైనేజీ సమస్య తీరేది ఎప్పుడో అని గ్రామస్తులు అంటున్నారు. ఎటు చూసినా డ్రైనేజీ వీధుల్లో ప్రవ హిస్తూనే ఉంటుంది. చెత్తకుప్పలైతే గుట్టలు గుట్టలు దర్శనమిస్తూ ఉంటాయి. దీంతో నిత్యం ప్రజలు దుర్వా సనతో, రోగాలతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించేవారు లేరా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. బీసీ కాలనీలో మోడల్ స్కూల్ వెళ్ళే దారిలో డ్రైనేజీ వ్యవస్థ మూడు నెలల నుండి శుభ్రపరచడంలేదని గ్రామస్తుల గ్రామ పంచాయతీ కార్యదర్శి కి చెప్పారు.. కానీ అయినా డ్రైనేజీ సమస్య ను శుభ్రం చేయించాలేదు అని కాలనీలో నివసించే వాళ్లకు. గ్రామస్తులకు డ్రైనేజీ కాలువల నుండి చెత్త చెదారం తీయకుండా మురికినీరు ప్రవహించకుండ కాలువల నుండి దుర్గంధం వెదజల్లుతోంది. ఆ దారిన వెళ్లాలంటేనే నరకంగా ఉంది. కావున అధికారులు ఆ డ్రైనేజీ వ్యవస్థ,ను శుభ్రం చేయించాలని అదే విధంగా ఎక్స్ రోడ్డు మీద గ్రామం లోపట కూడా ఇదే పరిస్థితి ఈ వర్షాల కారణంగా పాములు, తేళ్లు బయట తిరిగే పరిస్థితి కూడా ఉంది కావున విద్యుత్ దీపాలు వెలగడం లేదు కొన్నిచోట్ల బల్బులు కూడా లేవు గత మూడు నెలల నుండి పట్టించుకునే అధికారి లేడు అని అంటున్నారు. కావున గ్రామస్తులు వెంటనే గ్రామం లో డ్రైనేజీ వ్యవస్థ ను వెలగని వీధి దీపాలను



వెలించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

**గజ్జ అభినవ్ బిజేపీ నాయకులు**
చింతపల్లి బీసీ కాలనీలో మోడల్ స్కూల్ వెళ్ళే దారిలో డ్రైనేజీ వ్యవస్థ మూడు నెలల నుండి శుభ్రపరచడంలేదని బిజేపీ నాయకులు గజ్జ అభినవ్ అన్నారు..గ్రామ పంచాయతీ కార్యదర్శి కి చెప్పిన గానీ పట్టించుకోవడం లేదని అన్నాడు..

## విపణి



# సూచీల రికార్డుల పరుగు..

### మూడో రోజూ లాభాల్లో

ముంబయి:
దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా మూడో రోజూ రాణించాయి. కంపెనీల ఫలితాలు వెలువడుతున్న వేళ ఇంట్రాడేలో మరోసారి సరికొత్త గరిష్ఠాలను అందుకున్నాయి.
గరిష్ఠ స్థాయిల వద్ద అమ్మకాల ఒత్తిడితో ఆఖర్లో స్వల్ప లాభాలతో జీవనకాల గరిష్ఠాల వద్ద సూచీలు ముగిశాయి.
సెన్సెక్స్ ఉదయం 80,731.49 (క్రితం ముగింపు 80,664.86) వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 80,598.06 - 80,898.30 పాయింట్ల మధ్య కదలాడింది. చివరికి 51.69 పాయింట్ల లాభంతో 80,716.55 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 26.30 పాయింట్ల లాభంతో 24,613 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.58గా ఉంది.
సెన్సెక్స్ 30 సూచీలో హిందుస్థాన్ యూనిలీవర్, భారతీ ఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్ర షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. కోటక్ మహీంద్రా బ్యాంక్, రిలయన్స్, ఎన్టీపీసీ, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 84.23 డాలర్లు, బంగారం 2446.70 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి.



# అమెజాన్ ప్రైమ్ డే సేల్.. స్కామ్‌లతో జాగ్రత్త!

అమెజాన్ ప్రైమ్ డే సేల్ సమీపిస్తోంది. కస్టమర్లు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అమెజాన్ రిటైలర్లమంటూ మోసపూరిత ఈ-మెయిళ్లు కొత్తేమీ కాదు. వీటితో పాటు కొత్తతరహా స్కామ్‌లు ఎక్కువవుతున్నాయని నిపుణులు తెలిపారు. ఈ ప్రత్యేక సేల్ సీజన్‌లో కస్టమర్లు పెద్దఎత్తున ఖర్చు చేస్తుండడాన్ని ఆసరాగా చేసుకొని వివిధరకాల మోసాలకు తెర తీస్తున్నారని అప్రమత్తం చేశారు. ప్రైమ్ డే సేల్ ఈనెల 20, 21 తేదీల్లో ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో అమెజాన్ తరహాలోనే కనిపించే నకిలీ వెబ్‌సైట్లపై దృష్టి సారించాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలను కూడా గుడ్డిగా క్లిక్ చేయొద్దని సూచిస్తున్నారు. ఈమెయిళ్లు, ఫోన్ కాల్స్ విషయంలోనూ జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఈ ఏడాది మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఓ ప్రముఖ సైబర్ సెక్యూరిటీ సంస్థ వెల్లడించింది. అమెజాన్‌తో అనుబంధం ఉన్న దాదాపు 1,230 కొత్త వెబ్‌సైట్లు ఇటీవలే పుట్టుకొచ్చాయని తెలిపింది. వీటిలో చాలావరకు మోసపూరిత ఉద్దేశంతోనే సృష్టించినవిగా గుర్తించినట్లు అనుమానం వ్యక్తంచేసింది. మరోవైపు ప్రైమ్ సభ్యత్వం, ఆర్డర్ ధ్రువీకరణలో మోసాలు జరిగే అవకాశం ఉన్నట్లు స్వయంగా అమెజాన్ ప్రతినిధే ధ్రువీకరించారు. చేయని ఆర్డర్‌ను కన్ఫర్మ్ చేయమని తొలుత లింక్ పంపుతారని.. దానిపై క్లిక్ చేస్తే ఉచ్చులోకి దిగినట్లేనని వివరించారు. భారీ ఆఫర్లు, డిస్కౌంట్లు, క్యాష్‌బ్యాక్‌లతో కస్టమర్లను మస్కా కొట్టించి వారు క్లిక్ చేసేలా చేస్తారని తెలిపారు. తర్వాత మరో రూపంలో లింక్ పంపి పేమెంట్ కూడా అయ్యేలా మోసం చేస్తారని తెలిపారు. వెబ్‌సైట్, యాప్ తప్ప అమెజాన్‌లో చేసిన ఆర్డర్లను మరో రూపంలో కన్ఫర్మ్ చేయొద్దని సూచించారు. ప్రొడక్ట్‌ల ఇమేజ్‌లు, టెక్ట్స్ మెసేజ్‌లు, వెబ్‌సైట్లు చూడ్డానికి అత్యంత నమ్మశక్యంగా కనిపించే అవకాశం ఉందని తెలిపారు. ఫెడరల్ ట్రేడ్ కమిషన్ వివరాల ప్రకారం.. వార్షిక ప్రాతిపదికన గత ఏడాది ఆన్‌లైన్ షాపింగ్ మోసాలు 14 శాతం పెరిగాయి. ఈనేపథ్యంలో కస్టమర్లు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. నకిలీ వెబ్‌సైట్లు, ఫోన్ కాల్స్, మెసేజ్‌లను గుర్తించడంలో అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. స్కామర్లు మోసాలకు పాల్పడేటప్పుడు తొందర పెట్టేందుకు ప్రయత్నిస్తారని.. వారిని




గుర్తించేందుకు అదే పెద్ద సంకేతమని పేర్కొన్నారు. ఈతరహా మోసాలే కాకుండా నకిలీ ఉత్పత్తులు, ఫేక్ రివ్యూల రూపంలోనూ స్కామ్‌లు జరిగే ప్రమాదం ఉందని సైబర్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఏదైనా ప్రోడక్ట్ ధర వాస్తవ ధర కంటే 75 శాతం తగ్గింపుతో లభిస్తుంటే ఒకటికి, రెండుసార్లు చెక్ చేసుకోవాలని సూచిస్తున్నారు. అమెజాన్ (%ూఎఖఓశీఅ%) దీన్ని అరికట్టేందుకు అనేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అయినప్పటికీ.. మోసగాళ్లు కొత్తదారులు తొక్కుతున్నారని వివరించారు. 2023లో దాదాపు ఏడు మిలియన్ల నకిలీ వస్తువులను అమెజాన్ గుర్తించి తొలగించిందని తెలిపారు. ఇలాంటి మోసాల బారినపడినవారు వెంటనే కంపెనీ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.

## గుడ్ల ధరలు

హైదరాబాద్ ₹ 5.35
వరంగల్ ₹ 5.37

## బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్
₹67,850 (22 క్యారెట్లు)
₹74,020 (24 క్యారెట్లు)

చెన్నై
₹68,300 (22 క్యారెట్లు)
₹74,510 (24 క్యారెట్లు)

## వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్
₹ 99,500

# వడ్డీ రేట్లపై ఆశలు..

### బంగారం ధరలకు మళ్లీ రెక్కలు!

బంగారం ధరలకు మళ్లీ రెక్కలొచ్చాయి. సెప్టెంబర్ లో వడ్డీ రేట్లలో కోత ఉండొచ్చన్న అంచనాల నేపథ్యం లో అంతర్జాతీయం గా బంగారం ధర పెరుగుతోంది. దీనికి దేశీయంగానూ డిమాండ్ ఏర్పడడం బంగారం ధరల పెరుగుదల కారణమని అనలిస్టులు చెబుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ఔన్సు బంగారం ధర మొన్న మొన్నటి వరకు 2350 డాలర్లకు అటూ ఇటుగా ట్రేడవుతూ వచ్చింది. తాజాగా బంగారం ధర ఔన్సు 2440 డాలర్లకు చేరింది. ఈ ఏడాది మేలో అత్యధికంగా 2449 డాలర్లు పలకడం గమనార్హం. ఇప్పుడు మళ్లీ అదే స్థాయిలో ట్రేడవుతోంది. దేశీయంగా 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి (24 క్యారెట్లు) ధర పన్నులు కలుపుకొంటే రూ.76,200 పైనే పలుకుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్సు వెండి 30 డాలర్లపైనే ట్రేడవుతోంది. దీంతో స్థానికంగా వెండి కిలో ధర రూ.94 వేలు పలుకుతోంది. అంతర్జాతీయంగా కీలకమైన పరిణామాలు ఏవీ లేనప్పటికీ.. అమెరికా ఫెడరల్ రిజర్వ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ వ్యాఖ్యలు బంగారం ధరలో మార్పునకు కీలకంగా మారాయని మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ సీనియర్ అనలిస్ట్ మానవ్ మోదీ పేర్కొన్నారు. రెండో త్రైమాసికం



ద్రవ్యోల్బణ గణాంకాలు విశ్వాసాన్ని నింపాయని, బ్యాంక్ లక్షిత స్థాయి అయిన 2 శాతం దిగువకు ద్రవ్యోల్బణం దిగి వచ్చిందని పేర్కొన్నారు. అయితే, ఇప్పటికిప్పుడు వడ్డీ రేట్లు తగ్గించేందుకు ఫెడ్ తొందరపడబోదన్నారు. ఈ నేపథ్యంలో త్వరలో వెలువడబోయే రిటైల్ సేల్స్, ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ డేటా బంగారం ధరలను గమనాన్ని నిర్దేశించ నున్నాయని మోదీ పేర్కొన్నారు. అంతర్జాతీయంగా బంగారం ధరలు పెరుగుతాయన్న అంచనాలతో ఈటీఎఫ్‌లు, బంగారం కొనుగోళ్లు పెరిగాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్‌లో రీసెర్చ్ అనలిస్టు దిలీప్ పర్మార్ పేర్కొన్నారు. ట్రెజరీ బాండ్ల రాబడి తగ్గడం, డాలర్ ఇండెక్స్ క్షీణించడం కూడా బంగారం డిమాండ్‌కు కారణమని చెప్పారు.

# అమెరికాను వీడనున్న కాస్పర్‌స్కై

రష్యాకు చెందిన ప్రముఖ యాంటీ వైరస్ సంస్థ కాస్పర్‌స్కై (%ఖుంజూవతీంఎం%) అమెరికాను వీడేందుకు సిద్ధమైంది. ఈ విషయాన్ని సంస్థే బీబీసీ వద్ద ధ్రువీకరించింది. తమ ఉత్పత్తుల విక్రయం, పంపిణీని బైడెన్ కార్యవర్గం బ్యాన్ చేయడంతో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు వెల్లడించింది. దీనిని విషాదకరమైన కఠిన నిర్ణయంగా ఆ సంస్థ వెల్లడించింది. అమెరికా వ్యాపార అవకాశాలు కరవైపోవడంతో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు పేర్కొంది. దాదాపు 20 ఏళ్ల నుంచి కాస్పర్‌స్కై కంపెనీ కార్యకలాపాలు అమెరికాలో జరుగుతున్నాయి. గత నెల అమెరికా కామర్స్ సెక్రటరీ గినా రైమాండో మాట్లాడుతూ ఈ కంపెనీపై రష్యా ప్రభావం అమెరికా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సేవలకు ప్రమాదకరంగా మారిందని వ్యాఖ్యానించారు. అమెరికన్ల వ్యక్తిగత సమాచారం సేకరించే అవకాశం ఉండటంతో తాము చర్యలు తీసుకోవాల్సి వచ్చిందని రైమాండో వెల్లడించారు. ఈ వ్యాఖ్యలను నాడు కాస్పర్‌స్కై కొట్టిపారేసింది. “2024 జులై 20 నుంచి కాస్పర్‌స్కై మెల్లగా అమెరికాలో కార్యకలాపాలు తగ్గించుకొంటుంది. అమెరికాలోని ఉద్యోగాలను తగ్గించేస్తుంది” అని ఆ




సంస్థ ఓ ప్రకటనలో పేర్కొంది.
ఇప్పటికే అమెరికాలోని ఆ సంస్థ వెబ్‌సైట్ నుంచి యాంటీ వైరస్, సైబర్ సెక్యూరిటీ టూల్స్ విక్రయాలను నిలిపివేసింది. ‘అమెరికా వాసులు కొనుగోలుకు అందుబాటులో లేవు’ అనే మెసేజ్‌ను దానిలో ఉంచింది. మరోవైపు అమెరికా కామర్స్ డిపార్ట్‌మెంట్ కూడా ఈ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్లు అందుబాటులో ఉండబోవని పేర్కొంది. విక్రేతలు, పునః విక్రేతలు ఎవరైనా సరే తమ ఆదేశాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించింది. కాస్పర్‌స్కైకు 31 దేశాల్లో ఆఫీసులు ఉన్నాయి. మాస్కో కేంద్రంగా ఇది పనిచేస్తోంది. దీనికి ప్రపంచవ్యాప్తంగా 40 కోట్ల మంది వినియోగదారులు ఉన్నారు. మొత్తం 200 దేశాల్లోని 2,70,000 కంపెనీలు ఈ సాఫ్ట్‌వేర్ వాడుతున్నాయి.

# కూతురు కిడ్నాప్ ఫిర్యాదు చేస్తే హత్య కేసు

### గత ప్రభుత్వంలో పోలీసులు దాష్టీకం

### కేసు రీ ఓపెన్ చేయాలని హోంమంత్రి ఆదేశాలు

**అమరావతి, జూలై 15 (జనంసాక్షి):**
బాధితులపైనే హత్య కేసు మోపిన గుంటూరు పోలీసులపై హోంమంత్రి వంగలపూడి అనిత సీరియస్ అయ్యారు. నల్లపాడు పోలీసు స్టేషన్‌లో పెట్టిన ఈ కేసును రీఓపెన్ చేసి విచారణ చేయాలని హోంమంత్రి ఆదేశింశారు. తమ కుమార్తెను కిడ్నాప్ చేశారని ఫిర్యాదు చేసేందుకు వెళ్తే హత్య కేసు పెట్టి ఖాకీలు వేధింపులకు గురిచేసిన సంఘటనపై ఫిర్యాదు చేశారు. నల్లపాడుకు చెందని శంకరలీలా తన కుమార్తెను కిడ్నాప్ చేశారని నల్లపాడు పోలీసులకు గతంలో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన శంకర లీలాపై హత్య కేసు పెట్టి వేధింపులకు నల్లపాడు పోలీసులు గురిచేశారు. రెండు సంవత్సరాల క్రితం వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ సంఘటనపై సచివాలయంలో హోం మంత్రిని కలిసి శంకరలీలా చెప్పారు. తప్పుడు ఆరోపణలు చేసి ఖాకీలు వేధించారని ఆమె కన్నీటి పర్యంతం అయ్యారు. వెంటనే ఈ కేసును రీఓపెన్ చేసి ఉన్నత స్థాయి విచారణ చేపట్టాలని హోంమంత్రి అనిత ఆదేశించారు. వెంటనే తనకు నివేదిక ఇవ్వాలని గుంటూరు ఉన్నతాధికారులకు హోం మంత్రి అనిత ఆదేశాలు జారీ చేశారు.



# ఫీజు రియంబర్స్‌మెంట్‌పై విధివిధానాలు

### కాలేజీల్లో డ్రగ్స్ నియంత్రణకు కఠిన చర్యలు

### 3,220 లెక్చరర్ పోస్టుల భర్తీకి కసరత్తు

### అధికారులతో సమీక్షలో మంత్రి లోకేశ్ ఆదేశాలు

**అమరావతి, జూలై 15 (జనంసాక్షి):**
రాష్ట్రంలో ప్రస్తుతం అమలవుతోన్న విద్యాదీవెన, వసతిదీవెన స్థానంలో పాత విధానం అమలు చేస్తామని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. మంగళవారం సాయంత్రం ఆయన ఉన్నత విద్యపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఫీజు రియంబర్స్‌మెంట్‌కు విధివిధానాలు తయారు చేయాలని సూచించారు. గత ప్రభుత్వ విధానాలతో విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని విమర్శించారు. కళాశాలల్లో డ్రగ్స్ అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, డ్రగ్స్‌పై చైతన్యానికి స్వచ్ఛంద సంస్థల సాయం కోరాలని అధికారులకు మంత్రి లోకేశ్ సూచించారు. ప్రత్యేకంగా నోడల్ ఆఫీసర్ల నియామకాన్ని పరిశీలించాలన్నారు. 3,220 లెక్చరర్ పోస్టుల అంశం ప్రస్తావనకు రాగా.. న్యాయపరమైన చిక్కులు తొలగించి భర్తీకి కసరత్తు చేపట్టాలని చెప్పారు. పారదర్శకంగా, ప్రతిభ ఆధారంగా పోస్టుల భర్తీ ప్రక్రియ ఉండాలన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలు తగ్గడంపై మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం రూ.3,480 కోట్లు బకాయిలు ఇవ్వలేదని, దీంతో విద్యార్థుల ధ్రువపత్రాలు ఆయా సంస్థల్లోనే ఉండిపోయాయని చెప్పారు. పాత ఫీజు రీయింబర్స్ మెంట్‌పై విధివిధానాలు రూపొందించాలని విద్యాశాఖామంత్రి నారాలోకేశ్ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. విద్యాదీవెన, వసతి దీవెనకు సంబంధించి గత ప్రభుత్వం 3,480 కోట్లు బకాయిలు విధించిన సంగతి తెలిసిందే. బకాయి విడుదల చేయకపోవడంతో ఆయా విద్యాసంస్థల్లో విద్యార్థుల సర్టిఫికెట్లు ఉన్నాయి. గత ప్రభుత్వ అనాలోచిత విధానాల వల్ల విద్యార్థుల భవిష్యత్ అగమ్యగోచరంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా 3220 లెక్చరర్ పోస్టుల భర్తీ కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చ జరిగింది. న్యాయపర చిక్కులను తొలగించి త్వరగా పోస్టుల భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలి. రాజకీయ ప్రమేయం లేకుండా నియామకం జరగాలి. ప్రతిభ ఆధారంగా, పారదర్శకంగా పోస్టుల భర్తీ పక్రియ చేపట్టాలి. యూనివర్సిటీలకు సంబంధించి అకడమిక్ ఇయర్, ఎగ్జామినేషన్ షెడ్యూల్, క్యాలండర్ రూపొందించాలి. నిర్ణీత సమయంలో పరీక్షలు నిర్వహణ, ఫలితాల ప్రకటన చేపట్టేందుకు చర్యలు చేపట్టాలి అని’ అధికారులకు మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. ’గత ఐదేళ్ల నుంచి ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో అడ్మిషన్స్ తగ్గాయి. అడ్మిషన్స్ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలి. అడ్మిషన్లను పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలి. ఉన్నత విద్యా సంస్థల వివరాలు, మౌలిక సదుపాయాలు, అడ్మిషన్లు, కోర్టు కేసుల వివరాలను డ్యాష్ బోర్డులో పొందుపర్చాలి. ఇంజనీరింగ్ కాలేజీల్లో అడ్మిషన్ల పక్రియ, ఫీజులు ఏ మేరకు ఉండాలి, రాష్ట్రంలో ప్రైవేటు యూనివర్సిటీల పనితీరు, అప్రెంటీస్ షిప్ ఎంబేడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్ కోసం కాలేజీల ఎంపిక గురించి చర్చ జరిగింది అని’ మంత్రి నారా లోకేశ్ తెల్చి చెప్పారు. ఇదే కాక ఆంధ్రప్రదేశ్‌లో శ్రీ పొట్టి శ్రీరాములు, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఏర్పాటు అంశాలపై మంత్రి నారా లోకేశ్ సమీక్షించారు.



## జాతీయం అంతర్జాతీయం

# పోలీసుల నెత్తిమీద నుంచే ట్రంప్‌పైకి కాల్పులు..

### వెలుగులోకి భారీ భద్రతా వైఫల్యం

అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ రక్షణ విషయంలో అమెరికా ఏజెన్సీలు ఎంత గందరగోళంగా వ్యవహరించాయో ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా మరో షాకింగ్ విషయం బయటకు వచ్చింది. ట్రంప్‌పై దాడి చేసేందుకు నిందితుడు థామస్ మాథ్యూ క్రూక్స్ ఏ ఇంటి పైకప్పు మీదకు పాక్కుంటూ వెళ్లాడో.. అదే ఇంట్లో బట్లర్ కౌంటీ ఎమర్జెన్సీ సర్వీసెస్ యూనిట్ నుంచి పిలిపించిన స్నిపర్ బృందం పొజిషన్ తీసుకొని ఉంది. ఆ బృందం రెండో ఫ్లోర్‌లోని కిటికీ నుంచి తుపాకులు ఎక్కుపెట్టి అభిమానులను గమనిస్తోంది. వారి పైనే ఉన్న మాథ్యూ గురి చూసి ట్రంప్ పైకి కాల్పులు జరిపాక కానీ, వారికి పైన ఓ మనిషి ఉన్న విషయం తెలియలేదు. ఈ విషయాన్ని యునైటెడ్ స్టేట్స్ సీక్రెట్ సర్వీస్ వెల్లడించింది. ఇక నిందితుడు క్రూక్స్ భవనంపైకి రేంజిఫైండర్ తీసుకెళ్లడాన్ని లాఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ఒకరు గమనించారు. ఆ తర్వాత క్రూక్స్ అతడికి కనిపించలేదు. కొద్దిసేపటి తర్వాత బ్యాక్‌ప్యాక్‌తో అతడు వచ్చినట్లు గమనించాడు. దీంతో అతడి ఫొటో తీసుకొని రేడియో సెట్‌లో కమాండ్ సెంటర్‌కు వెల్లడించాడు. కింద ఉన్న అధికారులు దాడికి 30 నిమిషాల ముందే క్రూక్స్‌ను చూసినట్లు స్థానిక పత్రికలు వెల్లడిస్తున్నాయి. క్రూక్స్ ఆ భవనం పై తుపాకీ గురిపెట్టి పాకుతున్న వీడియో కూడా వైరల్‌గా మారింది. ట్రంప్‌ను కాల్చిన క్రూక్స్ తండ్రి పేరిట 20కి పైగా తుపాకులు రిజిస్టరై ఉన్నట్లు గుర్తించారు. వాటన్నింటిని ఆయన లైసెన్స్‌లతోనే కొనుగోలు చేశాడు. ఇక మాథ్యూ మృతదేహాన్ని పరిశీలించగా ఒక ట్రాన్స్‌మీటర్ దొరికింది. ఇక వీటిల్లో ఒకటి ట్రంప్‌పై కాల్పులకు ఉపయోగించిన ఆయుధం. దానిని క్రూక్స్ తండ్రి 2013లో కొనుగోలు చేసినట్లు వాషింగ్టన్ పోస్టు కథనంలో పేర్కొంది. దాని రిసీవర్ అతడి కారులోని పేలుడు పదర్థాలతో అనుసంధానమై ఉంటుందని అనుమానిస్తున్నారు. పోలీసుల తనిఖీల్లో లోహపు పెట్టె నుంచి బయటకు వేలాడుతున్న వైరును గుర్తించారు. ఇప్పటికే ఎఫ్‌బీఐ అధికారులు క్రూక్స్ ఫోన్‌ను విజయవంతంగా యాక్సెస్ చేయగలిగారు. దానిలో వారికి ఇప్పటివరకు ఉపయోగకరమైన సమాచారం ఏదీ లభించలేదు. దాని ఎలక్ట్రానిక్ విశ్లేషణ కొనసాగుతోంది. మాథ్యూకు ఎవరో నిపుణుల నుంచి కచ్చితంగా సాయం లభించి ఉంటుందని కెనడాకు చెందిన నిపుణుడు డల్లాస్ అలెగ్జాండర్ వెల్లడించాడు. లేకపోతే ఆవిధంగా కాల్పులు జరపడం కష్టమన్నారు.



# ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు

- కొత్త ఇసుక పాలసీకి ఆమోదం
- ఆగస్టు 15 నుంచి అన్న క్యాంటీన్లు
- మహిళలకు ఫ్రీ బస్సు అమలుపై ప్రణాళి
- పౌరసరఫరాలశాఖ 2 వేల కోట్ల రుణానికి ప్రభుత్వ గ్యారంటీ
- 22నుంచి అసెంబ్లీ సమావేశాల నిర్వహణ
- ఎపి కేబినేట్ భేటీ నిర్ణయాలను వెల్లడించిన పార్థసారథి

**అమరావతి, జూలై 15 (జనంసాక్షి):**
సీఎం చంద్రబాబు అధ్యక్షతన దాదాపు రెండున్నర గంటల పాటు కొనసాగిన కేబినెట్ భేటీలో.. పలు కీలక అంశాలపై చర్చ జరిగింది. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దుకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. గత ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన ఇసుక పాలసీని రద్దు చేసిన ప్రభుత్వం.. కొత్త ఇసుక పాలసీకి ఆమోదం తెలిపింది. త్వరలో కొత్త ఇసుక పాలసీ విధి విధానాలు రిలీజ్ చేయాలని నిర్ణయించింది. ఆగస్టు 15 నుంచి అన్న క్యాంటీన్లు ప్రారంభించాలని మంత్రివర్గం నిర్ణయించింది. మరోవైపు మహిళలకు ఫ్రీ బస్సు అమలు చేసే ప్రణాళికలపై కూడా కేబినెట్‌లో చర్చించారు. పౌరసరఫరాల శాఖ 2 వేల కోట్ల రుణం తీసుకునేందుకు ప్రభుత్వ గ్యారంటీ ఇచ్చేందుకు.. కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే రైతుల నుంచి ధాన్యం కొనుగోలు కోసం ఎన్సీడీసీ నుంచి 3 వేల 200 కోట్ల రుణానికి ఆమోదం తెలిపింది. పంటల బీమా పథకానికి




ప్రీమియం చెల్లింపుపై విధివిధానాలను ఖరారు చేసేందుకు కమిటీ వేయాలని కేబినెట్ నిర్ణయించింది. ముగ్గురు మంత్రులతో కమిటీని నియమించింది. వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, రెవెన్యూ మంత్రి సత్యప్రసాద్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల కమిటీలో సభ్యులుగా ఉండనున్నారు. ఈ నెల 22 నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని ఏపీ కేబినెట్ నిర్ణయించింది. ఈ మధ్య ప్రభుత్వం వరుసగా రిలీజ్ చేసిన శ్వేతపత్రాలను కూడా అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని నిర్ణయించినట్లు సమాచారం. ప్రభుత్వ విధానాలు, పనితీరుపై కొత్త మంత్రులు ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలని సూచించారు సీఎం చంద్రబాబు. లోటు బ్జడెట్ ఉందని గ్రహించి మంత్రులు పనిచేయాలని.. శాఖలకు సంబంధించిన అంశాలపై ప్రతినెలా సమీక్ష చేయాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లో ల్యాండ్ అండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేస్తూ మంత్రివర్గ సమావేశం నిర్ణయించిందని మంత్రి పార్థసారథి వెల్లడించారు. మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రి వర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి మీడియాకు వెల్లడించారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టంపై అనేక సందేహాలు ఉన్నాయని తెలిపారు. ఈ చట్టాన్ని బీజేపీ పాలిత రాష్ట్రాల్లే అమలు చేయలేదని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఎవరితో చర్చించకుండానే చట్టాన్ని తీసుకొచ్చిందని ఆరోపించారు. నీతిఅయోగ్ ప్రతిపాదిత చట్టానికి, గత ప్రభుత్వం తెచ్చిన చట్టానికి సంబంధం లేదని వివరించారు. ఈ చట్టం వివాదాలను పెంచే విధంగా ఉందని, ప్రజలకు మేలు చేసేదిగా లేదని అన్నారు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్, ల్యాండ్ రికార్డ్సు వ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేసేందుకు చట్టాన్ని తీసుకువచ్చారని ఆరోపించారు. రాష్ట్రంలో ఉచిత ఇసుకపై కమిటీ వేసి పర్యవేక్షణ చేయడానికి మంత్రి వర్గం ఆమోదం తెలిపిందని అన్నారు. ఇసుకపై గత ప్రభుత్వం కోర్టులకు తప్పుడు సమాచారం ఇచ్చిందని అన్నారు. పాత ఇసుక విధానం, పలు ఒప్పందాలు రద్దు చేశామని తెలిపారు. ఝాష్ట్రంలో కౌలు రైతులకు మేలు చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. కౌలు రైతుల సమస్యలపై పూర్తిగా అధ్యయనం చేసిన తరువాత స్పష్టమైన విధానాన్ని తీసుకువస్తామన్నారు. రాబోయే రోజుల్లో 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించి ప్రపంచానికి ఒక ఆదర్శవంతమైన సాగును అందుబాటులోకి తీసుకు రానున్నామని వివరించారు. దాదాపు రెండున్నర గంటల పాటు కొనసాగిన మంత్రి వర్గ సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు, సీఎస్, ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
17 జూలై 2024

# కౌన్సిలర్‌లకు వార్నింగ్ ఇవ్వడంలో ఆంతర్యమేంటో..?

## మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని, (జనంసాక్షి) :** అమృత్ 2.0 ద్వారా మంథని పట్టణంలో మంజూరైన వాటర్ ట్యాంక్ నిర్మాణంలో కాంట్రాక్టర్‌ను ఇబ్బందులు పెట్టవద్దని మంథని ఎమ్మెల్యే కౌన్సిలర్‌లకు వార్నింగ్ ఇవ్వడంలో ఆంతర్యంఏమిటో ప్రజలు అర్థంచేసుకోవాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు శోధ కన్‌స్ట్రక్షన్స్ చేపట్టిందని, ఈ కాంట్రాక్ట్ సంస్థ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బంధువులదని ఆయన తెలిపారు. శోధ కన్‌స్ట్రక్షన్ నుంచి అక్కడే కమీషన్‌లు తీసుకుని ఇక్కడ ఎవరూ కాంప్లెంట్స్ చేయవద్దని స్వీట్ వార్నింగ్ ఇచ్చారని ఆయన ఎద్దేవా చేశారు. ఆనాడు మంథని పట్టణంలో అమాయక ప్రజలు ఇండ్లు కూలగొట్టినప్పుడు స్పందించని మంథని ఎమ్మెల్యే వ్యాటర్ ట్యాంక్ నిర్మాణం చేసే కాంట్రాక్టర్ విషయంలో స్పందించడాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. శోధ కన్‌స్ట్రక్షన్స్ కాంగ్రెస్ పార్టీకి చెందని వారిదేనని ఎవరూ కాంప్లెట్ చేయవద్దని కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారని,అదే పేదోడి ఇండ్ల విషయంలో ఎందుకు ఆదేశించలేదని ఆయన ప్రశ్నించారు. పదేళ్లయినా ముస్సిపాలిటీకి భవనం లేదని, ఊరి అవతల నిర్మిస్తామని ఎమ్మెల్యే మాట్లాడిన తీరు హాస్యాస్పదంగా ఉందని, అసలు మున్సిపాలిటీ 2018లో ఏర్పాటుఅయిందనే విషయం కూడా ఎమ్మెల్యేకు తెలియకపోవడం దౌర్భాగ్యమన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా మున్సిపాలిటీ ఉండాలే కానీ ఎక్కడో నిర్మిస్తామని చెప్పడం విడ్డూరమని అన్నారు. మంథనిలో పుట్టని వాళ్లు నాయకులైతే ఎలా చేస్తారో స్పష్టం అవుతుందని, ఎమ్మెల్యే ఇక్కడ పుట్టలేదని, మున్సిపల్ చైర్ పర్సన్ తల్లిగారు అత్తగారు ఊరు మంథని కాదని అన్నారు. ఇక్కడ పుట్టని వాళ్లు ఈ ప్రాంతంపై ప్రేమ అనురాగాలు ఎలా చూపిస్తారని ఆయన అన్నారు. ఎమ్మెల్యేకు మంథని పట్టణ అభివృద్ధిపై లేదని, మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.35 కోట్లు తెచ్చామని చెబుతున్నారే కానీ అవి ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పడం లేదన్నారు. పీయూఎఫ్ఐడీ బ్యాంక్ ద్వారా లోన్ తీసుకున్నారని, అవి మున్సిపాలిటీ మళ్లీ కట్టాల్సిందేనని అన్నారు. లోన్ రూపంలో తీసుకువచ్చి తామే ఏదో గొప్ప పనిచేశామని గొప్పలు చెప్పుకోవడం ఏంటన్నారు. మంథని అభివృద్ధి విషయంలో చిత్తశుద్ధితో ఉండాలేకానీ ప్రజలను మభ్యపెడుతూ అబద్దాలతో అధికారంలో ఉండటం గొప్పకాదని ఆయన అభివర్ణించారు. పట్టణ ప్రజలు ప్రతి విషయాన్ని గమనించి ఏ నాయకుడు ఎలా పాలన అందిస్తున్నారో గమనించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## కమాన్‌పూర్ పెద్ద చెరువు వరకు మెటల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని మంత్రికి వినతి

**మంథని (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ ఐకెపి భవన ప్రధాన రహదారి నుండి కమాన్ పూర్ పెద్ద చెరువు వరకు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు, గ్రామ రైతుల సౌకర్యం కోసం మెటల్ రోడ్డు, 3 కల్వర్టుల నిర్మాణం చేపట్టాలని కోరుతూ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు కమాన్ పూర్ పెద్ద చెరువు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు గడప కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మత్స్యపారిశ్రామిక సహకార సంఘం సభ్యులు, రైతులు వినతి పత్రం సమర్పించారు.

## హాస్టల్లో సరైన వసతులు కల్పించాలి

### బారాస విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్



**సిరిసిల్ల టౌన్, జూలై 16 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్లో సమస్యలు పరిష్కరించకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ తెలిపారు. సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో రవి గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో హాస్టల్స్ పునఃప్రారంభమై దాదాపు రెండు నెలలు గడిచిందని చాలామంది విద్యార్థులు తిరిగి సంక్షేమ హాస్టళ్లకు చేరుకున్నారు కానీ హాస్టల్లో సరైన వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సరైన మౌలిక వసతులు లేవని ముఖ్యంగా మరుగుదొడ్లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని పక్క భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. వెంటనే మౌలిక వసతులు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కోడం వెంకటేశం, శ్రీనివాస్, తిరుపతి, వంశీ, రోహిత్ తదితరులు ఉన్నారు.

# సికింద్రాబాద్‌కు అరగంట ఆలస్యం

## ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రయాణికులు





**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జులై 16 (జనంసాక్షి)**
వేములవాడ నుంచి రాష్ట్ర రాజధానికి వెళ్లే ప్రయాణికులు అరగంట ఆలస్యంగా తమ గమ్యాన్ని చేరుకుంటున్నారు. గతంలో వేములవాడ నుంచి సిరిసిల్ల పాత బస్టాండ్ నుండీ నేరుగా సిద్దిపేట హైదరాబాద్ కు బస్సులు వెళ్తుండేవి. కొంతకాలంగా వేములవాడ నుంచి వెళు తున్న ఎక్స్ ప్రెస్, డీలక్స్ సర్వీస్ బస్సులు సిరిసిల్ల పాత బస్టాండ్ నుంచి కొత్త బస్టాండ్ వెళ్లి అక్కడ నుంచి తిరిగి గాంధీ చౌక్ మీదుగా సిద్దిపేట హైదరాబాద్ వెళుతున్నావి. దీంతో సికింద్రాబాద్ అత్యవసరంగా వెళ్లే ప్రయాణికులు, రాజన్న దర్శనం కోసం వచ్చే భక్తులకు గమ్యస్థానం చేరుకోవడంలో తీవ్ర జాప్యం జరుగుతుంది. వేములవాడ నుంచి ప్రతిరోజు ఉదయం 3 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు 50 ట్రిప్పులు బస్సులు సికింద్రాబాద్ వెళు తున్నాయి. గతంలో ఎక్ ప్రెస్స్ సర్వీసులు మాత్రమే వీలున్న సమయంలో కొత్త బస్టాండ్ వెళ్లేవి . ప్రస్తుతం ఎక్స్ప్రెస్ డీలక్స్ బస్సులు తప్పనిసరిగా కొత్త బస్టాండ్ వెళ్లిన అనంతరం సికింద్రాబాద్ వెళ్లాల్సి వస్తుంది.

కొత్త బస్టాండ్ వెళ్లని సిద్దిపేట ఆర్డినరీ బస్సులు...

సిద్దిపేట నుంచి సిరిసిల్ల వేములవాడకు వచ్చేటువంటి ఆర్డినరీ బస్సులు పాత బస్టాండ్ నుంచి తమ గమ్యస్థానానికి చేరుకుంటున్నాయి. కొత్త బస్టాండ్ వెళ్లడం లేదు. ఎక్స్ప్రెస్ డీలక్స్ బస్సులో అత్యవసరంగా వెళ్లే ప్రయాణికులను మాత్రం కొత్త బస్టాండ్ వరకు తిప్పుతుండడంతో ప్రయాణికులు ఒకెంత అసహనానికి గురవుతున్నారు. కొత్త బస్టాండ్ లో హైదరాబాద్ వెళ్లే ప్రయాణికుల కోసం కొన్ని సర్వీసులను ఏర్పాటు చేస్తూ మిగతా బస్సులను నేరుగా హైదరాబాదుకు నడిపించాలని ప్రయాణికుల నుంచి డిమాండ్ ఉంది. ఈ విధంగా చేయడం వలన అటు కొత్త బస్టాండ్ నుంచి వచ్చే ప్రయాణికులకు మరియు వేములవాడ నుంచి హైదరాబాద్ ప్రయాణికులకు ఇబ్బందులు తొలగనున్నాయని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఆర్టీసీ అధికారులు స్పందించి ప్రయాణికుల సమస్యలు తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## అనుమతి పత్రాలు సమర్పించాలంటూ నోటీసులు


OFFICE OF THE MUNICIPAL COUNCIL ARMOOR
DIST: NIZAMABAD
NOTICE

జనంసాక్షి ఎఫెక్ట్

**ఆర్మూర్, జూలై 16 (జనంసాక్షి):** ఎమ్మెల్యే పేరు చెప్పెయ్.. ఎంచక్కా కట్టెయ్..అనే కథనానికి అక్రమ నిర్మాణంపై అధికారులు కళ్ళు తెరిచారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని జర్నలిస్ట్ కాలనీలోని భవన నిర్మాణానికి సంబంధించిన యాజమాన్య పత్రాలు, లింకు పత్రాలు,భవన అనుమతికి సంబంధించిన పత్రాలను సమర్పించాల్సిందిగా మంగళవారం నోటీసులు జారీ చేశారు. భవన నిర్మాణానికి సంబంధించిన కాలం చెల్లిన అనుమతి పత్రాలను సమర్పిస్తారా! అసలు అనుమతి ఉందా! నాలుగంతస్తుల భవనానికి పర్మిషన్ తీసుకున్నారా! మున్సిపల్ అధికారులకు మూడో రోజుల కాల వ్యవధిలో పత్రాలు సమర్పిస్తారా లేదా అని తెలియాల్సి ఉంది.

**మున్సిపల్ అధికారుల ద్వంద వైఖరి**

తప్పించుకు తిరుగువాడు ధన్యుడు సుమతి.. అనేలా మున్సిపల్ అధికారుల తీరు నిదర్శనంగా నిలుస్తుంది. మున్సిపల్ అధికారులు ద్వంద వైఖరిని అవలంబిస్తున్నారా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మున్సిపల్ అధికారులకు గతంలోనే ఇంటి అక్రమ నిర్మాణం పై వారి దృష్టికి వచ్చాయి. ఇవేవీ పట్టనట్లు వారు వ్యవహరించారు. ప్రస్తుతం అధికారులు ప్రమోషన్లు, బదిలీల మార్పుతో బిజీ అని సాకులు చెబుతూ కాలాన్ని గడిపేస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారుల పర్యవేక్షణ లోపమే అక్రమ నిర్మాణాలకు మరో ప్రధాన కారణమని తెలుస్తుంది.

# నాడు ఏకకాలంలో లక్ష.. నేడు 2 లక్షలు

### రైతు ప్రభుత్వం కాంగ్రెస్ సర్కారే..
### రాయికల్ సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హర్షం



**రాయికల్, జులై 16 (జనంసాక్షి) :**
ఆనాడు యూపీఏ ప్రభుత్వం హయాంలో ఏక కాలంలో 1 లక్ష రూపాయల రుణమాఫీ జరిగింది. మళ్ళీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ హయాంలో 2 లక్షల రూపాయలు ఏక కాలంలో రుణమాఫీ చేయడం హర్షించాల్సిన విషయమని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రెండు పర్యాయాలు లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని పేర్కొన్నప్పటికి అది విడతలవారీగా వచ్చేసరికి కేవలం వడ్డీ మాఫీ అమలు కార్యక్రమంగా మిగిలి పోయిందన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితిలో ప్రభుత్వంపై కొంత ఆర్థిక భారంగా భావించినప్పటికీ రైతు సంక్షేమం ప్రధానం కాబట్టి రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్‌లో పేర్కొన్న విధంగా ఎలాంటి ఆంక్షలు లేకుండా కుటుంబం ఒక యూనిట్‌గా ఆగస్టు15 లోపు 2 లక్షల రూపాయలు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయనున్నట్టు తెలిపారు. రేషన్ కార్డు అనేది ఫ్యామిలీ యూనిట్‌ను గుర్తింపు చేయడానికి మాత్రమే. ఉదాహరణకు భార్యాభర్తలు ఉంటారు. భార్య భర్తలకు కలిపి రెండు లక్షల రూపాయలు రుణమాఫీ అవుతుందన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా దీనిపైన క్లారిఫికేష్ ఇచ్చారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేయాలని భావిస్తుంటే.. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా ఇలాంటి చర్యలు లేవన్నారు. రుణమాఫీ అమలు చేయాలన్న సంకల్పం కేవలం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందన్నారు. గతంలో పంటలు నష్టపోయినా ఆదుకున్న పరిస్థితి లేదని, నేడు కాంగ్రెస్ హయాంలో అన్నిరకాలుగా అన్నదాతలకు మేలు చేకూర్చేలా కృషి చేస్తున్నట్టు తెలిపారు. రైతు భరోసాతో పాటు మద్దతు కల్పించేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తదుపరి ఆరు మాసాలలో రాయికల్ మండలంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి పూర్తి చేశామన్నారు.

## వెన్నేపల్లి తుమ్మలచెరువు గండి



**సైదాపూర్, జూలై 16 (జనంసాక్షి) :** మండలం లోని వెన్నేపల్లి గ్రామంలోని తుమ్మల చెరువుకు గండి పడింది. జోరుగా కురుస్తున్న వానలకు భారీగా వరద పోటెత్తడంతో తుమ్మల చెరువుకు గండిపడింది. చెరువుకట్ట తెగే ప్రమాదం ఉందని ముందుగానే పసిగట్టిన గ్రామస్తులు, తాసిల్దార్ దూలం మంజులకు సమాచారం ఇవ్వగా తాహాసిల్దార్ స్పందించి చెరువుకు తాత్కాలికంగా జెసిబి సహాయంతో మరమ్మతులు చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారి రాజలింగం ఆర్ఐ శరత్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి జక్కి తిరుమల కారోబార్ గడ్డం రమేష్ రైతులు పాల్గొన్నారు.

## బిసి స్టడీ సర్కిల్‌లో పోటీ పరీక్షల విద్యార్థులకు పుస్తకాలు



**కరీంనగర్ బ్యూరో, జులై 16 (జనంసాక్షి) :** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని బీసీ స్టడీ సర్కిల్ లో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు బి.ఎన్ రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తకాలను మంగళవారం అందజేశారు. ఫౌండేషన్ చైర్మన్ బి.ఎన్ రావు చేతుల మీదుగా పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... విద్య అనేది చదువుకున్న ప్రతి విద్యార్థికి ఉపాధి అవకాశాలు కల్పిస్తోంది మానవ వనరులు దేశ సంపద చదువుకున్న యువత దేశానికి ఉన్న మానవ వనరులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఐఎంఏ ప్రెసిడెంట్ డా. రాం కిరణ్, ఫౌండేషన్ సెక్రెటరీ డా. ఝాన్సి, బీఎస్పీ స్టేట్ లీడర్, అడ్వకేట్ రాం చందర్, ఫౌండేషన్ మెంబర్ డా. దాదారి శ్రీదేవి, స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రవికుమార్, స్టడీ సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అదనపు గదులను వెంటనే నిర్మించాలి




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 16 (జనంసాక్షి) :** కామారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగత సభను భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మూదాం అరుణ్ మాట్లడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సరిపడా తరగతి గదులను వెంటనే నిర్మించాలని అన్నారు. కళాశాలలో సుమారు 500 మంది కి పైగా విద్యార్థులు ఉంటే కనీసం 10 తరగతి గదులు కూడా లేవని ఇంటర్మీడియట్ రెగ్యులర్ కోర్సుల తోపాటు ఒకేషనల్ కోర్సులు కూడా కామారెడ్డి జూనియర్ కళాశాలలో ఉండడం వల్ల విద్యార్థుల అడ్మిషన్లు పెరిగాయని కాని విద్యార్థులకు సరిపడా తరగతి గదులు లేకపోవడం సరైనది కాదని గతంలో ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నా కూడా సమస్య పరిష్కారం చేస్తలేరని వెంటనే గదుల నిర్మాణం చేపట్టి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ మణికంఠ, నాయకులు రాహుల్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్‌లో ఘనంగా డాజిలే ఉత్సవాలు

• అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి




**కరీంనగర్ బ్యూరో, జులై 16 (జనంసాక్షి) :** విద్యార్థులకు ప్రాథమిక విద్య చాలా విశిష్టమైనదని దాని ప్రభావం విద్యార్థులపై చాలా గొప్పగా, ఫలదాయకంగా ఉంటుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక భగత్‌నగర్‌లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో ప్రపంచ డాజిల్ డే ఉత్సవాలకు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఈ వేడుకలను చాలా వినోదాత్మకంగా ఆలోచింపచేసే విధంగా వివిధ భోదనా పద్ధతుల ద్వారా విద్యార్థుల్లో ఆసక్తిని కలిగించి విషయాలను గుర్తు పెట్టుకునేలా చేశారు. ప్రత్యేకంగా చిన్నారులకు వివిధ రకాల వస్తువల ద్వారా ఆసక్తిని కలిగించి ఉషారుగా చేశారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు సమాజంలో వెలువడుతున్న మార్పుల గూర్చి తెలియజేవల్సిన అవసరం ఎంతగానో ఉందని తెలుపుతూ డాజిల్ డే చాలా వినూత్నమైన వేడుకలని దీని ద్వారా భేదం చూపెట్టే విధానాలు తెలుసుంటారని తెలిపారు. దీని ద్వారా ప్రతిఒక్కరు వారి గ్రహించే శక్తిని పెంపొందించుకోవడమే కాకుండా సమతుల్యానికి తగిన చర్యలు తీసుకుంటారని డాజిల్ డే ద్వారా ప్రతిఒక్కరు ఏ విధంగా ఉషారుగా ఉంటారో తెల్సుకోవడమే కాకుండా వివిధ కార్యకలాపాలను నిర్వర్తించే విధివిధానాలను కూడా తెలుసుకుంటారని చెప్పారు. డాజిల్ డేకు పాఠశాలలో చాలా విశిష్టత ఉందని దీని ద్వారా జీవితాన్ని చాలా గొప్పగా మల్చుకోవచ్చుని చెప్పారు. ప్రత్యేకంగా పాఠశాలలోని తరగతి గదులను చాలా ఆకర్షణీయంగా అలంకరించి విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని పెంపొందించారు. విద్యార్థులు ప్రదర్శించిన ఓ వండర్.. మై వండర్, మై లైఫ్ ఇస్ వండర్ఫుల్, భ్యూటీవుల్ తదీతర నృత్యాలు చాలా ఆకట్టుకున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# పై అధికారులు కించపరుస్తున్నారు!

### తెడ్డు ప్రశాంత్ కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 16 (జనం సాక్షి) :** తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కమిటీ మంగళవారం ఆత్మహత్య చేసుకున్న తెడ్డు ప్రశాంత్ కుటుంబాన్ని కామారెడ్డి మండలం గూడెం గ్రామంలో పరామర్శించారు. తాడ్వాయి మండలంలో ఎంఆర్ఓ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న రికార్డు అసిస్టెంట్ ప్రశాంత్ డిప్యూటీ తాసిల్దార్ వేదింపులకు తట్టుకోలేక డిప్యూటీ తాసిల్దార్ వెంకటేష్ పేరు మీద సూసైడ్ నోటు రాసి ఆత్మహత్య చేసుకున్న సంగతి విధితమే. కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కొత్తొల్ల గంగారం మాట్లాడుతూ వీఆర్ఏ నుండి జూనియర్ అసిస్టెంట్, రికార్డ్ అసిస్టెంట్, అటెండర్ గా వచ్చినటువంటి వారిని చిన్నచూపు చూస్తూ కులం పేరుతో పై అధికారులు కించపరుస్తున్నారని, జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఎస్సీ, ఎస్టి రెవిన్యూ ఎంప్లాయిస్ విధులలో ఎటువంటి సమస్యలు ఎదురైనా అంబేద్కర్ సంఘానికి ఫిర్యాదు చేయవలసిందిగా కోరారు. అధైర్యంతో అనవసరంగా ఆత్మహత్యలు చేసుకోవద్దని డిప్యూటీ తాసిల్దార్ వేధింపులకు మరణించినటువంటి ప్రశాంత్ భార్యకు ఆ ఉద్యోగాన్ని ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును నీరు కార్చకుండా ప్రశాంత్ మృతికి కారణమైనటువంటి డిప్యూటీ తాసిల్దార్ ను రిమాండ్ చేసి ప్రశాంత్ కుటుంబానికి న్యాయం చేయాలని లేకపోతే జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల బాబు, జిల్లా గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి మల్లన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి గైని రాజు, జిల్లా కోశాధికారి పెరుమాండ్ల రాములు, ఉపాధ్యక్షులు యేసు రత్నం,బాంసెఫ్ జిల్లా అధ్యక్షులు సాయి గౌతమ్, జిల్లా కార్యదర్శి సుంకరి సంజీవ్, పాల్గొన్నారు.

## రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ చైర్మన్‌కు శుభాకాంక్షలు



**మంథని (జనంసాక్షి) :** హైదరాబాద్‌లోని మలక్‌పేటలో గల తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్యాలయాల కాంప్లెక్స్‌లో ఇటీవల తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ గా పదవీ భాద్యతలు స్వీకరించిన డాక్టర్ ముత్తినేని వీరయ్య ని జాతీయ వికలాంగుల నెట్వర్క్ అధ్యక్షులు శ్రీ నల్గొండ శ్రీనివాసులు, వికలాంగుల నెట్వర్క్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ ఇనుముల సతీష్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి కాంగ్రెస్ పార్టీ కండువాతో సత్కరించి,పూల బోకే ఇచ్చి శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.

# పార్టీలకతీతంగా అభివృద్ధిని సాధిద్దాం

## బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి



**ఆర్మూర్, జూలై 16 (జనంసాక్షి) :** ఆర్మూర్ ను అన్ని రంగాల్లో పార్టీలకతీతంగా అబివృద్ధిని సాధిద్దామని బీజేపీ ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. ఆర్మూర్ పట్టణంలో మంగళవారం మున్సిపల్ పరిధిలోని పలు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయం వేరు.. అభివృద్ధి వేరన్నారు. ఎన్నికల్లో ఏవరి పార్టీ వారిదని, కాని అభివృద్ధి విషయంలో వచ్చేసరికి మనందిరి అభివృద్ధి పార్టీ అని పేర్కొన్నారు. ఎవరు కూడా కబ్జాలకు,కమీషన్లకు,అవీనితికి పాల్పడద్దన్నారు. ప్రజలు తమ సమస్యలు ఉంటే నేరుగా వచ్చి వివరించాలన్నారు. మున్సిపల్ నూతన భవన నిర్మాణంకు సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి నిధులు మంజూరుకు కృషి చేస్తానన్నారు.

**మున్సిపల్ ముఖద్వారం ప్రారంభం**


ఆర్మూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన ముఖద్వారంను ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ వన్నెల దేవి లావణ్య శ్రీనివాస్ ఎమ్మెల్యేకు సాదర స్వాగతం పలికారు. అలాగే రైతు బజార్లో నిర్మించిన మడిగెలను పరిశీలించారు. మడిగెల కేటాయింపు పారదర్శకత ఉండాలని, ఇష్టం వచ్చినవారికి ఇవ్వదన్నారు. రైతుబజర్ లో మధ్యలో మరో రెండు షెడ్డులు నిర్మించాలని సర్వసమాజ్ సభ్యులు ఎమ్మెల్యేను కోరారు. అలాగే పట్టణ శివారులో వనోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ప్రతిక్కరు మొక్కలు నాటి రానున్న తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించాల్సిన బాధ్యతల అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ షేక్ మున్ను, కమిషనర్ రాజు, కౌన్సిలర్లు బండారి ప్రసాద్, లిక్కీ శంకర్ గంగామోహన్ చక్రు, బాదాం రాజ్ కుమార్, బారడ్ రమేష్, వనం శేఖర్, రింగుల భారతి భూషణ్, అతిక్, జహీర్ అలీ, ఆకుల శ్రీనివాస్, ఆకుల రాము, కాశీరాం, ఇట్టడి నర్సారెడ్డి, లింబాద్రి గౌడ్, సుంకరి రంగన్న, శివ, మున్సిపల్ మాజీ చైర్మన్ కంచెట్టి గంగాధర్, నాయకులు కలిగోట గంగాధర్, కవిత పోశెట్టి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం మత్తులో ఉరేసుకుని ఆత్మహత్య



**రుద్రంగి, జూన్ 16 (జనంసాక్షి) :** రుద్రంగి మండల కేంద్రంలోని నేవురుపల్లికి చెందిన నేవూరి ఆంజనేయులు (28) అనే యువకుడు మద్యం మత్తులో ఇంటికి వచ్చి భార్యను కొట్టాడు. గొడవ చేసుకుని కుటుంబ కలహాలతో జీవితం మీద విరక్తి చెంది పిల్లల కోసం ఇంటిలో కట్టిన ఉయ్యాలకి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. బాధితుని భార్య నేవూరి మమత ఫిర్యాదుపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై అశోక్ తెలిపారు.

## మాజీ సీఎంను కలిసిన ఆశన్నగారి జీవన్‌రెడ్డి



**ఆర్మూర్, జూలై 16 (జనంసాక్షి):** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి మాజీ సీఎం కేసీఆర్ ను ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి రాజేశ్వర్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆర్మూర్ నియోజకవర్గంలోని పార్టీకి సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారని వారన్నారు. పార్టీలోని కార్యకర్తలకు,నాయకులకు అండగా నిలుస్తూ పార్టీని బలోపేతం చేయాలని సూచించినట్లు వారు తెలిపారు.

## విద్యార్థులపై సీఎం చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

### బీజేపీ అధికార ప్రతినిధి సంపత్ యాదవ్



**కీసర, జులై 16 (జనంసాక్షి) :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగ యువకులు, విద్యార్థులపై చేసిన వ్యాఖ్యలపై భాజపా మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి గాలి సంపత్ యాదవ్ తీవ్రంగా మండిపడ్డారు. విద్యార్థులు, నిరుద్యోగులపైన వ్యాఖ్యలను సీఎం వెంటనే ఉపసంహరించుకొని యువతకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. నిర్లక్ష్యంగా ముఖ్యమంత్రి తన స్థాయికి దిగజారి అత్యంత అవమానించేలా మాట్లాడుతున్నారన్నారు. అందుకే తెలంగాణ యువత భగ్గుమంటుందని గుర్తు చేశారు. 8 నెలల్లో ఇప్పటిదాకా ఒక్క నోటిఫికేషన్ ఇయ్యని సీఎం, మిగిలిన నాలుగు నెలల్లో ఏవిధంగా రెండు లక్షల నోటిఫికేషన్లు ఇస్తారో చెప్పాలి అని ప్రశ్నించారు ? విద్యార్థులతో నిరుద్యోగులతో కలిసి బీజేపీ కొట్లాడుతాం, ఇది రాజకీయ పార్టీల సమస్య కాదు... లక్షలాదిమంది యువతకు సంబంధించిన అంశం, సీఎం రేవంత్ రెడ్డి ఈగోకి, బేషజాలకు పోకుండా తన వ్యాఖ్యలకి క్షమాపణ చెప్పాలి, రేవంత్ రెడ్డి ఇంకా ప్రతిపక్షంలో ఉన్నట్లుగానే మాట్లాడుతున్నాడు. ఆయన ముఖ్యమంత్రిని అనే విషయాన్ని గుర్తుంచుకొని మాట్లాడితే ఆయనకే మంచిది, రేవంత్ రెడ్డికి సత్తా ఉంటే చిత్తశుద్ధి ఉంటే ఉద్యోగాలపైన, నోటిఫికేషన్లపైన, జాబ్ క్యాలెండర్‌పైన శ్వేతపత్రం ప్రకటించాలి. నిరుద్యోగులు అడుగుతున్న డిమాండ్లను వెంటనే సానుకూలంగా నిర్ణయం తీసుకోవాలి అన్నారు.

## రొమ్ము క్యాన్సర్‌ను గుర్తించడంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్

### మహిళల్లో మరణాలకు రొమ్ము క్యాన్సర్ ప్రధాన కారణం

### అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్ కన్సల్టెంట్, బ్రెస్ట్, జనరల్ సర్జన్ డాక్టర్ గీతిక వకాటి

**హైదరాబాద్ (జనంసాక్షి) :** రొమ్ము క్యాన్సర్‌ను గుర్తించడంలో 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్' పాత్ర అమోఘమని అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్ (కొండాపూర్) కన్సల్టెంట్, బ్రెస్ట్, జనరల్ సర్జన్ డాక్టర్ గీతిక వకాటి తెలిపారు. కచ్చితత్వంలోనూ సామర్థ్యంలోనూ ఎంతో పురోగతి కలదన్నారు. ప్రపంచంలో మహిళల మరణాలకు రొమ్ము క్యాన్సర్ ప్రధాన కారణం అన్నారు. ఈ ఆవిష్కరణలు ఎందరో ప్రాణాలను కాపాడటంలో సహాయ పడనున్నాయని పేర్కొన్నారు. రొమ్ము క్యాన్సర్ గుర్తింపులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అప్లికేషన్ ఇమేజింగ్ విశ్లేషణలో సహాయపడుతుందని తెలిపారు. సంప్రదాయ మామోగ్రఫీ ముందుగా గుర్తించడానికి కీలకమైన సాధనమన్నారు. ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అల్గారిథమ్‌ల ద్వారా అది పెంచబడుతుందన్నారు. డేటాసెట్‌లపై శిక్షణ పొందిన ఈ అల్గారిథమ్‌లు మామోగ్రామ్‌లలోని సూక్ష్మ అసాధారణతలను కచ్చితత్వంతో గుర్తించగలవన్నారు. రేడియాలజిస్టులు మిస్ అయిన క్యాన్సర్‌లను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గుర్తించగలదన్నారు. తద్వారా ప్రతికూలతలను తగ్గించవచ్చన్నారు. ఇది రోగులకు భరోసా ఇస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయని తెలిపారు. 3డీ మామోగ్రఫీ లేదా టోమోసింథసిస్ ఆగమనం. రొమ్ము కణజాలం విజువలైజేషన్‌ను మెరుగుపరిచిందని వివరించారు. ఇది మరింత సంక్లిష్టమైన డేటాను కూడా ఉత్పత్తి చేస్తుందన్నారు. ఈ 3డీ చిత్రాలను విశ్లేషించడంలో



రేడియాలజిస్టులకు వివరణాత్మక అంతర్దృష్టులను అందించడంలో, ఆందోళన కలిగించే ప్రాంతాలను హైలైట్ చేయడంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అత్యుత్తమంగా ఉందన్నారు. ఎంఆర్ఐ స్కాన్‌లలోని అప్లికేషన్లు రొమ్ము క్యాన్సర్‌ను గుర్తించడాన్ని మెరుగుపరుస్తున్నాయని తెలిపారు. రేడియాలజిస్టులకు సెకెండ్ ఒపినియన్ అందించడంతో రోగ నిర్ధారణను క్రాస్-వెరిఫై చేయడంలో సహాయపడతాయని పేర్కొన్నారు. ఇది విశ్వసించే ఫలితాలకు దారి తీస్తుందన్నారు. అనవసరమైన బయాప్సీల కారణంగా రోగులపై మానసిక, ఆర్థిక భారాన్ని తగ్గిస్తుందని తెలిపారు.

వైద్య సదుపాయాలు పరిమితంగా ఉన్న ప్రాంతాలలో పోర్టబుల్ ఇమేజింగ్ పరికరాలతో కూడిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మొబైల్ హెల్త్ యూనిట్లు రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్‌ను మరింత అందుబాటులోకి తెస్తున్నాయని తెలిపారు. ఈ యూనిట్లు రిమోట్ ఏరియాల్లో స్క్రీనింగ్‌లను నిర్వహించగలవని తెలిపారు. అల్గారిథమ్‌లు తక్షణ విశ్లేషణ, సిఫార్సులను అందిస్తాయన్నారు. ఈ ఆవిష్కరణ ఆరోగ్య సంరక్షణ యాక్సెస్‌లో అంతరాన్ని తగ్గిస్తుందన్నారు. ఎక్కువ మంది మహిళలు సకాలంలో స్క్రీనింగ్ పొందేలా చూస్తుందన్నారు. రొమ్ము క్యాన్సర్‌ను గుర్తించడంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏకీకరణ ఇంకా ప్రారంభ దశలోనే ఉందన్నారు. ఇప్పటివరకు ఉన్న పురోగతి ఆశాజనకంగా ఉందని తెలిపారు. పరిశోధనలు, అభివృద్ధి దీని సామర్థ్యాలను మరింత మెరుగుపరుస్తుందని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రొమ్ము క్యాన్సర్ గుర్తింపు, చికిత్సను మార్చడానికి సిద్ధంగా ఉందని తెలిపారు.



Dr Geethika Vakati
Consultant, Breast and General Surgeon,
Apollo Cradle & Children's Hospital, Kondapur

రోగులకు, ఆరోగ్య సంరక్షణ ప్రదాతలకు ఇది కొత్త ఆశను అందిస్తుందన్నారు. నిరంతర అభివృద్ధితో రొమ్ము క్యాన్సర్ సంరక్షణ, భవిష్యత్తు ప్రకాశవంతంగా కనిపిస్తుందన్నారు. కచ్చితమైన ఔషధం, మెరుగైన ఫలితాలతో కొత్త శకానికి నాందిగా చెప్పొచ్చన్నారు.

## మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో గంజాయి పట్టివేత




**మంచిర్యాల (జనంసాక్షి) :** రైలులో అక్రమంగా తరలిస్తున్న 24 కిలోల గంజాయిని మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో జీఆర్పీ పోలీసులు పట్టుకున్నారు. జీఆర్పీ ఎస్సై సుధాకర్ ఆధ్వర్యంలో సిబ్బంది సోమవారం రాత్రి రైల్వే స్టేషన్‌లో తనిఖీ చేస్తుండగా ఒడిస్సాకు చెందిన రాంచంద్ర స్వైన్ వద్ద రూ. 608500 విలువ చేసే గంజాయి స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు కన్హ బాలాజీ స్వైన్ పరారీలో ఉన్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్ కు తరలించారు

## రాబోయే బడ్జెట్‌లో ఆరోగ్య సంరక్షణ రంగానికి ప్రాధాన్యత

### అపోలో హాస్పిటల్స్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతా రెడ్డి



**హైదరాబాద్ (జనంసాక్షి) :** ప్రభుత్వం త్వరలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో ఆరోగ్య సంరక్షణ రంగానికి ప్రాధాన్యత ఇస్తుందన్న ఆశాభావంతో ఉన్నామని అపోలో హాస్పిటల్స్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతా రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఫిబ్రవరిలో 2024-25 లో ప్రవేశ పెట్టిన మధ్యంతర బడ్జెట్ ప్రివెంటివ్ కేర్, మహిళల ఆరోగ్యం, మౌలిక సదుపాయాల విస్తరణ, పిల్లల అభివృద్ధిపై దృష్టి పెట్టిందన్నారు. ఇది ఆరోగ్యకరమైన భవిష్యత్తు వైపు గణనీయమైన పురోగతిని సూచిస్తుందని తెలిపారు. రాబోయే బడ్జెట్ ఈ విధానాన్ని కొనసాగిస్తుందన్న నమ్మకం ఉందన్నారు. గర్భాశయ క్యాన్సర్ నివారణకు 9 నుంచి 14 ఏళ్ల బాలికలకు వ్యాక్సినేషన్ ప్రోత్సహించడం ప్రధాన ప్రకటనలలో ఒకటన్నారు. ఇది మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ముఖ్యమైన దశను సూచిస్తుందన్నారు. ఈ కార్యక్రమాలకు ప్రభుత్వం మద్దతు ఇస్తుందని ఆశిస్తున్నామన్నారు. ఇంకా యూ - విన్, మిషన్ ఇంద్రధనుష్ వంటి కార్యక్రమాలను ప్రోత్సహించాలన్నారు. గ్రామీణ, మారుమూల ప్రాంతాలలో ఆరోగ్య సేవలు మెరుగుపడాలంటే మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం చాలా కీలకమన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రభుత్వం నుంచి మరింత సహకారం అందుతుందని భావిస్తున్నామని తెలిపారు.

## కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ కుట్ర హేయం




**కొడంగల్, జులై16 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న కుట్రలపై కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జ్ తిరుపతిరెడ్డి ఆదేశాల మేరకు కొడంగల్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో విలేకర్ల సమావేశ ఏర్పాటు చేయడానికి జరిగింది.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణం రాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు రెడ్డి శీను ఓయు జెఏసి, కౌన్సిలర్ శంకర్ నాయక్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయినా 6 మాసల్లోనే నిరుద్యోగుల సమస్యల దృష్టిలో పెట్టుకొని 30 వేల ఉద్యోగ అవకాశాలు కల్పించి నిరుద్యోగ బతుకుల్లో వెలుగులు నింపే ప్రయత్నంలో ఉందనీ అన్నారు.ఇప్పుడు డిఎస్సి, గ్రూప్2, గ్రూప్3, ఎగ్జామ్స్ నిర్వహణ కార్యక్రమం ముందుకు తీస్కొని పోతున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేటీర్ చేస్తున్నా విష ప్రచారంను నిరుద్యోగ యువత నమ్మవద్దు అన్నారు. గత పది యేండ్ల నుండి నిరుద్యోగులు ఉద్యోగం కోసం ఎదురు చూస్తూ ఎగ్జామ్స్ నిర్వహణ కోసం వేల మంది ఎదురు చూస్తున్నారు,ఇలాంటి తరుణంలో కొందరు రాజకీయ ప్రయోజనం కోసం బిఆర్ఎస్ పార్టీ కొందరు నాయకులు ప్రభుత్వంపై కక్ష కట్టి చేస్తున్నా కుట్రను నిరుద్యోగ యువత గ్రహించి ప్రజల కోసం నిరుద్యోగ యువత బాగు కోసమే పని చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వనికి అండగా ఉండాలి అని విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శంకర్ నాయక్,కొడంగల్ ఎస్టి సెల్ అధ్యక్షుడు తార్య నాయక్,ఎన్ఎస్ యుఐ అధ్యక్షుడు అనిల్, భీమ రాజు,ఆశ్వక్,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సిరులతల్లిని కాపాడుకుందాం



**మందమర్రి (జనంసాక్షి) :** బొగ్గు బ్లాక్‌ల వేలానికి వ్యతిరేకంగా సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మందమర్రి జి.ఎం. ఆఫీసు ముందు ధర్నా నిర్వహించి, తదనంతరం మందమర్రి జి.ఎంకు మెమోరాండం అందించారు. బొగ్గు బావుల ప్రైవేటీకరణ ఓపెన్ టెండర్ల రద్దుకై రాష్ట్ర ప్రభుత్వం ఓపెన్ టెండర్లలో పాల్గొనకుండా కేంద్ర ప్రభుత్వ విధానాన్ని అడ్డుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. సింగరేణిలో 139 సంవత్సరాల అపార అనుభవం ఉన్న సింగరేణి సంస్థకే సింగరేణి బొగ్గు బావులను కేటాయించాలి. వేలాన్ని రద్దుచేసి సింగరేణికే కేటాయించాలని అందుకు కార్మిక సంఘాలన్నీ ఒక తాటిపై వచ్చి సింగరేణి కార్మికుల పరిశ్రమ అయినా సింగరేణి కాపాడుకొనుటకు పోరాటం చేయుటకు భాగస్వాములు కావాలని సింగరేణి కార్మికులకు పిలుపునిస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ సెక్టార్లను కార్పోరేట్ శక్తులకు అప్పనంగా అప్పజెప్పుటకు కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చి రాష్ట్ర ప్రభుత్వంతో సింగరేణి ఓపెన్ టెండర్లలో పాల్గొనేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఈ వేలం పాటకు పాల్గొనాలని చెప్పడం తెలంగాణ రాష్ట్ర ప్రజల గుండెకాయలాంటి సింగరేణిని నిర్వీర్యం చేయడమే అవుతుంది. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన కేంద్రప్రభుత్వం తెలంగాణ పరిశ్రమలను ఆదాని అంబానీలకు ఏజెంట్‌గా మారడాన్ని కార్మిక వర్గం ప్రతిఘటించాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఖండిస్తుంది. సింగరేణిలో ఉన్న కార్మిక సంఘాలు అన్ని ఒక తాటిపైకి వచ్చి ఐక్యంగా ఏర్పడి వేలం పాటను వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కమిటీ తీర్మానించింది. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక కన్వీనర్ కామ్రేడ్ రియాజ్ అహ్మద్, హెచ్ఎంఎస్ ప్రెసిడెంట్ జక్కుల నారాయణ, మందమర్రి వైస్ ప్రెసిడెంట్ జక్కినబోయిన శ్రీనివాస్, కేంద్ర నాయకులు వెల్దిసుదర్శన్, పార్వతి రాజిరెడ్డి, బోనాల శ్రీనివాస్, టీఎన్‌టీయూసీ నాయకులు సంజయ్ కుమార్, గద్దల నారాయణ, మణిరాంసింగ్, తెలంగాణ ఉద్యోగుల సంఘం నీరేటి రాజన్న, మిట్టపల్లి కుమారస్వామి, జయ్పాల్, ఐఎఫ్‌టీయూ టి.శ్రీనివాస్, జాఫర్, ఎఐఎఫ్టియు రాములు, పోచమల్లు, సురేందర్, ఎం రాములు పాల్గొన్నారు.



## విశ్వకర్మలకు నామినేటెడ్ పోస్టులు కేటాయించాలి

### ఈటలను కలసిన అఖిలభారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ శాఖ అధ్యక్షుడు జగన్నాథం



**ఎల్బీనగర్, జులై16, (జనంసాక్షి) :** విశ్వకర్మలకు నామినేటెడ్ పోస్టులు కేటాయించాలని అఖిలభారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు కౌలె జగన్నాథం మల్కాజ్గిరి గౌరవ పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ కు విశ్వ కర్మలు అయినా కమ్మరి, వడ్రంగి, కంచరి, ఔసలి, శిల్పి పేర్లతో పిలువబడుతున్న వారి ఆర్థిక పరిస్థితుల గురించి చేతివృత్తులు మెరుగుపరుచుకునేలా సహాయ సహకారాలు అందించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. వినతి పత్రం పూర్వకంగా ఆయన ప్రభుత్వానికి ప్రభుత్వ ప్రతినిధులకు పలు డిమాండ్లను ఏకరు పెట్టడం జరిగింది. అందులో మొదటి డిమాండ్ విశ్వకర్మ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి పాలకమండలి నియమించి ప్రతి సంవత్సరము 1000 కోట్లు రూపాయల బడ్జెట్ కేటాయింపు చేసి ఖర్చు చేయాలి రెండవ డిమాండ్ 55 సంవత్సరాలు నిండిన ప్రతి కళాకారులకు 5000 పెన్షన్ రూపాయలు ఇవ్వాలి మూడు ప్రమాదవశాత్తు చనిపోయిన ఆత్మహత్యలు చేసుకున్న వారి కుటుంబాలకు ఎక్స్గ్రేషియా కింద 10 లక్షల రూపాయలు ఇవ్వాలి నాలుగు విశ్వకర్మ చేతివృత్తిదారులకు ఆధునిక యంత్రాల వినియోగంలో శిక్షణ ఉపాధి కల్పన మార్కెట్ సౌకర్యం ప్రైవేట్ కార్పొరేట్ రంగంలో ఉద్యోగ వ్యాపార అవకాశాలు కల్పించాలి ఐదు బ్యాంకు షూరిటీ లేకుండా కనీసం 25 లక్షల వరకు వ్యక్తిగత రుణం ఇప్పించాలి విశ్వకర్మ సహకార సంఘాలను ఏర్పాటు చేయాలి విశ్వకర్మలకు రాజకీయంగా నామినేటెడ్ పదవులు ఇవ్వాలి విశ్వకర్మలకు సామాజిక న్యాయం సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధతో అసెంబ్లీలో చర్చ జరపాలి సెప్టెంబర్ 17 విశ్వకర్మ జయంతి కార్యక్రమంలో గౌరవ ముఖ్యమంత్రి పాల్గొన్నారు ప్రకటించాలి సెప్టెంబర్ 17 విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రతిభా కనబరిచిన విశ్వకర్మ వృత్తిదారులకు గౌరవ పురస్కారాలు ఇవ్వాలి అన్ని జిల్లా కేంద్రంలో విశ్వకర్మ భవన నిర్మాణానికి రెండు ఎకరాల స్థలం 30 కోట్ల రూపాయలు ఇవ్వాలి రాష్ట్ర రాజధానిలో కేటాయించిన ఐదు ఎకరాల స్థలంలో 200 కోట్ల రూపాయలు కేటాయించి అన్ని వసతులతో కూడిన విశ్వకర్మ భవనంలో రాష్ట్ర ప్రభుత్వమే నిర్మించాలి విశ్వకర్మ కార్పొరేషన్ చైర్మన్ పదవి డైరెక్టర్ మా కులస్తులను నియమించగలరని నామినేటెడ్ పోస్టులు ఇప్పించగలరని మనవి చేస్తూ విజ్ఞాపన పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకోజు లింగాచారి, కోశాధికారి ఆవంచ మురళి, కనపర్తి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసీ బ్యాంక్ అస్యూరెన్స్ కోసం ఐడీఎఫ్‌సీతో టైఅప్




**ముంబై (జనంసాక్షి) :** 2047 నాటికి అందరికీ జీవిత బీమా కవరేజీని అందించడానికి బ్యాంక్ అష్యూరెన్స్ సహకారాన్ని పెంచే దాని ప్రయత్నాన్ని కొనసాగిస్తూ, ఎల్ఐసీ దేశంలోని అత్యుత్తమ సాంకేతికంగా అభివృద్ధి చెందిన, ఆశాజనకమైన బ్యాంకులలో ఒకటైన ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్, కార్పొరేట్ ఏజెన్సీ కింద టై-అప్ చేసింది. ఈ మేరకు జూలై 16న ఒప్పందం కుదిరింది. ఈ టై-అప్ ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ కోటి కంటే ఎక్కువ మంది కస్టమర్‌లను సులభతరం చేస్తుంది. వారు ఇప్పుడు బ్యాంక్ ద్వారా ఎల్ఐసీ పాలసీలను కొనుగోలు చేయగలరు. డిజిటల్ ఆన్-బోర్డింగ్ ప్రయాణం ఇప్పటికే ప్రారంభమైంది. వినియోగదారులు ఎల్ఐసీ పాలసీలను ఆన్‌లైన్‌లో కొనుగోలు చేయగలుగుతారు. బ్యాంక్ వెబ్‌సైట్‌ను సందర్శించడం ద్వారా. ఆన్‌లైన్‌లో 95% కంటే ఎక్కువ లావాదేవీలు జరుగుతున్న టెక్-అవగాహన ఉన్న బ్యాంక్, బ్యాంక్ కస్టమర్‌లు తమ విభిన్న జీవిత బీమా అవసరాల కోసం ఎండ్ టు ఎండ్ సొల్యూషన్‌ను కలిగి ఉండటం గొప్ప అనుభవం. 3600 కంటే ఎక్కువ బ్రాంచ్‌లు, ఎల్ఐసీ శాటిలైట్ ఆఫీసులు, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ 1000కి పైగా బ్రాంచ్‌ల విస్తారమైన నెట్‌వర్క్ సంయుక్త బలం, దేశవ్యాప్తంగా జీవిత బీమా వ్యాప్తిని సులభతరం చేస్తుంది. అందించే లక్ష్యాన్ని సాధించడంలో ఇది చాలా దోహదపడుతుంది. 2047 నాటికి అందరికీ జీవిత బీమా రక్షణ. దేశంలోని ప్రధాన బీమా సంస్థ అయినందున, ఎల్ఐసి యాన్యుటీ, యులిప్, సేవింగ్స్. టర్మ్ ఇన్సూరెన్స్‌తో కూడిన వివిధ రకాల ఉత్పత్తులు సమాజంలోని అన్ని విభాగాల కోసం ప్రణాళికలను కలిగి ఉంది. ఈ సందర్భంగా ఎల్ఐసీ ఎండీ ఆర్ దొరైస్వామి మాట్లాడుతూ.. ఈ 2 సంస్థల కలయికతో ఐడీఎఫ్ సీ ఫస్ట్ బ్యాంక్ డిజిటల్ అవగాహన కలిగిన కస్టమర్‌లకు ఎల్ఐసి యొక్క విస్తృత ఎంపిక ఆకర్షణీయమైన ఉత్పత్తులను అందిస్తామని అన్నారు.

## లైంగిక దాడికి పాల్పడిన ఉపాధ్యాయుని కఠిన శిక్షించాలి

### కిరణ్ ఇంటర్నేషనల్ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కార్తీక్, రాథోడ్ సంతోష్ డిమాండ్




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జులై 16 (జనంసాక్షి) :** ఒక్కటవ తరగతి విద్యార్థినిపై లైంగిక దాడికి పాల్పడిన నృత్య ఉపాధ్యాయుని కఠినంగా శిక్షించాలి. బోడుప్పల్ లో ఉన్న కిరణ్ ఇంటర్నేషనల్ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి. ఘటనపై నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న విద్యాశాఖ అధికారులు, పాఠశాల యాజమాన్యంపై కేసు నమోదుచేయాలి. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కార్తీక్, రాథోడ్ సంతోష్ డిమాండ్ చేశారు. బోడుప్పల్ పరిధిలో ఉన్న కిరణ్ ఇంటర్నేషనల్ పాఠశాలలో విద్యార్థినిపై జరిగిన లైంగిక దాడిపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కార్తీక్, రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ.. ఎంతో నమ్మకంగా పాఠశాలకు విద్యార్థినీయులను పంపిస్తే, చదువు చెప్పవలసిన టీచర్స్ లైంగిక దాడి చేయడం సిగ్గుచేటు అన్నారు. విద్యార్థిని తల్లిదండ్రులకు న్యాయం చేయాలి, చిన్నారి పై లైంగిక దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని చెప్పారు. పాఠశాలల్లో ఎప్పటినుంచో అమ్మాయిలు వేధింపులకు గురవుతున్నారు, ఏమో అని అనుమానాలు వ్యక్తం చేశారు. కిరణ్ ఇంటర్నేషనల్ పాఠశాలపై సమగ్ర విచారణ జరిపించి, యజమాన్యాన్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అమ్మాయిలపై జరుగుతున్న వేధింపుల పై అధికారులు నిరంతరం పాఠశాలను పర్యవేక్షణ చేస్తూ అవగాహన సదస్సులు విచ్చలవిడిగా నిర్వహించాలని కోరారు. డ్రగ్స్,మందు మత్తులో ఉంటూ చిన్న, పెద్ద తేడా లేకుండా చిన్న పాప నుండి ముసలమ్మల దాకా లైంగిక దాడి తెలంగాణ రాష్ట్రంలో విపరీతంగా జరుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకొని మహిళలకు, అమ్మాయిలకు రక్షణ కల్పించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఒకటో తరగతి చిన్నారిపై లైంగిక దాడి ఇటువంటి ఘటనలు జరగడం బాధాకరం. ఘటనకు కారణమైన కిరణ్ ఇంటర్నేషనల్ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని, దీనికి పూర్తి బాధ్యత యాజమాన్యమే వహించాలని, పాఠశాలలో పని చేస్తున్న సిబ్బందిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉంచాలని, రాష్ట్ర ప్రభుత్వం కూడా విద్యాసంస్థలో ఇటువంటి ఘటనలు జరగకుండా, అవగాహన సదస్సు నిర్వహించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వమే ఒక ప్రత్యేక కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివ, నితీష్, రమణ, ప్రశాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌కు వెళ్లినా అన్యాయమే..!?

- ఫిర్యాదు చేశారని కక్ష సాధింపా..?
- ఆస్తి తగాదాల్లో అగ్రిమెంట్లు రాయిస్తారా..?
- ఏన్కూరు ఎస్సై రవికుమార్ నుండి రక్షించండి
- సీపీకి బాధితుల ఫిర్యాదు

**ఖమ్మం జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) :** తమపై దాడి చేసి కాలు విరగ్గొట్టారు.. మాకు అన్యాయం జరిగింది.. న్యాయం చేయండి అని పోలీస్ స్టేషన్‌కు వెళితే.. మళ్లీ అన్యాయమే చేశారని ఆరోపిస్తోంది ఓ కుటుంబం.. ఏన్కూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ రవికుమార్‌పై గతంలో ఖమ్మం పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశామనే అక్కసుతో తమపై కక్ష సాధింపుకు పాల్పడుతున్నాడని బాధితులు ఆరోపిస్తున్నారు. ఎటువంటి అధికార, ఆర్థిక బలం లేని తాము ఆయన కక్ష సాధింపుకు బలైపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏన్కూరు ఎస్సై రవికుమార్ వ్యవహార శైలిపై ఏన్కూర్ గ్రామానికి చెందిన దుగ్గిరాల దుర్గ అనే మహిళ ఖమ్మం పోలీస్ కమిషనర్ కు మంగళవారం ఫిర్యాదు చేసింది. ఫిర్యాదులు ఆమె పేర్కొన్న వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఏన్కూరు గ్రామానికి చెందిన దుగ్గిరాల దుర్గ భర్త నాగేశ్వరరావు వారి స్థలంలో వేసుకున్న రేకులను వారి బంధువులు దుగ్గిరాల సుధాకర్, బాలరాజు, నాని కలిసి తొలగిస్తున్నారు. తన స్థలంలో వేసుకున్న రేకులను ఎందుకు తొలగిస్తున్నారు అంటూ నాగేశ్వరరావు వారిని ప్రశ్నించగా వారు ఘర్షణకు దిగారు. ఈ ఘర్షణలో నాగేశ్వరరావు కుడికాలను విరగ్గొట్టారు. ఈ విషయమై ఏన్కూరు పోలీస్ స్టేషన్లో భార్యాభర్తలు ఫిర్యాదు చేశారు. అయితే గతంలో స్టేషన్ ఎస్ఐ రవికుమార్ పై ఈ కేసు విషయంలోనే ఖమ్మం పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేసి ఉన్నారు. ఈ విషయాన్ని మనసులో పెట్టుకున్న ఎస్సై వారి ప్రత్యర్థులకు సహకరిస్తూ బలమైన సెక్షన్లు నమోదు చేయకుండా, బాధితులను బెదిరించి ఆస్తి తగాదాల విషయంలో అగ్రిమెంట్ రాయించాడు. వారికి ఎదురు తిరిగే ధైర్యం లేక బాధితులు మనోవేదనకు గురయ్యారు. ఉన్నతాధికారులు ఈ విషయంలో జోక్యం చేసుకొని తమకు న్యాయం చేయాలని, ప్రత్యర్థుల నుండి తమకు రక్షణ కల్పించి, వారికి సహకరిస్తున్న ఎస్ఐ రవికుమార్ పై చర్యలు తీసుకోవాలని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు.





## గుంతల రోడ్డుతో.. ప్రయాణం దుర్భరం

- ప్రజాప్రతినిధి ప్రశ్నించినా పట్టించుకునే నాధుడే లేడు
- అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లిన పరిష్కారం లేదు
- కౌన్సిలర్ కొత్త సురేఖ భాస్కర్ గౌడ్ ఆవేదన

**కీసర, జులై 16 (జనంసాక్షి) :** దమ్మాయిగూడ మున్సిపాలిటీ లోని బండ్లగూడ నుంచి రాజీవ్ గృహకల్ప కాలనీ వెళ్లే రోడ్డు గుంతలు పడి అధ్వానంగా మారింది. ఈ రోడ్డుపై ప్రయాణమంటేనే వాహనదారులు నరకం అనుభవిస్తున్నారు. ప్రతిరోజు బండ్లగూడ నుండి ఆర్జీకే కాలనీకి వందలాది మంది వాహనదారులు వెళుతుంటారు. రోడ్డుపై గుంతలు తప్పించబోయి, చాలామంది ప్రమాదం బారినపడుతున్నారు. ఇదే విషయమై మున్సిపల్ అధికారులకు, రాంకీ సంస్థ వారికి, స్థానిక కౌన్సిలర్ కొత్త సురేఖ భాస్కర్ గౌడ్ ఎన్నోసార్లు విన్నవించుకున్న, అధికారుల్లో ఎలాంటి చలనం కలగడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మీ చావు మీరు చావండి అన్నట్టుగా వ్యవహరిస్తూ, రోడ్డు మరమ్మతులను పట్టించుకునే వారే కరువయ్యారన్నారు. ఒక ప్రజాప్రతిని నేను ప్రశ్నిస్తూనే, సమస్య పరిష్కారం కావడం లేదు, సామాన్య ప్రజల పరిస్థితి అర్థం చేసుకోగలరు. వాళ్ళు అడిగినా పట్టించుకునే నాధుడే కరువయ్యారు..ఈ రోడ్డుపై ప్రయాణించే ఆర్జీకే కాలనీ, బండ్లగూడ వాసులు, తదితర ప్రజలు రోడ్డు దుస్థితిని తలుచుకుంటూ, అధికారులు, ప్రభుత్వం పై దుమ్మెత్తి పోస్తున్నారు. ప్రతిరోజు ఈ దారిగుండా చెత్త లారీలు డంపింగ్ యార్డ్ కు వందల సంఖ్యలో రాకపోకలు సాగిస్తున్నాయి. ఇప్పటికైనా సమస్యను పట్టించుకుని, ప్రమాదాల బారినుండి రక్షించాలని అధికారులను స్థానిక కౌన్సిలర్, వివిధ కాలనీవాసులు, ప్రజాసంఘాల నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు చలనం వస్తుందా లేదా వేచి చూడాలి.





జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
17 జూలై 2024

## సింగరేణి బొగ్గు వినియోగదారులతో
# సమన్వయానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు

- ఇతర కంపెనీతో పోలిస్తే సింగరేణి లో వినియోగదారులకు ఎన్నో వెసులుబాట్లు
- వినియోగదారులు కాదు.. మా ప్రగతి భాగస్వామ్యులు
- వినియోగదారుల సూచనలపై తక్షణ చర్యలు
- ఈ-వేలం వినియోగదారులతో సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరామ్

(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి)



రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్న అనేక పరిశ్రమలకు బొగ్గునందిస్తున్న సింగరేణి సంస్థ తన వినియోగదారులపట్ల స్నేహపూరితంగా వ్యవహరిస్తుందని, వారిని వినియోగదారులుగా కాకుండా ప్రగతి భాగస్వాములుగా గుర్తిస్తోందని, వారి సౌకర్యం కోసం ఒక ప్రత్యేక సమన్వయ సెల్ ను కూడా ఏర్పాటు చేస్తున్నామని సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండి ఎన్.బలరామ్ పేర్కొన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో మంగళవారం సాయంత్రం జరిగిన ఈ-వేలం (ఈ ఆక్షన్) వినియోగదారులు, వ్యాపారుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. సింగరేణి బొగ్గుని వినియోగిస్తున్న సుమారు 80 కంపెనీలకు సంబంధించిన ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొని తమ తరపున కొన్ని సూచనలు చేయగా దీనిపై వెంటనే స్పందించిన సంస్థ ఛైర్మన్ బొగ్గు వినియోగదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా, సమాచార లోపం లేకుండా ఉండేందుకు ఒక ప్రత్యేక సెల్ ను ఏర్పాటు చేయనున్నామని, దానిలో తాను కూడా ఉంటాను కనుక ప్రతి సమస్యను తక్షణమే పరిష్కరించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. దీనిపై వినియోగదారులు తమ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ అండ్ ఎండి ఎన్.బలరామ్ మాట్లాడుతూ దేశంలోని ఏ ఇతర బొగ్గు సంస్థల్లో లేనివిధంగా సింగరేణిలో ఈ-వేలం వినియోగదారులకు అనేక వెసులుబాట్లను కల్పించామన్నారు. కోల్ ఇండియాలో ఈ-వేలం సేల్ ఆర్డర్ కాలపరిమితి కేవలం 45 రోజులు ఉండగా సింగరేణిలో ఇది 90 రోజులుగా ఉందని పేర్కొన్నారు. ఎవరైనా వినియోగదారులు ఈ కాల పరిమితిని ఇంకా పెంచమని సమంజసమైన కారణం చూపితే వారికి మరో 90 రోజుల పాటు సేల్ ఆర్డర్ కాల పరిమితిని పెంచే వెసులుబాటును కలిగిస్తున్నామన్నారు. ఈ సౌకర్యం కోల్ ఇండియాలో లేదని తెలిపారు. ఇతర బొగ్గు కంపెనీలలో ఈ-వేలం తర్వాత పూర్తి సొమ్ము చెల్లించడానికి కేవలం 13 రోజుల కాలపరిమితి మాత్రమే ఉండగా సింగరేణిలో దీనిని 27 రోజుల పనిదినాల కాలపరిమితిగా నిర్ణయించామన్నారు. ఎవరైనా ఈ-వేలం వినియోదారుడు బొగ్గు తీసుకుంటున్న క్రమంలో సేల్ ఆర్డర్ ను రద్దు చేసుకోవాలి అనుకుంటే ఆన్లైన్ ద్వారా ఆ విషయాన్ని తెలియజేసినప్పుడు రద్దు ప్రక్రియకు అంగీకరించటమే కాక వెంటనే సంబంధిత బొగ్గు డిపాజిట్ ను వెనక్కి చెల్లించడం జరుగుతుందన్నారు. ఇతర కంపెనీలలో విద్యుత్తేతర వినియోగదారులకు రిజర్వ్ ప్రైస్ 20శాతం ఉండగా సింగరేణిలో ఇది కేవలం 5శాతం మాత్రమేనని, ఇది వినియోగదారులకు ఎంతో వెసులుబాటు కలిగించే విషయమని పేర్కొన్నారు. సింగరేణి సంస్థలో ఎస్.ఏ.పి ద్వారా పూర్తి కంపుటరైజేషన్‌తో వినియోగదారులకు సంబంధించిన అన్ని రకాల లావాదేవీలు నిర్వహిస్తున్నామని, వినియోగదారులు తమ ఇంటి వద్ద నుండే సేల్ ఆర్డర్ లు పొందడం, సొమ్ము చెల్లించడం, బొగ్గు పొందటం వంటివి చాలా సులువుగా సింగిల్ విండో పద్ధతిలో చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు . ఇన్ని విధాలుగా సింగరేణి సంస్థ వినియోగదారులతో స్నేహపూరిత వ్యాపార బంధం కలిగి ఉన్న నేపథ్యంలో దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సింగరేణి సంస్థ తాను ఏటా ఉత్పత్తి చేస్తున్న 700లక్షల టన్నుల బొగ్గులో ఎక్కువ శాతం థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరఫరా చేస్తుందని, మిగిలిన దానిలో ప్రధానంగా సిమెంటు, స్పాంజ్ ఐరన్, ఎరువులు, మందులు, పేపర్, సిరమిక్స్ వంటి కర్మాగారాలకు సరఫరా చేస్తూ ఆ కంపెనీల అభివృద్ధితోపాటు దేశాభివృద్ధికి పాటుపడు తుందన్నారు. కేంద్ర బొగ్గు శాఖ ఆదేశం ప్రకారం ఈ-వేలం ప్రక్రియనీ 2007లో ప్రారంభించిన నాటి నుంచి ఇప్పటివరకు 408 లక్షల టన్నుల బొగ్గును విక్రయించాలని ఇటీవల కాలంలో ఏడాదికి సగటున 25 లక్షల టన్నుల బొగ్గును ఈ-వేలం ద్వారా వినియోగదారులకు, ట్రేడర్లకు అమ్మడం జరుగుతుందన్నారు. సింగరేణి సంస్థ వినియోగదారులకు నాణ్యమైన బొగ్గుని సకాలంలో అందజేస్తుందని హామీ ఇచ్చారు. సంస్థ ఛైర్మన్ తొలిసారిగా తమతో సమీక్షించడం, నిరంతర సమాచారం కోసం ప్రత్యేక సెల్ ను ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం పట్ల ఈ-వేలం ప్రతినిధులు తమ హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జనరల్ మేనేజర్ మార్కెటింగ్ శ్రీ జి.దేవేందర్, అడిషనల్ జనరల్ మేనేజర్ ఎన్.వి. రాజశేఖర్ రావు, డిప్యూటీ జనరల్ మేనేజర్ రవివాస్తవ తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ అసమర్థుడు అన్నవ్ గదా
# అంతలోనే అసాధ్యుడెలా అయిండు!

- మేయర్ సునీల్ రావు వాఖ్యలను ఖండించిన సుడా ఛైర్మన్



**కరీంనగర్ బ్యూరో, జూలై 16 (జనం సాక్షి) :** మొన్నటి వరకు ఎంపిగా బండి సంజయ్ కుమార్ విఫమలయ్యాడనీ, అసమర్థుడనీ కరీంనగర్ పట్టణ అభివృద్ధికి ఒక్క పైసా నిధులు తీసుకురాలేదని అభివృద్ధి పై అసలు అవగాహనే లేదని మాట్లాడిన మేయర్ సునీల్ రావు ఇప్పుడు పట్టణ అభివృద్ధికి బండి సంజయ్ కుమార్ వందల కోట్ల నిధులు తీసుకు వచ్చిండనీ మాట్లాడిన తీరుకు ఊసరవెల్లులే సిగ్గుపడే పరిస్థితి వచ్చిందని సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నరేందర్ రెడ్డి మేయర్ సునీల్ రావు కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పై గతంలో మాట్లాడిన వీడియోను ఇప్పుడు మాట్లాడిన వీడియోను చూపించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... రాజకీయాలలో విలువలు పాటించాలని పట్టణ ప్రథమ పౌరుడిగా ప్రజలకు ఆదర్శవంతంగా ఉండాలని రాజకీయాల పేరుతో ఎన్ని అబద్దాలైన ఆడవచ్చనేది కరెక్ట్ కాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కార్యకర్త నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరకు ప్రతి ఒక్కరం అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని అందులో ఎటువంటి అనుమానం సునీల్ రావుకు అవసరం లేదని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో నాయకులు దన్న సింగ్, అబ్దుల్ రహేమాన్, షబానా మహమ్మద్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, దాసరి నర్సింహ రెడ్డి, పెద్దిగారి తిరుపతి, మహమ్మద్ భారీ, కీర్తి కుమార్, కిరణ్ రెడ్డి, అష్రఫ్, ఖలీల్, నరేష్, జమీల్, హనీఫ్ పాల్గొన్నారు.






# గురుకులంలో అనుమానాస్పదంగా బాలిక మృతి

- తీవ్ర జ్వరం, ఫిట్స్‌తో మృతి చెందినట్లు ప్రిన్సిపాల్ వెల్లడి
- తమ కుమార్తె మృతికి ప్రిన్సిపాల్, క్లాస్ టీచర్, ఏఎన్ఎంలు కారణమని తల్లిదండ్రుల ఆరోపణ
- ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులపై దాడి పాల్పడిన బంధువులు
- ఈ ముగ్గురిని సస్పెండ్ చేయాలని కోరిన తల్లిదండ్రులు బంధువులు
- పాఠశాల యాజమాన్యం పై సమగ్ర విచారణ జరిపించాలి : విద్యార్థి సంఘాల నాయకులు
- 50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్
- రెండు లక్షల ఎక్స్‌గ్రేషియా, ఔట్‌సోర్సింగ్ అటెండర్ ఉద్యోగం కల్పిస్తామని ఆర్డీఓ ప్రకటన
- ఏరియా హాస్పిటల్ లో ఉద్రిక్త వాతావరణం





పెన్ పహాడ్ జూలై 16 (జనం సాక్షి) : మండల పరిధిలోని దోస పహాడ్ గ్రామంలో నిర్వహిస్తున్న (సింగారెడ్డిపాలెం) జ్యోతిరావు పూలే బిసి గురుకుల బాలికల ఆశ్రమ పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న బాలిక అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది ఎస్సై పెరిక రవీందర్ తెలిపిన వివరాలు ప్రకారం నూతనకల్ మండలం మాచినపల్లి గ్రామానికి చెందిన కొంపల్లి సోమయ్య నవ్య దంపతుల చిన్న కుమార్తె కొంపల్లి సరస్వతి (10) ఇటీవల గురుకుల ఎంట్రెన్స్ ఎగ్జామ్ లో సీటు సంపాదించి పాఠశాలలో 5వ తరగతి చదువుతుండగా గత నెల 19న బాలికను తండ్రి సోమయ్య పాఠశాలలో చేర్పించారు కాగా మధ్యలో రెండు సార్లు ఇంటికి వెళ్లి వచ్చిన బాలిక గత గురువారం పాఠశాలకు చేరుకుంది కాగా సోమవారం రాత్రి హాస్టల్లో ఉన్న తనకు తీవ్ర జ్వరం వచ్చి బాధపడుతుండగా మంగళవారం ఉదయం జ్వరం తీవ్రం కావడంతో మంచం పై నుండి కింద పడుకుని ఉండగా గమనించిన జిఎన్ఎం జ్యోతి క్లాస్ టీచర్ నాగమణి స్థానిక ఆర్.ఎం.పి డాక్టర్ వద్దకు తీసుకెళ్లి ఇంజక్షన్ వేయించారు, జ్వరం తగ్గకపోవడంతో సీరియస్ గా ఉండగా చికిత్స నిమిత్తం ఉదయం 7:30 గంటలకు108 ద్వారా సూర్యాపేట ఏరియా హాస్పిటల్ కి తరలించారు, హాస్పటల్లో డ్యూటీలో ఉన్న డాక్టర్ చూసి బాలిక అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు, ఈ విషయాన్ని బాలిక తల్లిదండ్రులకు చరవాణి ద్వారా సమాచారం అందించి వారు ఆస్పత్రికి రాగానే బాలిక మృతి చెందిందని తెలిపారు దీంతో కన్నీటి పర్యంతం మైన తల్లిదండ్రులు జ్వరం వచ్చిన వెంటనే తమకు ఎందుకు తెలియజేయలేదని తమ బాలిక మృతికి పాఠశాల ప్రిన్సిపల్, జిఎన్ఎమ్, క్లాస్ టీచర్ కారణమని రోదిస్తూ వారిని సస్పెండ్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు, దీంతో ఏరియా హాస్పిటల్ లో ఉద్రిక్తత వాతావరణం నెలకొని ఒక దశలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులపై బాలిక బంధువులు దాడికి పాల్పడ్డారు ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిఎస్పి రవి, రూరల్ సిఐ సురేందర్ రెడ్డి పర్యవేక్షణ నిర్వహించారు, కాగా ఎస్ఎఫ్ఐ, పిడిఎస్యు విద్యార్థి సంఘాల నాయకులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ బాలిక మృతికి కారణమైన పాఠశాల యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకోవాలని మృతి చెందిన బాలిక కుటుంబానికి 50 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా అందించాలని అదేవిధంగా కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, గురుకుల ఆర్ సి ఓ షకీనా, ఆర్డీవో వేణుమాధవ్ సంఘటన స్థలానికి చేరుకొని మీడియాతో మాట్లాడుతూ బాలిక మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని బాలిక కుటుంబానికి రెండు లక్షల రూపాయల ఎక్స్ క్రేసియా కుటుంబంలో ఒకరికి ఔట్సోర్సింగ్ అటెండర్ ఉద్యోగాన్ని కల్పిస్తామని తెలిపారు, అనంతరం డిఎస్పి రవి దోస పహాడ్ లోని గురుకుల పాఠశాలకు వెళ్లి ప్రాథమిక విచారణ చేపట్టారు బాలిక తండ్రి కొంపల్లి సోమయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మహేందర్ రెడ్డి, ఎస్సై పెరిక రవీందర్, ఏఎస్ఐ వెంకటరత్నం, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థి సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.









# గల్ఫ్ నుంచి వచ్చిన వారికి ఉపాధి

- సిఎం రేవంత్‌కు జీవన్ రెడ్డి లేఖ



**జగిత్యాల, జూలై 16 (జనంసాక్షి):** గల్ఫ్ కార్మికులకు ప్రభుత్వం అండగా నిలవాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. కార్మికులు విదేశాల్లో మరణిస్తే రూ.5 లక్షలు ఆర్థిక సహాయం ఇవ్వాలని కోరారు. గల్ఫ్ నుంచి వచ్చినవారికి ఉపాధి పథకాల్లో ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. రాష్ట్రానికి చెందిన దాదాపు 15 లక్షల మంది గల్ఫ్‌లో ఉపాది పొందుతున్నారని అందులో పేర్కొన్నారు. ఒక్కొక్కరు ప్రతి నెలా రూ.పది వేలు స్వరాష్ట్రానికి పంపుతారనుకున్నా నెలకు రూ.1500 కోట్లు విదేశీ మారకద్రవ్యం రాష్ట్రానికి, దేశానికి వస్తుందన్నారు. అదే ఏడాదికి అయితే రూ.18 వేల కోట్లు విదేశీ మారకద్రవ్యం సమకూరుతుందని చెప్పారు. కేరళ ప్రభుత్వం మాదిరిగా గల్ఫ్ కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. తన వినతులను పరిశీలించి సానుకూలంగా స్పందిస్తారని ఆశిస్తున్నట్లు అందులో పేర్కొన్నారు. లేఖ కాపీలను ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్కతోపాటు మంత్రి శ్రీధర్‌బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి పంపించారు.

# పారమిత టెడ్ - ఎడ్ క్లబ్ విద్యార్థినికి టెడ్ నెక్స్ట్ అమెరికా ఆహ్వానం

- పారమిత విద్యాసంస్థల అధినేత డా.ఇ.ప్రసాద రావు వెల్లడి



**కరీంనగర్ బ్యూరో, జులై 16 (జనం సాక్షి) :** నగరంలోని పారమిత టెడ్ - ఎడ్ క్లబ్ కు చెందిన విద్యార్థిని కన్నం వర్షిణి కి అక్టోబర్ 22 నుండి 24 వరకు అమెరికా లోని అట్లాంటా లో జరగబోయే టెడ్ - నెక్ట్స్ సమావేశంలో అతిథిగా పాల్గొనేందుకు ఆహ్వానం అందిందని టెడ్ - క్లబ్ ఎడ్యుకేటర్ కె.హన్మంతరావు తెలిపారు. వర్షిణి 2019 వ సంవత్సరంలో తన మొదటి టెడ్ - ఎడ్ టాక్ లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలను ఎలా అర్థం చేసుకోవాలనే అంశం పై మాట్లాడగా ఈ టాక్ ను 2019లో అమెరికా టెడ్ ప్రధాన కార్యాలయం 191 దేశాలలో ప్రచురించింది. ఈ టాక్ కు ప్రపంచ నలుమూలల నుండి మన్ననలు అందాయి. అమెరికాలో ప్రారంబింపబడిన టెడ్ - ఎడ్ టాక్స్ పది సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా అమెరికా, జార్జియా రాష్ట్రములోని అట్లాంటా లో అక్టోబరు నెలలో నిర్వహింపబడే టెడ్ - నెక్ట్స్ సమావేశంలో అతిధులు గా పాల్గొనేందుకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న టెడ్ - ఎడ్ క్లబ్స్ లో 18 సంవత్సరముల వయసు పూర్తయిన టెడ్ స్పీకర్ల నుండి దరఖాస్తులు ఆహ్వానింపబడ్డాయి. ఈ పోటీలో ప్రపంచ నలుమూలల నుండి వేలాది దరఖాస్తులు అందుకున్న టెడ్ ప్రధాన కార్యాలయం మూడంచెల ఎంపిక విధానాన్ని ఎంచుకోగా మొదటి అంచెలో పారమిత టెడ్ - క్లబ్ ఎడ్యుకేటర్ కె.హన్మంతరావు వర్షిణి, మధుమోహన్, శ్రీవల్లి లను నామినేట్ చేయగా రెండవ అంచె లో ముగ్గురు విద్యార్థులు ఎంపికవగా మూడవ, చివరి అంచెలో ప్రపంచవ్యాప్తంగా ఎన్నికైన అతికొద్ది మంది విద్యార్థులలో వర్షిణి కన్నం ఎంపికై టెడ్-నెక్ట్స్ కార్యక్రమానికి అతిథి గా ఆహ్వానింపబడింది. వర్షిణి ఈ సమావేశంలో భారత ప్రతినిధి గా వ్యవహరిస్తారని ఈ సమావేశానికి ఎంపికైన వర్షిణి కి రవాణా వసతి ఏర్పాట్లకు గాను అమెరికా ప్రభుత్వం పూర్తి ఉపకారవేతనాన్నిఅందిస్తూ వీసా చెల్లింపులు కూడా అమెరికా ప్రభుత్వమే భరిస్తుందని టెడ్-ఎడ్ సంస్థ ఈ మెయిల్ ద్వారా వర్షిణి కి సమాచారాన్ని అందించిందన్నారు. పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా.ఇ.ప్రసాదరావు మాట్లాడుతూ... ప్రపంచ వ్యాప్తంగా వేలాదిమంది విద్యార్థుల నుండి పోటీని ఎదుర్కొని సమావేశానికి ఎంపికైన అతికొద్ది మందిలో పారమిత టెడ్ - ఎడ్ క్లబ్ ఉండడం, పారమిత టెడ్ - ఎడ్ క్లబ్ అమెరికా సమావేశానికి భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించడం చాలా గర్వంగా ఉందని తెలిపారు. పూర్తి ఉపకార వేతనంతో అమెరికాకు ఆహ్వానింపబడిన విద్యార్థిని వర్షిణి ని చైర్మన్ డా.ఇ.ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థిని పాఠశాల డైరెక్టర్స్ రశ్మిత, ప్రసూన, అనూకర్ రావు, వి.యు.యం. ప్రసాద్, రాకేశ్, వినోద్ రావు, రమణ, హన్మంతరావు, ప్రిన్సిపాల్స్ బాలాజీ, ప్రశాంత్ , కవితాప్రసాద్ , ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, విద్యార్థిని తల్లిదండ్రులు కన్నం రమేష్, కళా ప్రపూర్ణ జ్యోతి, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు అభినందించారు.






Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370